WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం, జూలై 2, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 287 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## 76వసంతంలోకి వెంకయ్యనాయుడు

### శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

అమరావతి:ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు.

TV3 CHANNEL

## మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- వరుసగా మూడోసారి పుష్కరాలను నిర్వహించే అదృష్టం
- కొవ్వూరు సీహెచ్‌సీని 50 నుంచి 150 పడకలకు పెంపు
- పోలవరం ప్రాజెక్టును 2027 కి పూర్తి చేస్తాం
- సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



## మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

- కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం
- వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన

**అమరావతి (నినాదం):** మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటంచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహం గా చెప్పచ్చు. 3 వేల 648 కిలోమీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. ఈ పాదయాత్రకు



వివరాలు 2లో..

## పేదలను ఆదుకునేలా
# పేదల సేవలో



- ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వండతో ప్రజల్లో ఆనందం
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు
- వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు
- నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన
- మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**రాజమండ్రి, (నినాదం):** పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పు గోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడిరచారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు ▸▸వివరాలు 2లో

## బాలికల హాస్టల్‌ను సందర్శించా

- హాస్టల్‌లో మెనూ పాటించని వార్డెన్
- అందుకే సస్పెండ్ చూస్తూ ఆదేశించాం
- ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



2లో..

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

- రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత
- హైకోర్టు ఆదేశాలు

**అమరావతి (నినాదం):** సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోదైన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు



వివరాలు 12లో..

## పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

- ప్రమాదానికి సంబంధించిన వివరాలు తెలుసుకోండి
- ఇకముదు ఇలా జరక్కుండా చర్యలు తీసుకోండి
- ప్రమాదస్థలిని పరిశీలించి.... అధికారులతో సిఎం సమీక్ష



## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

- మనమే ఐదు సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- బిజెపి అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణలో కేంద్రమంత్రి వర్మ
- పార్టీ కోసం తనవంతుగా కష్టపడి పనిచేశానన్న పురందేశ్వరి



**విజయవాడ, (నినాదం):** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పనిచేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ▸▸వివరాలు 2లో


## మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలం



మంగళగిరి, (నినాదం): గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్‌లో ర్యాగింగ్ కలకలం రేగింది. తిరుపతికి చెందిన ఓ విద్యార్థిని 15 మంది సీనియర్లు ర్యాగింగ్ చేశారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి ఫిర్యాదుతో ఆ 15 మందిని సస్పెండ్ చేసినట్లు అధికారులు ప్రకటించారు. జూన్ 22న వసతిగృహంలోని స్నేహితుడితో మాట్లాడుతుండగా గదిలో ఉన్న మిగిలిన విద్యార్థులు తన మనసును గాయపరిచేలా వ్యవహరించారని బాధిత విద్యార్థి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆ ఫిర్యాదును పరిశీలించి జూన్ 23న 15 మంది విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

- ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులకు వడ్డీరహిత ఫైనాన్సింగ్
- ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు కేబినేట్ ఆమోదం
- జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- కేబినేట్ కీలక నిర్ణయాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, (నినాదం):** పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకానికి కేంద్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. ఈ స్కీమ్‌కు రూ.లక్ష కోట్లు కేటాయింపునకు పచ్చజెండా ఊపింది. ఆర్‌డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందు కు తక్కువ వడ్డీ రేటు లేదా వడ్డీ రహిత దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ లేదా రీఫైనాన్సింగ్ అందించడమే ఈ పథకం లక్ష్యమని కేంద్రం పేర్కొంది. ప్రైవేట్ రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే అడ్డంకులు, సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్లు తెలిపింది. ప్రధానమంత్రి అధ్యక్షతన ఉన్న అనుసంధన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పాలక మండలి.. ఆర్‌డీఐ పథకానికి దిశానిర్దేశం చేస్తుందని పేర్కొంది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ▸▸వివరాలు 2లో




## అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

- బాధిత కుటుంబాలకు కోటి పరిహారం చెల్లించాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

వివరాలు 2లో..

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

- గోదావరి జలాలను సీమకు తరలించే యత్నం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్, (నినాదం):** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నాయని తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. పోలవరం–

# పేదలను ఆదుకునేలా పేదల సేవలో

నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడించారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి రోజు.. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందా. డాక్టర్ అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల కు అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్నీ కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**మహా కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు**

గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో నిర్వహిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. వరుసగా మూడోసారి గోదావరి పుష్కరాలను ముఖ్యమంత్రిగా నిర్వహించే బాధ్యత నాకేదెక్కిందని హర్షం వెలిబుచ్చారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే అవకాశం దేవుడు తనకే కల్పించాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి 4) కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం పి.4. సమాజం మీకు ఎంతో ఇచ్చింది.. అందులో కొంత తిరిగి ఇవ్వలసిన అవసరం ఇది మీ బాధ్యత.. అంటూ ఈ ఈ కార్యక్రమం చేపట్టారు. సుమారు మూడున్నర గంటల ఆలస్యంగా చంద్రబాబు పర్యటన కొనసాగింది. కాపవరం హెలిప్యాడ్ వద్ద దిగవలసిన చంద్రబాబు హెలికాప్టర్ వాతావరణం అనుకూలించక తిరిగి గన్నవరం ఎయిర్ పోర్ట్ కు వెళ్లిపోయింది.. అక్కడినుండి మళ్లీ ప్రత్యేక విమానంలో చంద్రబాబు రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎయిర్ పోర్టు నుండి రోడ్డు మార్గం ద్వారా మలకపల్లి చేరుకున్నారు.. మలకపల్లి గ్రామంలోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావేదికపై.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మాట్లాడుతూ రాష్ట్రానికీ పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలవరం విధ్వంసం అయ్యిందని ఆరోపించారు. డయఫ్రం వాల్ దెబ్బతిని నిర్మాణం జరగలేదని అన్నారు. గడిచిన ఏడాదిలో పోలవరం ప్రాజెక్టు పనులు 6 శాతం పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికీ. 82 శాతం పనులు పూర్తి అయ్యాయని. పోలవరం ప్రాజెక్టును 2027 కి పూర్తి చేస్తామని ప్రకటించారు. ఇక, రాజకీయాలకు రౌడీలు వస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రౌడీలే రాజ్యమేలే పరిస్థితికి చేరారని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు రౌడీయిజం చేస్తున్నారని చంద్రబాబు పలు సంఘటనలను వివరించారు. వైఎస్ వివేకానంద హత్య కేసులో నన్ను మోసం చేశారని అన్నారు. పోస్టుమార్టం కూడా చేయకుండా అంత్యక్రియలు చేయడానికి ప్రయత్నించి గుండెపోటు అని నమ్మించాలని చూశారని అన్నారు. పోస్టుమార్టం చేస్తే గుండెపోటు కాదు కత్తిపోటు అని తేలిందని తెలిపారు. రాష్ట్రంలో నేను రౌడీలతో పోరాటం చేస్తున్నానని అన్నారు. రౌడీయిజం చేస్తే తాటతీస్తానని హెచ్చరించారు. పెళ్లి చేసే ముందు ఏడు తరాలు వెనుకకు చూడటమే కాకుండా పుట్టు మచ్చలు సైతం చూస్తున్నారని, కానీ, ఓటు వేసే ముందు ఇవేవి చూడకుండా వేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వినియోగించి కొంద రు మహిళలపై అగైత్యాలు పాల్పడుతున్నారని అనిపించారు. ఇటువంటివారు తల్లికి చెల్లికి వెళ్ళడానికి తేడా తెలియకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. అమ్మాయిలు జోలికి వస్తే అదే ఆఖరి రోజు అవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. కొవ్వూరు సీహెచ్‌సీ ఆసుపత్రిని 50 నుంచి 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేస్తామని ఆయన హామీ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా నిర్మిస్తామని ఆయన తెలియజేశారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జల వనరులు శాఖ మంత్రి ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సూచనల చేస్తున్నట్లు తెలియజేశారు. గోదావరి జిల్లా పరిధిలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చెయ్యడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపవరం గ్రామంలోని. కొవ్వూరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు, సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికాసం.. విధ్వంసం మధ్య యుద్ధం. జరుగుతుందన్నారు.. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ఇంటింటికి తీసుకెళ్లి వివరించాలని టిడిపి శ్రేణులను ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరిట రేపటి నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు.

## కెసిఆర్ హయాంలోనే బనకచర్లకు శ్రీకారం

బనకచర్లపై కేంద్రానికి మన అభ్యంతరాలను తెలిపామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు గోదావరి వాటర్ ట్రైబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమని వాదించామన్నారు. ఏపీ ప్రభుత్వం చేసిన బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'పోలవరం, ధవళేశ్వరానికి కలిపి ఏపీ 484 టీఎంసీలకు మించి వాడుకోరాదు. పోలవరం నుంచి నీటి ఎత్తిపోతల కోసం 2 టన్నెల్ నిర్మాణాలు ప్రతిపాదించారు. రోజుకు 20వేల క్యూసెక్కులు తరలించేలా 2 టన్నెల్స్ ప్రతిపాదన పెట్టారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే బనకచర్ల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. కృష్ణా గోదావరి జలాల్లో గత పదేళ్లలో రాష్ట్రానికి అన్యాయం జరిగింది. గోదావరి జలాలను సీమకు తరలిస్తుంటే కేసీఆర్ నోరెత్తలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో బనకచర్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదిలో ఏపీకి ఎక్కువ నీళ్లు ఇచ్చేందుకు గత ప్రభుత్వం ఒప్పుకొని తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రయత్నాలు మొదలయ్యాయిని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. అయితే బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు తాము చేసిన ప్రయత్నం ఫలించిందన్నారు. తమ వాదనతో కేంద్రం ఏకీభవించిందని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ ప్రతిపాదనను కేంద్రం వెనక్కి పంపిందన్నారు.

## పాశమైలారం ఘటనపై సిఎం సీరియస్

**సంగారెడ్డి, (నినాదం):** పాశమైలారం ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీసారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని, గతంలో ఇలాగా ఎప్పుడైనా జరిగిందా అన్నది తెలుసుకోవా లన్నారు. ప్రమాద స్థలిని సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంఉదయం అధికారులు, మంత్రులతో కలసి పరిశీలించారు. అనంతరం పరిశ్రమలశాఖ అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో పరిశ్రమలశాఖ అధికారులు, బాయిలర్స్ డైరెక్టర్స్ తనిఖీలు చేశారా? బాయిలర్లను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు గుర్తించారా? బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా సూచనలు చేశారా? అని ప్రశ్నించారు. పరిశ్రమల్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా అని ప్రశ్నించారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని స్పష్టం చేశారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ప్రమాద ఘటనపై నివేదిక కోసం నిపుణులను నియమించాలని సూచించారు. నిపుణులతో చర్చించిన తర్వాతే సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. కార్మికులకు బీమా సదుపాయం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై ఆరా తీశారు. సిగాచీ పరిశ్రమకు సంబంధించిన మొత్తం సమాచారం సేకరించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పరిశ్రమల్లో తనిఖీలు చేపట్టాని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి సీఎం ఆరా తీశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా యాజమాన్యం ఘటనా స్థలికి రాకపోవడం బాధాకరమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యశాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సీఎం వెంట మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, వివేక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. నిన్న ఉదయం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించిన ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణల్లో ప్రైవేటుకు ప్రోత్సాహం

ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. కేంద్ర క్యాబినెట్ మంగళవారంనాడు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.3 లక్షల కోట్లకు పైగా విలువచేసే పలు కీలక పథకాలకు ఆమోదం తెలిపింది. వీటిలో ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ), పరిశోదన-అభివృద్ధి-ఆవిష్కరణ , జాతీయ క్రీడావిధానం 2025, తమిళనాడులో కీలక మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టు ఉన్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిశోధానాభివృద్ధి, ఆవిష్కరణ రంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా రీసెర్చ్ డవలప్‌మెంట్ అండ్ ఇన్నొవేషన్ పథకానికి కేంద్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి రూ.1 లక్ష కోట్లు కేటాయించింది. ఇజ్రాయెల్, యూఎస్, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన గ్లోబల్ మోడల్స్‌ను అధ్యయనం చేసి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ రూపొందించిన అంతర్జాతీయ రోడ్‌మ్యాప్ ఆధారంగా ఈ స్కీమ్ ఉంటుంది. ప్రైవేటు రంగం నిధుల విషయంలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు దీన్ని డిజైన్ చేసినట్టు తెలిపింది. ఈ పథకం కింద ఆర్డీఐలో ప్రైవేటు రంగ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తక్కువ వడ్డీ, వడ్డీరహిత దీర్ఘకాలిక ౖ□నాన్సింగ్ అందించనున్నారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1.07 లక్షల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తారు. ఇది మ్యాన్యుఫ్యాక్చరింగ్-డ్రైవెన్ ఎకానమికి కీలక గ్రోత్ ఇంజన్ అని గత బ్జడెట్‌లో వైష్ణవ్ ప్రకటించారు. దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు పెంచడం, క్రీడాకారుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా జాతీయ క్రీడా విధానం -2025కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల పథకానికి పచ్చజెండా ఊపింది. తద్వారా తయారీ రంగంలో ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. రెండేళ్ల కాలపరిమితిపై రూ.99,446 కోట్లతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహక (ఇఎవ) పథకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే, తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం హైవే నాలుగు లేన్‌ల విస్తరణకు ఆమోదం తెలిపిన క్యాబినెట్.. ఈ ప్రాజెక్టు కింద 46.7 కి.మీల పొడవైన రహదారి నిర్మాణానికి రూ.1853 కోట్ల వ్యయం చేయనుంది. గత దశబ్దా కాలంలో భారతదేశం క్రీడారంగంలో సాధిస్తున్న వృద్ధిని దృష్టిలో ఉంచుకుని జాతీయ క్రీడా విధానం-2025కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతిభావంతులైన క్రీడాకారులను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడం, కోచింగ్ అవకాశాలు పెరుగుపరచడం, దేశంలోని క్రీడా సదుపాయాలను పటిష్టం చేయడం వంటికి ఈ పథకం ప్రధాన ఉద్దేశాలు. దక్షిణ భారత దేశంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంలో భాగంగా తమిళనాడులోని పరమకుడి-రామనాథపురం సెక్షన్ల మధ్య నాలుగు లేన్ల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 46.7 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారి నిర్మాణానికి రూ.1,853 కోట్లు వ్యయం చేయనుంది.

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

**హైదరాబాద్, (నినాదం):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు సమీపంలోని పాశమైలారంలో జరిగిన పేలుడులో సుమారు 40 మందికి పైగా మృతి చెందారు. ఈ ఘటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ స్పందించారు. ఈ సందర్భంగా పటాన్ చెరువు కెమికల్ ఫ్యాక్టరీలో మృతులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తనిఖీ విభాగాలు సరిగ్గా పని చేయక పోవడం వల్ల ప్రమాదం జరిగింది అని ఆరోపించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంతో పాటు నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రమాదం చోటు చేసుకుంది.. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యం జరిపిన హత్య.. రాష్ట్రంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలపై తనిఖీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నారాయణ కోరారు. ట్రంప్ వాదన అంతా తప్పు. అలాగే, ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ రాశారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబాకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అది పతంజలి కాదు అనైతిక పతంజలి అంటూ విమర్శలు గుప్పించారు. కార్పొరేట్లకు మించిన కార్పొరేట్ రామ్ దేవ్ బాబా.. కార్పొరేట్ ముసుగులో ఉన్న దొంగ బాబాకు హార్సిలీ హిల్స్ ను రామ్ దేవ్ బాబాకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. టూరిజం, యోగా అభివృద్ధికి ఇస్తున్నారనడం సరికాదు.. జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ కి ఇచ్చి ఉంటే బాగుండేది అన్నారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబుకు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.. బాబా రామ్ దేవ్ ను ఏపీకి రానివ్వమని కె. నారాయణ తేల్చి చెప్పారు.

## భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

### దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం - రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు పక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్లీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలకమైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని.. అప్పుడు సోషల్ మీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్. పార్టీ పెట్టిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే అని.. అప్పట్లో పార్టీలో తాను, తన తల్లి మాత్రమే ఉన్నారని, తన మీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు పార్టీలోకి వచ్చారని జగన్ అన్నారు. పార్టీ పెట్టడంతోనే తన ప్రస్థానం మొదలైందని.. ఎన్ని కష్టాలు వచ్చినా.. విలువలు, విశ్వసనీయతకే పెద్దపీట వేశానని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదని.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ తనకు వచ్చిందని అన్నారు. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ తనవైపు చూసే పరిస్థితి ఉండేదని.. దాన్ని జీర్ణించుకోలేక తనమీద పగబట్టారని అన్నారు జగన్. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే వాళ్లందరిచేతా రాజీనామా చేయించానని.. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించామని అన్నారు. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కాంగ్రెస్ కలిసి పోటీచేశాయని గుర్తుచేశారు. 2014లో 67 మందితో గెలిచామని.. గెలిచిన 67 మందిలో 23 మందిని చంద్రబాబు లాక్కున్నారని అన్నారు. దేవుడి స్క్రిప్ట్ ప్రకారం 2019 ఎన్నికల్లో వాళ్ళు లాక్కున్న 23 సీట్లకే పరిమితమయ్యారని అన్నారు జగన్. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని.. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని.. మంచి పలకరింపు అన్నదికూడా చాలా ముఖ్యమని.. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారని అన్నారు జగన్.

## బాలికల హాస్టల్‌ను సందర్శించా

**విజయనగరం, (నినాదం):**పాయకరావుపేట బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఊహించని ఘటన ఎదురైంది.. హాస్టల్‌లో బాలికలతో కలిసి భోజనం చేస్తుండగా.. ఆమె తన ప్లేట్ వైపు చూసి.. కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.. దీంతో, విద్యార్థులు అంతా నవ్వారు.. అయితే, ఇక్కడే హోంమంత్రి అనిత భోజనం చేస్తుండా.. ఆమె భోజనంలో బొద్దింక వచ్చిందనే ప్రచారం జరిగింది.. ఆ వార్తలపై హోం మంత్రి అనిత.. క్లారిటీ ఇచ్చారు సోమవారం రోజు తాను పాయకరావుపేట బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశానని తెలిపిన అనిత.. విద్యార్థులకు మంచి వసతలు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పాయకరావుపేట హాస్టల్ లో మెనూ పాటించలేదు. వార్డెన్ అందుబాటులో లేరు.. హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేరు.. దీంతో, వార్డెన్ ను సస్పెండ్ చేశామని తెలిపారు.. అన్ని హాస్టల్స్ ను తనీఖీలు చేయమని అధికారులను ఆదేశించామన్నారు.. అయితే, మంచిని కూడా చెడులాగ వైసీపీ వాళ్లు ప్రచారం చేస్తున్నారు.. వైసీపీ అఫిషియల్ ఫేజ్ లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. భోజనంలో చిన్న తల వెంట్రుక కనిపించింది అన్నారు.. మరోవైపు, గత ఐదు సంవత్సరాల్లో ఒక ఎమ్మెల్యే అయినా హాస్టల్స్ కు వెళ్ళరా? అని నిలదీశారు మంత్రి అనిత.. శ్రీశైలం ప్రసాదంలో బొద్దింక అని నిన్న ప్రచారం చేశారు. ఈ రోజు భోజనంలో బొద్దింక అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఏదో రకంగా బురద జల్లాలని చూస్తున్నారని మండిపడ్డారు.. మేం చిత్తశుద్ధితో ఉన్నాం.. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం.. ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.. అసలు వైసీపీ వాళ్ళకు మానవత్వం ఉండదా? అధికారంలోకి రావాలి.. సీఎం కుర్చీలో కూర్చోవాలనే ఆలోచన తప్ప అని హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు..

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు. ఇకపోతే రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి.. పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురందేశ్వరి మాట్లాడారు. '2013లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి చెప్పారు. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసిన విషయం తెలిసిందే.

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరఫు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

## నెల్లూరులో చీమకు హాని చేసినా వదిలిపెట్టం : సోమిరెడ్డి హెచ్చరిక

నెల్లూరు: నెల్లూరులో చీమకు హాని చేసినా వదిలిపెట్టమని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమరెడ్డి హెచ్చరించారు. నెల్లూరు జైలులో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శకి రప్పా రప్పా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వస్తున్నారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. జులై 3న పర్యటన సందర్భంగా నెల్లూరులో సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అయితే వైఎస్ జగన్ పర్యటన కోసం 50 వేల మందిని సమీకరించాలంటూ ఆ పార్టీ నేత తలశిల రఘురామ్‌ను గత వారం రోజులుగా నెల్లూరులో మకాం వేశారన్నారు సోమిరెడ్డి. రెంటపాళ్లలో తనను నమ్మి బెట్టింగ్‌లకు పాల్పడిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వైఎస్ జగన్ వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ క్రమంలో 89 కిలోమీటర్ల మేర ర్యాలీ చేసి బీభత్సం సృష్టించారని మండిపడ్డారు. పర్యటనకు 600మందికిపైగా పోలీసులను పెడితే రోప్ పార్టీ లేదన్నారంటూ వైఎస్ జగన్‌పై సోమిరెడ్డి నిప్పులు చెరిగారు. నెల్లూరులో జగన్‌తోపాటు ఆయన వెంట కొంత మందికే అనుమతి కోరారని.. కానీ 50 వేల మందిని సమీకరిస్తున్నారని అన్నారు. 'ఎంతైనా డబ్బు ఖర్చు పెట్టండి.. రౌడీలను తీసుకురండి.. గంజాయి బ్యాచ్‌లను రప్పించడంటూ' వైసీపీ అధినేత పిలుపు ఇస్తున్నారని



ఆరోపించారు. 'వైఎస్ జగన్.. ఫ్యాక్షన్ రాజకీయాలు చేయాలని చూస్తున్నావు.. ఇది కడపలో కూడా కుదరదని' సోమిరెడ్డి స్పష్టం చేశారు. నీలాంటి వారిని ముఖ్యమంత్రిగా చూడటమే ప్రజల దౌర్భాగ్యమన్నారు. జగన్‌కు ఈ సందర్భంగా సోమిరెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. దేశంలోనే ఏపీ మద్యం కుంభకోణం వంటిది ఎవరూ చూడలేదన్నారు. విదేశాలకి మ్యాపింగ్ చేయడం చూసి దేశ ప్రజలు సైతం ఆశ్చర్యపోతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మద్యం కుంభకోణంలో కూరుకుపోయావంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. క్క పరిశ్రమ కానీ, క్వాంటమ్ వంటివి కానీ.. ఏపీకి తేవాలనే ఆలోచన మీకు ఏనాడైనా వచ్చిందా? అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. మీ ఇష్టం వచ్చినట్లు పిచ్చిపిచ్చి కార్యక్రమాలు చేస్తామంటే కుదరదన్నారు. 'జాగ్రత్తగా మసులుకోండి. మేము శాంతి కాముకులం.. తేడా వస్తే మేమూ లక్షల మందిని సమీకరించ గలమంటూ' వైఎస్ జగన్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు.

**IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR**

O.S. No. 470 of 2025

**Between:**
Smt. Kaivaram Suryakantham and others ...**Plaintiffs**
**AND**
All concerned ..**Defendants**
To,
All Concerned

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declarationtodeclare them as legal heirs of late K. Hara Gopal @ KaivaramHara Gopal S/o. K. Venkateswarlu who died on 03-10-2013 in respect of suit schedule property andthesame has been posted on 25-07-2025. If any person(s) having any objectionor claims, they may appear on 25-07-2025 at 10:30 AM before the Hon'ble Court, either inpersonor through advocate, otherwise the matter will be decided basing the documentsavailable on record.

**SCHEDULE PROPERTY**
All that the land bearing plot No. 490 admeasuring 200 Sq.Yds or 167.23Sq.Mtrsin Survey No. 76, situated at Injapur Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District and bounded by :
N Plot No. 391, S: Plot No. 489
E: 30' wide Road, W: Plot No. 521

**\\ By order of the court **
**M/s. K. Surender Reddy**
Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567


# బాల కార్మికులు లేని జిల్లాగా ఏర్పాటు





- అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్1 (నినాదం న్యూస్):** పిల్లల ముఖాల్లో చిరునవ్వులే కాకుండా వారికి బంగారు భవిష్యత్తు అందించే వరకు వారి పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ -11 సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజావాణి సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, వివిధ జిల్లా అధికారు ల సమన్వయంతో ఏర్పాటు చేసుకున్నారు జిల్లాలోని బాల కార్మికులు లేని జిల్లాగా ఏర్పాటు చేసుకోవాలని, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన పేర్కొన్నారు. జిల్లా బాలల కమిషన్ సభ్యురాలు సరిత మాట్లాడుతూ, జిల్లాలోని బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధ జిల్లా శాఖల అధికారులకు వారికి సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న బాల కార్మికులను లేని పారిశ్రామిక వాడలుగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. చైల్డ్ లేబర్, రవాణకు గురవుతున్నవారు, అనాథ బాల, బాలికలు ఉన్నారని, జిల్లాలో పది సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని గుర్తించిన వారి వివరాలు మిషన్ వాత్సల్య పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఆపరేషన్ ముస్కాన్ లో జిల్లాలోని జవహర్ నగర్, సూరారం లాంటి ప్రాంతాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ రాజారెడ్డి మాట్లాడుతూ, జూలై నెలలో పట్టుబడిన పిల్లల కోసం 24/7 అందుబాటులో ఉంటామని తెలియజేశారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, బాల కార్మికులు, భిక్షాటన చేయుచున్న పిల్లలు, అనాథలైన పిల్లలు, వదిలేయబడిన పిల్లలు ను రక్షించి గౌరవ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చి పారిశ్రామిక వాడల్లో, ఇతరత్రా పని ప్రాంతాల్లో బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098, కానీ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికారులు లేబర్ డిపార్ట్మెంట్, డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ, పంచాయతీ రాజ్ అధికారి, డీఈవో విజయ కుమారి, పోలీస్ కమిషనరేట్ సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, మల్కాజిగిరి ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రామ్మోహన్, బి ఆర్ బి కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్, వారి సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల పాల్గొన్నారు.


**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. రాయల్ డెంటింగ్ మరియు పెయింటింగ్ 2. ఎండి ఖాజా పాషా 3. ఖైర్ ఉన్నీసా<br>రుణఖాతా నెం. CFSLHYDLOAN000005002579<br>స్వాధీనతా రకం & తేది: భౌతిక స్వాధీనతా & తేది: 24.06.2025 | డిమాండ్ నోటీస్ తేది: 08.03.2025<br>తేది: 06.03.2025 నాటికి రూ. 11,42,266.36/- (రూపాయలు పదకొండు లక్షల నలభై రెండు వేల రెండు వందల అరవై ఆరు మరియు పైసలు ముప్పై ఆరు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: తెలంగాణ-500018, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, కూకట్‌పల్లి, మూసాపేటలోని సర్వే నెం. 312లో 131 చ.గ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 12-4-203/4తో గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: ముస్లింల శ్మశానవాటిక, పడమర: 15'-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 3'-0 వెడల్పు లేన్ & పొరుగువారి గృహము, దక్షిణం: కృష్ణా & ఎండి ఫహీమ్‌లకు చెందిన గృహము. | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. ఓరియంట్ పేపర్ ట్రేడింగ్ కో 2. ఠాకూర్ దౌలత్ సింగ్ 3. అపర్ణ ఠాకూర్<br>రుణఖాతా నెం. USFBHYDLOAN000005015338<br>స్వాధీనతా రకం & తేది: భౌతిక స్వాధీనతా & తేది: 24.06.2025 | డిమాండ్ నోటీస్ తేది: 08.03.2025<br>తేది: 04.03.2025 నాటికి రూ. 1,01,03,017.15/- (రూపాయలు ఒక కోటి ఒక లక్షా మూడు వేల పదిహేడు మరియు పైసలు పదిహేను మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, గగన్‌పహడ్ గ్రామం, ఇందిరాగాంధీ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద సర్వే నెం. 68లో 500.00 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 21పై (సుమారు 4000 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో ఎసిసి కలిగి) ఇ.నెం. 7-3-145/3/21 (పిటిఐఎన్ నెం. 1060735786) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం: ప్లాట్ నెం. 4, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 20, పడమర: ప్లాట్ నెం. 22. | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. శ్రవంతి ఎంటర్‌ప్రైజెస్ 2. అనిల్ కుమార్ 3. శ్రవంతి<br>రుణఖాతా నెం. USFBHYDLOAN000005008760<br>స్వాధీనతా రకం & తేది: భౌతిక స్వాధీనతా & తేది: 24.06.2025 | డిమాండ్ నోటీస్ తేది: 15.02.2025<br>తేది: 15.02.2025 నాటికి రూ. 20,05,777.96/- (రూపాయలు ఇరవై లక్షల ఐదు వేల ఏడు వందల డెబ్బై ఏడు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద నాగారం గ్రామం, దమ్మాయిగూడ శివారు వద్ద సర్వే నెం. 411లో 195 చ.గ.లు లేదా 163.02 చ.మీ.ల విస్తీర్ణము గల సవరించిన ప్లాట్ నెం. 25ఎ (పాత ప్లాట్ నెం. 34) లో 850 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 8-227 (పాత నెం. 8-187 & ఇ.నెం. 8-32/11) (పిటిఐఎన్ నెం. 1226203678) తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం: సవరించిన ప్లాట్ నెం. 26 (పాత ప్లాట్ నెం. 33), దక్షిణం: సవరించిన ప్లాట్ నెం. 25 (పాత ప్లాట్ నెం. 35), తూర్పు: సవరించిన ప్లాట్ నెం. 2 (పాత ప్లాట్ నెం. 30 భాగము & 31 భాగము), పడమర: 25' వెడల్పు రోడ్డు. | |
| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
| 1. వీరభద్ర ట్రేడర్స్ 2. గడ్డం ప్రదీప్ యాదవ్ 3. బొల్లమైన విద్యా<br>రుణఖాతా నెం. USFBHYDLOAN000005017323<br>స్వాధీనతా రకం & తేది: భౌతిక స్వాధీనతా & తేది: 24.06.2025 | డిమాండ్ నోటీస్ తేది: 10.02.2025<br>తేది: 03.02.2025 నాటికి రూ. 1,35,11,408.84/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల పదకొండు వేల నాలుగు వందల ఎనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(లు) వివరణ: ఆస్తి నెం. 1: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కవాడిగూడ వద్ద మున్సిపల్ నెం. 1-3-184 & 1-2-186 (పిటిఐఎన్ నెం. 1090103123) తో గల ఆవరణములో 54 చ.గ.లు లేదా 45.14 చ.మీ.ల విస్తీర్ణములో 486 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 486 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 1వ అంతస్తులతో నిర్మించిన గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ఇ.నెం. 1-3-187, దక్షిణం: ఇ.నెం. 1-3-185, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: ఇ.నెం. 1-3-184 (భాగము). ఆస్తి నెం. 2: రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్ గ్రామం శ్రీ వెంకటేశ్వర నగర్ వద్ద సర్వే నెం. 407లో 111.11 చ.గ.లు లేదా తత్సమానమైన 92.88 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 35 9 (ఉత్తర భాగము)లో 800 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో మొత్తం 1750 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఇ.నెం. 1-30/35 భాగముతో సగం పూర్తి అయిన నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: ప్లాట్ నెం. 32, దక్షిణం: ప్లాట్ నెం. 35 భాగము (దక్షిణ భాగము), తూర్పు: ప్లాట్ నెం. 36 భాగము, పడమర: 25'-0 వెడల్పు రోడ్డు. | |

తేది: 02.07.2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda**
**మోతీనగర్ బ్రాంచ్,** మహాలక్ష్మీ భవన్, సెర్వాల్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ మోతీనగర్, హైదరాబాద్-500018.

**డిఫాల్ట్ అయిన వాహన రుణగ్రహీతకు నోటీసు**
తిరుగు రశీదుతో కూడిన/స్పీడ్ పోస్టు ద్వారా

దిగువవారికి,
**శ్రీ వీదుల లెనిన్,** లక్ష్మి మెరిడియన్, 102, ప్లాట్ నెం. 86, దేవాన్ష్ ఉమెన్ పిజి 87 శ్రీ శ్యామ్ నగర్, టెలికామ్ నగర్, హైదరాబాద్-500032, ఫోన్ నెం. 6304317358.

**రెఫరెన్స్: మీ వాహన రుణ ఖాతా నెం. 75740600004179 లో ఓవర్ డ్యూ**

మీరు మీ క్యాప్షన్డ్ రుణ ఖాతాలో ఓవర్ డ్యూ చెల్లించలేదని మేము గమనించాము. అందువలన వాహన రుణ ఖాతాలో **08-10-2024** నుండి **రూ. 1,95,000/-** బకాయి ఉందని మీకు తెలియజేస్తున్నాము.

ఈ లేఖ అందిన తేదీ నుండి 15 రోజులలోపు బకాయి ఉన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ ఖాతాను క్రమబద్ధీకరించుకోవాలని మేము మీకు సలహా ఇస్తున్నాము. ఈ లేఖ అందిన తేదీ నుండి 15 రోజులలోపు బకాయి ఉన్న మొత్తాన్ని చెల్లించకపోతే, మీ బాధ్యతపై సీజ్ చేయబడిన వాహనాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్/సీజర్ ఏజెన్సీని నియమించడం వంటి తగిన చట్టపరమైన చర్యలను ప్రారంభించవలసి ఉంటుంది.

తేది: 01.07.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ — బ్యాంక్ ఆఫ్ బరోడా



**यूनियन बैंक Union Bank of India**
**చందూర్ బ్రాంచ్-(SOL ID: 24731) -** మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 9676655409.
ఇ-మెయిల్: ubin0820156@unionbankofindia.Bank

Ref: 24731/SARFAESIA/Demand Notice/46155414/2025-26 — Date: 20.06.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

**దిగువవారికి: దరఖాస్తుదారు: శ్రీ రాంప్రసాద్ మిర్యాల, చిరునామా-1:** తండ్రి కృష్ణయ్య, ఇం.నెం. 11-130/1, రాంప్రసాద్ హాస్పిటల్, చందూర్ మం॥, చందూర్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508255, మొబైల్: 8008384855. **సహ-దరఖాస్తుదారు: శ్రీ మిర్యాల శ్యామ్ ప్రసాద్, చిరునామా-1:** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 5, ప్లాట్ నెం. 36, జె రామారావ్ అపార్ట్‌మెంట్స్, హుడా కాంప్లెక్స్, చందూర్, మొబైల్: 9494320909. **చిరునామా-2:** తండ్రి కృష్ణయ్య, ఇం.నెం. 3-12-92/4డి/202, ఉషోదయ రెసిడెన్సీ, రాక్ టౌన్ కాలనీ, ఎల్‌బి నగర్, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500068, మొబైల్ నెం. 8008384855.

సర్/మేడమ్,
**విషయము:** ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చర్య ప్రకటన- మాచే మీరు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి- ఎన్‌పిఏగా వర్గీకరించడమైనది.

**శ్రీ రాంప్రసాద్ మిర్యాల తండ్రి కృష్ణయ్య (247316650000001 & 247316680000005), శ్రీ మిర్యాల శ్యామ్ ప్రసాద్ తండ్రి కృష్ణయ్య** పేరున **చందూర్ బ్రాంచ్ (SOL ID: 24731)** క్రింద మీ ఖాతాలోని బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించడములో విఫలమైనందున **16.06.2025**న ఎన్‌పిఏ ఖాతాగా వర్గీకచించడమైనది. ఈ తేది నాటికి **రూ. 40,92,876/- (రూపాయలు నలభై లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** మీ ఖాతాలో రావలసిన బకాయిలుగా దిగువ చూపిన విధముగా చూపించడమైనది.

| సదుపాయ స్వభావం | పరిమితి మొత్తం రూ.లలో | వర్తించే వడ్డీ రేటు (% సంవత్సరానికి) | మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|
| HLPGN-247316650000001 | 32,00,000/- | 8.45 | రూ. 31,81,331/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |
| HL005-247316680000005 | 9,00,000/- | 8.75 | రూ. 9,11,545/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |
| మొత్తం | | | రూ. 40,92,876/- + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలు |

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలో బకాయిగా ఉన్న దాని నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు/మీ రుణ బాధ్యతలను తీర్చలేదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 40,92,876/- (రూపాయలు నలభై లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర చార్జీలతో 17.06.2025** నుండి నెలవారి వాయిదాలతో వడ్డీతో పాటు పూర్తి రుణ బకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

**ప్రైమరీ సెక్యూరిటీ: ఆస్తి వివరణ: మిర్యాల రాంప్రసాద్** కి చెందిన ఆస్తి. తెలంగాణ, నల్గొండ జిల్లా, చందూర్ గ్రా॥ వద్ద సేల్ డీడ్ ప్రకారం 150.00 చ॥గ॥లు మరియు వాస్తవ ప్రకారం 132.70 చ॥గ॥లు కలిగి బ్లాక్ నెం. 12లోని నివాస భవనము ఇం.నెం. 12-11/2/ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** సంగిశెట్టి నారాయణ యొక్క ఇల్లు, **ఉత్తరం:** గుర్రం బిక్షపతి యొక్క ఇల్లు, **దక్షిణం:** సంగిశెట్టి కృష్ణయ్య యొక్క ఖాళీ స్థలం.

1) మీరు 60 రోజులలోగా బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనచో మరియు ఈ చట్టం క్రింద అన్ని హక్కులను బ్యాంక్ వినియోగించుకున్నచో మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం రాబడుల నుండి బకాయిలు సరిపోనిచో మీ నుండి మిగిలిన మొత్తం రాబట్టుకొనుటకు లా/డెట్ రికవరీ ట్రిబ్యునల్ కోర్టులో మీపై తగిన న్యాయపరమైన చర్యలను తీసుకొనుటకు మేము ముందుకు సాగెదమని గమనించగలరు.

2) సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం మిమ్మల్ని కోరడమేమనగా ఈ నోటీసు స్వీకరణ తర్వాత పైన తెలిపిన మీ సెక్యూరిటీలపై సాధారణ పద్ధతిలో కాకుండా బ్యాంకు అనుమతితో సంబంధం లేకుండా మీ నియంత్రణలోనే రుణ విముక్తులు కాగలరని గమనించగలరు. ఒక వేళ సదరు సెక్షన్‌లోని నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తీవ్రమైన పర్యవసానమునుకు దారి తీయును.

3) సదరు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారము సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకము లేదా అసైన్‌మెంట్ లేదా లీజు ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా పబ్లిక్ నుండి టెండర్లు లేదా కొటేషన్లు కోరుతూ లేదా బహిరంగ వేలము కొరకు **నోటీసు ప్రచురణ తేదీ కన్న ముందుగా** ఏ సమయములోనైన పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తమును ధరలు, చార్జీలు మరియు మా ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములను మీరు చెల్లించుట ద్వారా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని గమనించగలరు.

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# రామచంద్రరావు ఎన్నిక పట్ల హర్షణీయం


**చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అత్తెల్లి అనంత రెడ్డి**



**చేవెళ్ల, జులై 01(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా రామచంద్ర రావు నియమించడం హర్షనియమని, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అత్తెల్లి అనంత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రం లో పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా రామచంద్రరావు నియమించడం అభినందనీయమని అన్నారు. కష్టపడి పార్టీకి 40 సంవత్సరాలుగా ఎన్నో విధాలుగా పార్టీకి సేవలందించారని అన్నారు. విద్యార్థి దశ నుండే జాతీయవాదంతో ఎన్నో రకాల ఉద్యమాలు చేసారని, పట్టభద్రుల ఎమ్ ఎల్ సి గా నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. కార్యకర్తలకి అందుబాటులో ఉంటూ ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తి ఇలాంటి నిబద్ధత కలిగిన కార్యకర్తలను గుర్తించి భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం రామచంద్ర రావు గారికి అధ్యక్ష పదవి ఇవ్వడం ఆయన ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీని రాబోయే ఎలక్షన్లలో సంస్థ గత ఎలక్షన్లలో గెలుపొంది, రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి మేమంతా కలిసి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జిల్లా కౌన్సిల్ నెంబర్ శర్మలింగం బిజెపి సీనియర్ నాయకులు అంజనేయులు గౌడ్, శివశంకర్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి ఎస్సి మోర్చ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎ. అశోక్ బీజేవైఎం అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు గణేష్, మహేశ్వర్ రెడ్డి,జై సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

- జగిత్యాల ఎస్ఇ సుదర్శనం



**జగిత్యాల, జులై1 (నినాదం న్యూస్):** సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. మంగళవారం జిల్లా విద్యుత్ ఎస్ఇ సుదర్శనం విద్యుత్ కార్మిక సంఘం టీఆర్వీకెఎస్ యూనియన్ కలిసింది. వివిధ కార్మికుల సమస్యలపై ఎస్ఇ చర్చించి సానుకూలంగా స్పందించారు. సమస్యల త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణు, జిల్లా కార్యదర్శి రాజావీరు,జిల్లాలోని జగిత్యాల, మెట్ పల్లి డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, మధు, దేవరాజు, శ్రీధర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.


**HDFC BANK**
**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500081.
టెలిఫోన్ నెం: 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదువబడే సెక్షన్-13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకుముందు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ ఉత్తర్వు తేది: 17 మార్చి, 2023 ప్రకారం గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి ముంబయి వారిచే ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైంది) (హెచ్‌డిఎఫ్‌సి) వారి అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు) లకు ఈ క్రింద వారి పేర్లతో సహా తెలియజేసిన బకాయి మొత్తమును వడ్డీతో సహా మరియు వర్తించబడే రేట్లతో సదరు నోటీసు/లు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తము, అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొ॥గు వాటిని నేటి వరకు/రుణం తీరేవరకు తిరిగి చెల్లించమని కోరడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) & సహ-రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ చిట్ల శ్యామ్ సుందర్ (రుణగ్రహీత) | 30-నవంబర్-2024* నాటికి బకాయిలు రూ.41,56,546/- (రూపాయలు నలభై ఒక్క లక్షల యాభై ఆరు వేల ఐదు వందల నలభై ఆరు మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | వరంగల్ ఫోర్ట్, సబ్ రిజిస్ట్రార్ యొక్క అధికార పరిధిలోని వరంగల్ జిల్లా, ఫోర్ట్ వరంగల్ మండలం, రంగశాయిపేటలో మరియు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క విస్తరించిన పరిమితులలో ఉన్న ఉర్సు రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్లు 191/A, 192/A, 193/A, 194/A మరియు 197/A లో 300.00 చ.గ.లకు సమానమైన 250.82 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ఓపెన్ ప్లాట్ నెం. 26లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పి. లక్ష్మీకాంత్ ప్లాట్ & జి. రమాదేవి ప్లాట్, పశ్చిమం: 30'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం: కె. మౌనిక ప్లాట్ నెం.25, దక్షిణం: డ్రైనేజీ. |
| 2 | శ్రీ పొడిశెట్టి క్రిష్టాఫర్ (రుణగ్రహీత) & శ్రీమతి పొడిశెట్టి శైలజ (సహ రుణగ్రహీత) | 30-నవంబర్-2024* నాటికి బకాయిలు రూ.37,47,429/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 28-డిసెంబర్-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జాయింట్ సబ్-రిజిస్ట్రార్, వరంగల్ (పట్టణ) పరిధిలో వరంగల్ అర్బన్ జిల్లా, కాజీపేట మండలం (గతంలో హన్మకొండ మండలంలో) మడికొండ రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం. 1030 లోని ఓపెన్ ప్లాట్ నెం. 71 భాగంలో 100.00 చ.గ.లు (లేదా) 83.61 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలముతో పాటు ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33'-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.73, ఉత్తరం: విక్రేత యొక్క ప్లాట్ నెం. 71లో కొంత భాగం కెసిడి ప్రసాద్ రావుకి అమ్మబడింది, దక్షిణం: ప్లాట్ నెం. 72. |
| 3 | శ్రీ తుడి ఎల్లస్వామి (రుణగ్రహీత) | 30-నవంబర్-2024* నాటికి బకాయిలు రూ.48,30,230/- (రూపాయలు నలభై ఎనిమిది లక్షల ముప్పై వేల రెండు వందల ముప్పై మాత్రమే) | 27-డిసెంబర్-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ క్రింద రాంపల్లి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 157, 164 & 165 లలోని భాగములలో (గ్రౌండ్ & మొదటి అంతస్తులో 1450.0 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియాతో కలుపుకొని) 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల (196.0 చ.గ.లలోనిది) విస్తీర్ణంలో ఉన్న నెం.05 భాగం (పశ్చిమ వైపు) గల ప్లాట్‌లోని నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ప్లాట్లు, తూర్పు: ప్లాట్ నెం.05 భాగం (తూర్పు వైపు), పశ్చిమం: 25' వెడల్పు రోడ్డు. |
| 4 | శ్రీ కారెల్ల మురళీ కృష్ణ (రుణగ్రహీత) & శ్రీమతి కె శైలజ (సహ-రుణగ్రహీత) | 31-జనవరి-2024* నాటికి బకాయిలు రూ.28,01,680/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఒక వెయ్యి ఆరు వందల ఎనభై మాత్రమే) | 12-ఫిబ్రవరి-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రిజిస్ట్రేషన్ జిల్లా మేడ్చల్-మల్కాజ్‌గిరి మరియు సబ్ జిల్లా కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద కుత్బుల్లాపూర్ మండలం, పేట్ బషీరాబాద్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 75/ఎ, 75ఇ (2)లోని బ్లాక్ నెం.4 క్రింద కవర్ చేయబడిన "ఎన్‌సిఎల్ ఎల్‌బి గోదావరి" కాంప్లెక్స్ భవనములోని 25.91 చ.మీ.లకు సమానమైన లేదా 31.0 చ.గ.ల విస్తీర్ణము (మొత్తం 3008.93 చ.గ.ల విస్తీర్ణములోనిది) గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1092 చ.అ.ల సూపర్ బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు & కేటాయించబడిన ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని) విస్తీర్ణము గల కాలమ్స్, బీమ్స్‌తో బ్లాక్ నెం.'ఇ' (5వ అంతస్తులోనిది) లోని ఫ్లాట్ నెం. 508 (పిటిఐఎన్ నెం. 1150604215) (ఇంటి నెం. 04-059/508ఇ) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: టోట్-లాట్, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. |
| 5 | శ్రీ యర్రం అనిల్ (రుణగ్రహీత) | 31-అక్టోబర్-2024* నాటికి బకాయిలు రూ.30,04,373/- (రూపాయలు ముప్పై లక్షల నాలుగు వేల మూడు వందల డెబ్బై మూడు మాత్రమే) | 18-నవంబర్-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | పూర్వపు రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, ప్రస్తుతం నూతనముగా ఏర్పడిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ మండలం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్ క్రింద అల్వాల్ గ్రామం, పాత అల్వాల్ వద్ద ఉన్న సర్వే నెం. 72/భాగములోని నెం. 1-5-146/జి, 11 (పాత ఇంటి నెం.లు 1-5-145, 1-5-146 & 1-5-147) గల ఇంటి ఆవరణములో నిర్మించబడిన మన్నే అక్షయ్ ఫార్చ్యూన్‌గా పిలువబడే భవనములోని 32.60 చ.మీ.లకు సమానమైన లేదా 39.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 100 చ.అ.ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) కార్ పార్కింగ్ ఏరియా మరియు 930.00 చ.అ.లు లేదా 86.4 చ.మీ.ల కట్టుబడి ప్రదేశము, గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం.జి-11 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ & ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నం. జి-10, తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నం. జి-5, పశ్చిమం: ఫ్లాట్ నం. జి-12. |
| 6 | శ్రీ పొత్తూరి హర్షవర్ధన్ రాజు (రుణగ్రహీత) | 29-ఫిబ్రవరి-2024* నాటికి బకాయిలు రూ.27,05,489/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఐదు వేల నాలుగు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 21-మార్చి-2024 | 26-జూన్-2025 (లాంఛనప్రాయ స్వాధీనత) | రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి & సబ్ జిల్లా మేడ్చల్, మేడ్చల్ మండలం & గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 882 (పహానీ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 882/గా తిరిగి కేటాయించబడింది) యొక్క భాగములోని 1250 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో 167 చ.గ.లు లేదా 139.61 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 193లోని గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.194, దక్షిణం: ప్లాట్ నెం.192, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.222. |

* భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు మరియు / లేదా తీరేవరకు.

అయినప్పటికీ పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి వారి అధీకృత అధికారి/లు పైన తెలిపిన స్థిరాస్తి(ల)ను/ సెక్యూర్డ్ ఆస్తి(ల)ను పైన తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనది.

కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)ను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా పైన తెలిపిన స్థిరాస్తి(లు) / సెక్యూర్డ్ ఆస్తి/ల పై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **హెచ్‌డిఎఫ్‌సి** వారికి తనఖా క్రింద వర్తించును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు ఇదే సరైన సమయమని భావించమని కోరుతూ రుణగ్రహీత/లు/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

ప్రదేశం: హైదరాబాద్ — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున
తేది: 01-జూలై-2025 — సం/- అధీకృత అధికారి
రిజిస్టర్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి- 400013


# అధికారులకు సమయపాలనేదీ.?

- సకాలంలో హాజరుకానీ అధికారులు
- దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు



**మల్లాపూర్, జులై 01 (నినాదం న్యూస్) :** అధికారులు సమయపాలన పాటించకపోవడంతో మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సమయం 11 కావస్తున్న అధికారులు రాకపోవడంతో ప్రజలు వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మండల పరిషత్ లో ముఖ్యమైన అధికారులు రాకపోవడంతో సమస్యల పై వచ్చిన ప్రజలు వెనక్కి తిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజా సమస్యలను పరిష్కరించవలసిన అధికారులు సమయపాలనపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. ఈ విషయం పై ఎంపీడీవోను వివరణ కోరగా విధుల నిర్వహణకు ఆలస్యం కావడానికి ఎంపీడీవోనే అనుమతి ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుంది.

# గురుకులాలలో పిట్టల రాలుతున్న విద్యార్థుల ప్రాణాలు


- పట్టించుకోని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి
- గురుకులాలపై చులకన భావం చూపిస్తున్న ప్రభుత్వం
- స్వేరోస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేష్



**చేవెళ్ల, జూలై 1(నినాదం న్యూస్):** సాంఘిక సంక్షేమ గురుకులాలలో పిట్టల రాలుతున్న విద్యార్థుల ప్రాణాలు పట్టించుకోని కార్యదర్శి అలుగు వర్షిని అని వికారాబాద్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు రాజేష్ అన్నారు. సాంఘిక సంక్షేమాలలో విద్యార్థుల ప్రాణాలు ఎందుకు పోతున్నాయని రాజేష్ కార్యదర్శి పై ప్రభుత్వంపై మండిపడుతున్నారు. హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్క పేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి హాస్టల్ బాత్రూం ఎంట్రన్స్‌లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఎంతో కలిచివేసింది. మొన్నటికి మొన్న హైదరాబాద్ షేక్‌పేట్ పాఠశాలలో ప్రభాస్ మరణ వార్త మరవకముందే మల్లీ ఇప్పుడు పరకాల గురుకుల పాఠశాల విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్య చేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 17 నెలల గడపకముందే గురుకుల పాఠశాలలో ఎన్నో అనర్థాలు, అధికారుల ఉదాసీనత వల్ల చనిపోయిన పిల్లల పట్ల చూపిస్తున్నటువంటి చులకన భావం ఏ మాత్రం సరికాదు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఊరు కాని ఊరికి చదువుకోవడానికి పంపిస్తే ఇంతటి దౌర్భాగ్యానికి పాల్పడుతున్న అధికారులు వారి వారి ఉద్యోగాలను హోదాలను విడిచిపెట్టి సంక్షేమ గురుకులాలకు నేడు న్యాయం చేస్తే గాని విద్యార్థుల బతుకులు బాగుపడేలా లేవు అని, ఇలాంటి సంఘటనలు ఎన్ని జరుగుతున్నా వాటన్నింటికీ పూర్తి బాధ్యులు అధికారులేనని స్వేరోస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మీ రాజేష్ స్వేరో వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా గాని సంక్షేమ శాఖ మంత్రి జాడ లేనే లేదు. గతంలో చూసుకున్నట్లయితే గురుకులాల విద్యార్థుల ప్రతిభా శక్తులు, చదువులు వారి పై ప్రభుత్వం చూపిన చొరవ ఎంతో ఉండేదని ఇప్పుడు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా స్వేరో నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు.

# ఎమ్మెల్యే జీఎంఆర్ ఉదారత

- కొడకంచి అంగన్వాడీ కేంద్రానికి లక్ష రూపాయలు
- జిన్నారం ఎస్టి గురుకుల పాఠశాల మౌలిక వసతులకు రూ.87 వేలు
- కొర్లకుంట చిత్తారమ్మ ఆలయ నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం
- త్వరలోనే 28 లక్షల రూపాయల సొంత నిధులతో చిత్తారమ్మ ఆలయ పనులు పూర్తి



**జిన్నారం, జులై 1 (నినాదం న్యూస్):** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. జిన్నారం మండలం కొర్లకుంట గ్రామంలో నిర్మిస్తున్న చిత్తారమ్మ దేవాలయానికి గతంలో 26 లక్షల రూపాయల సొంత నిధులు అందించగా.. మిగిలిన పనుల కోసం మంగళవారం మరో రెండు లక్షల రూపాయలు అందించారు. అదే విధంగా.. జిన్నారంలో నిర్మిస్తున్న శివాజీ స్టేడియం బోర్డ్ ఏర్పాటు కోసం 37 వేల రూపాయలు, జిన్నారం పరిధిలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో మంచి నీటి పైపులైన్లు, ఎర్తింగ్ పనుల కోసం 90 వేల రూపాయలను అందించారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు జనార్ధన్, శివరాజ్, ఆంజనేయుల సమక్షంలో సంబంధిత ప్రతినిధులకు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులచే దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తూ పరమత సహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ ముందుకు వెళు తున్నామని తెలిపారు. కొడకంచి గ్రామంలో నిర్మిస్తున్న అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణ పనులను ప్రతిఘటన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాబోయే ఆగస్టు నెలలో వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారానికి ఎవరు బాధ్యులు ?

సంపాదకీయం

కంపెనీ సైరన్ మోగే సమయానికి అంతా ఉత్సాహంగా తాము రోజూ పనిచేస్తున్న ఫ్యాక్టరీలో చేరారు. పొద్దున్నే సద్దికట్టుకుని వచ్చిన వారు కొందరు...ఇక్కడే టిఫిన్ చేద్దామనుకున్న వారు మరికొందరు.. రోజూలాగు డ్యూటీలో చేరారు. ఇదే తమకు ఆఖరి రోజని..తమ వారిని ఇక చూడలేమని వారు అనుకోలేదు. అలాగే కుటుంబీకులు కూడా రోజులాగానే వీడ్కోలు పలికినా...సాయంత్రానికి మళ్లీ వస్తారన్న నమ్మకంతో ఉన్నారు. కనీసం కడసారి చూపుకైనా నోచుకోలేని దుస్థితిలో ఇప్పుడు ఉన్నారు. 45 కుటుంబాలు ఛిద్రమయ్యాయి. దీనికి ఎవరు బాధ్యులు. రక్షణ చర్యలు తీసుకోకుండా యథాలాపంగా నడిపిన కంపెనీదా... లేకపోతే, నిర్లక్ష్యం వహించిన అధికారులదా అన్నది తేలాలి. ఏ ప్రమాదం జరిగినా కంటితుడుపు చర్యలు తప్ప కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. పాశమైలారం కావచ్చు, ఇండస్ట్రియల్ పార్కుల్లోనే భద్రత డొల్ల అని తేలింది. సరైన భద్రతా ప్రమాణాలు లేకుండానే ఇలాంటి వందల కంపెనీలు నడుస్తున్నాయి. పేరుకే కార్మికశాఖ ఉంది. కార్మికుల గురించి వారు పెద్ద స్పందించరు. హైదరాబాద్ క్రాస్ రోడ్డులో ఉన్న అంజయ్య భవన్‌కు వెళితే ఎన్నో దీనగాథలు కనిపిస్తాయి. కార్మికశాఖ మంత్రి కావచ్చు...అసలు మంత్రులకే తమ విధులేమిటో తెలియదు. కేవలం మంత్రి పదవులే లక్ష్యంగా పెట్టుకుని రాజ్యమేలుతున్నారు. కార్మిక శాఖను చూస్తున్న మంత్రికి ఎన్ని కర్మాగారాలు ఉన్నాయి..వాటిని సక్రంగా మెయింటెయిన్ చేస్తున్నారా లేదా తెలుసుకునే అవకాశం రాలేదు. ఎందుకంటే ఆయన పదవి చేపట్టి నెలకూడా దాటి ఉండకపోవచ్చు. అలాగని గతంలో పనిచేసిన కార్మిక మంత్రులు ఎవ్వరూ కూడా ఈ ఛాలయకు రాలేదు. పదవి ఇచ్చిన రాహుల్‌కు కృతజ్ఞతలు చెప్పుకోవడం, ఇతర రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడంతోనే ఆయనకు సరిపోయింది. నిజానికి ఏ మంత్రికీ తమ శాఖలో ఏముందో, ఏం జరుగుతందో తెలియదు. రాజకీయాలు తప్ప మరోటి వారికి తెలియదు. బిజెపి అధ్యక్షుడు ఎవరు..బిసియా, బ్రాహ్మణుడా అన్న చర్చ చేయడంలోనే మంత్రుల కాలం గడిచింది. చనిపోయినవారిలో ఇప్పుడు ఎందరు బిసిలు, ఎస్సీలు పోయారు, ఎంతమంది అగ్రకులాల వారు తప్పించుకున్నారో ఈ మంత్రులను అడిగి తెలుసుకోవాలి.

ప్రాణానికి కులమతం లేదని తెలుసు కోవాలి. అందుకే ప్రమాదానికి గల కారణాలు వెతకాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి మరో దుర్ఘటన జరక్కుండా మంత్రి వివేక్ కార్మిక శాఖను అప్రమత్తం చేయాలి. సిగాచి లాంటి సంస్థలను జల్లెడ పట్టాలి. నిబంధనలకు అనుగుణంగా పరిశ్రమలు నడుస్తున్నాయా లేదా అన్నది పరిశీలించాలి. ఎందుకంటే సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో మృతుల సంఖ్య 45కు చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. భవనం, శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 11 మంది పరిస్థితి పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఇలా ఎందుకు జరిగిందన్నది ప్రాథమిక విచారణ జరగాలి. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారంటే తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వారాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. ఇక ఇక్కడ కార్మికులే కాదు..అందులో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఉన్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాదంలో కడపజిల్లాకు చెందిన ఓ ప్రేమజంట పెళ్లి చేసుకున్న మధురజ్ఞాపకం మరువకుండానే అనంతలోకాలు పోయారు. మొన్నటికి మొన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద ఘటనకు సంబంధించిన విషాదం మరువక ముందే ఈ ఘటన జరగడం విచారకరం. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని కార్మిక మంత్రి వివేక్ తెలిపారు. అధిక పనిగంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. ఫిర్యాదు చేయడం కాదు...అలా జరుగుతుందా లేదా అన్న విషయం ఆరా తీయాల్సింది కార్మికశాఖనే. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నారు. గత 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పలు రసాయన పరిశ్రమల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన ప్రమాదం జరిగినప్పుడే యాజమాన్యాలు పలు జాగ్రత్తలు తీసుకుంటాయి. తర్వాత భద్రతా పరమైన అంశాల జోలికి వెళ్లడం లేదు. ముఖ్యంగా రసాయన పరిశ్రమలను చాలా జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది. రసాయనాల మధ్య ఒత్తిడి పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. అందుకే కంపెనీకి సంబంధించిన ఇంజినీర్లతో యంత్రాలను తనిఖీ చేయించాలి. జిల్లా అధికారులూ పరిశ్రమలను నిరంతరంగా తనిఖీ చేయాలి. కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి, అగ్నిమాపక శాఖ అధికారులు తనిఖీలకు వెళ్తుంటారు. వీరు తనిఖీలు చేసి ఏడాది నుంచి రెండేళ్ల కాలపరిమితికి అనుమతులు ఇస్తుంటారు. క్షుణ్నంగా పరిశీలన చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పరిశ్రమల నిర్వహణ ఉండాలి. ఇవి కాగితాల్లోనే కనిపిస్తాయి. ప్రతి పరిశ్రమలలో అగ్నిప్రమాదాల నివారణకు ఫైర్ వాహనాలు, సిబ్బంది ఉండాలి. అంతేకాదు అగ్నిమాపక సిబ్బందిని వారే నియమించుకోవాలి. ఈ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. కానీ ఒక్కరిని కూడా నియమించు కోలేదు. నైపుణ్యం కలిగిన కార్మికులను తీసుకోవట్లేదు. ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలనే పనిలోకి తీసుకుంటున్నారు.

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

**- తాజాగా 95మంది పాలస్తీనియన్ల మృతి**
**- దాడుల్లో మహిళలు, స్కూలు పిల్లల మృతి**

**కడప, జులై1 (నినాదం న్యూస్) :** గాజాపై ఇజ్రాయెల్ దళాలు మరోమారు బాంబుల వర్షం కురిపించాయి. మంగళవా రం గాజాలోని కేఫ్, పాఠశాల, శరణార్థి శిబిరాలపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 95మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఈ దాడుల్లో పౌర మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పాఠశాలలు, కేఫ్‌లు, ఆహార పంపిణీ కేంద్రా లు లక్ష్యంగా దాడులు జరిగాయి. 95 మంది పాలస్తీనియన్లు చనిపోగా, వీరిలో చాలా మంది సాధారణ పౌరులు ఉన్నారు. ముఖ్యం గా మహిళలు, పిల్లలు ఉన్నారు. ఉత్తర గాజాలోని అల్–బఖా కెఫెటేరియాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 39 మంది మృతిచెందారు. డజన్ల కొద్దీ మంది గాయప డ్డారు. మృతుల్లో ఓ జర్నలిస్ట్ ఇస్మాయిల్, మహిళలు, పిల్లలు ఉన్నారు. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఈ దాడి చేశాయి. ఈ బాంబు దాడిలో కేఫ్ నేలమట్టమైం ది. భూమిలో పెద్ద గొయ్యి ఏర్పడింది. సోమవారం కూడా ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోని జీటౌన్ పరిసరాల్లో దాడులు చేశారు. శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్? వైమానిక దాడి చేయగా 13 మందిని చనిపోయారు. ఇజ్రాయెల్ సైన్యం గాజా నగరంలోని యాఫా పాఠశాలపై కూడా బాంబు దాడి చేసింది. ఇది వందలాది మంది పాలస్తీనియన్లకు ఆశ్రయం కల్పిస్తోంది. ధ్య గాజాలోని ఓ ఆస్పత్రిపై కూడా ఇజ్రాయెల్? దళాలు విరుచుకుపడ్డా యి. వేలాది కుటుంబాలు ఆశ్రయం పొందిన దేయిర్ ఎల్‌బలాలోని అల్ అక్సా ఆస్పత్రి ప్రాంగణంపై ఇజ్రాయెల్ దళాలు దాడి చేశాయి. హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. పౌరులు ఉన్న ప్రాంతాల నుండి హమాస్ పనిచేస్తోందని అందువల్ల ప్రజల మరణాలకు హమాస్ కారణమని ఇజ్రాయెల్ ఆరోపిస్తుంది. దాడులు చేసే ముందు పౌరులను హెచ్చరిస్తున్నామని ఇజ్రాయెల్? తెలిపింది. ఈ దాడులపై ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర పౌర ఆశ్రయాలపై దాడులు అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అని మానవ హక్కుల సంస్థలు ,ఐక్య రాజ్య సమితి చెబుతున్నాయి. ఈ సంఘటనలు గాజాలో నెలకొన్న తీవ్ర మానవతా సంక్షోభాన్ని తీవ్రతరం చేశాయంటున్నారు.


## సిగాచి పరిశ్రమలో 45కు చేరిన మృతుల సంఖ్య

• క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమం • కొనసాగుతున్న సహాయక చర్యలు

**పటాన్‌చెరు, కడప, జులై1 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి ఫార్మాస్యూటికల్ కంపెనీలో జరి గిన భారీ పేలుడు ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతు న్నది. రియాక్టర్ పేలుడుతో ఇప్పటివరకు 45 మంది మరణించారు. వివిధ దవాఖానల్లో మరో 31 మంది చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే మరణించిన వారిలో ఎక్కువ మంది తమిళనాడు, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందినవారే ఉన్నారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను గుర్తించగా, మరో 20 గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయి. సోమవారం జగన్మోహన్, రామ్‌సింగ్ రాజ్‌బర్, శశిభూషణ్ కుమార్ మృతిచెందినట్లు గుర్తించగా, తాజాగా మరో ఆరుగురి పేర్లను అధికారులు ప్రకటించారు. లగ్నజిత్ దౌరి, బీ. హేమసుందర్, రుక్సానా కతూన్, జీ. నికిల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, పోలిశెట్టి ప్రసన్నగా గుర్తించారు. డీఎన్ఏ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉన్నది. అయితే మృతుల సంఖ్య 55కు పెరిగే అవకాశం ఉంది. బాయిలర్ పేలడంతో మూడంతస్తుల అడ్మినిస్ట్రేన్ భవనం కుప్పకూలిన విషయం తెలిసిందే. ఆ శిథిలాల కింద 20 మంది కార్మికులు చిక్కుకున్నారు. వారి కోసం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా, ÷ర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ధ్వంసమైన ఎ లాంట్‌ను పక్కకు తొలగించారు. కాగా, ప్రమాదంపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఉదయం అధికారిక ప్రకటన చేశారు. మొత్తం 47 మంది గల్లంతయ్యారని, ఇప్పటి వరకు 26 మృతదేహాలు మాత్రమే లభ్యమయ్యాయని తెలిపారు. 20 మృతదేహాలు గుర్తుపట్టలేని స్థితిలో ఉన్నాయని చెప్పారు. 27 మంది కార్మికుల ఆచూకీ తెలియాలేదన్నారు. తీవ్ర గాయాలతో 35 మందికి దవాఖానల్లో చికిత్స అందుతున్నదని, అందులో 11 మంది పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. 57 మంది సురక్షితంగా ఇంటికి వెళ్లారని తెలిపారు.

# ప్రజల గళంగా వెలిసిన విప్లవ కవిత్వం

**- జూలై 2 చరబండ రాజు వర్ధంతి**




చరబండ రాజు (అసలు పేరు బండి రాజేశ్వర రావుబీ జననం: 1944, మగ్దూంపూర్ గ్రామం, షాద్‌నగర్ సమీపం, మహబూబ్‌నగర్ జిల్లాబీ మరణం: జూలై 2, 1982) తెలుగు సాహిత్యంలో ఉద్యమ ప్రేరణగా నిలిచిన ఓ అరుదైన స్ఫూర్తి. సామాజిక అర్ధ రాత్రులలో వెలుగైనవాడు. ఆయన కవిత్వం అణచివేతకు వ్యతిరేకంగా ఒక తీవ్ర గళంగా మారింది. తాను చూసిన దురదృష్టాల్ని అక్షరాల్లోకి నింపి, ప్రజల జీవన యథార్థాన్ని పద్యంలోకి మలచిన మహోన్నత రచయిత. చిన్ననాటి నుంచే సామాజిక అసమానతలను ఎదుర్కొన్న రాజు, జీవన పోరాటమే పాఠశాలగా స్వీకరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు ప్రతికూలమైనప్పటికీ, చదువు మీద ఆయన ఆసక్తి తగ్గలేదు. పైగా అది జీవితాన్ని అర్థం చేసుకునే సాధనగా మారింది. అణగారిన వర్గాల బాధ, శోషితుల ఆక్రోశం, పీడితుల పీడలను ఆయన స్వానుభూతిగా పొందినవాడు. ఈ వేదనలే ఆయనలో విప్లవ భావజాలానికి విత్తనాలు చల్లి, కలాన్ని కత్తిలా మారుస్తాయి. విద్యార్థి దశ నుంచే వామపక్ష సిద్ధాంతాలు, మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచనలు ఆయనను ఆకర్షించాయి. సమాజంలో ప్రతిష్ఠితమైన ధనవంతుల గొప్పదనాన్ని ప్రశ్నించే ధైర్యం ఆయనలో నాటివేసింది. ప్రజల జీవనసత్యాలను, వారి అభాగ్యాలను, ఆవేదనల్ని ఆయన పదాల్లో ప్రతిబింబించారు. రచనల ద్వారా కేవలం భావోద్వేగాన్ని కాక, ఉద్యమ శక్తిని, ప్రేరణను నూరిపోసిన వాడు. రాజు రచనల్లో "సముద్రం", "గమ్యం", "పాటల పంట" వంటి కవితా సంపుటులు ప్రసిద్ధి పొందాయి. ఆయేవి కేవలం సాహిత్య పరమైన కృషి కాదు ం అవి విప్లవ గీతాలు. కార్మికుల శ్రమ, రైతుల వేదన, దళితుల నిరాశ, గిరిజనుల గొంతులన్నీ ఆ కవితల్లో ఒక్కటయ్యాయి. ఆయన భాష సూటి, సరళమైనది. ప్రజలకు దగ్గరగా ఉండేలా, వారి భాషను పూనుకునేలా రచన చేశారు. అందుకే ఆయన పదాలు పల్లె గడపల్లోనూ, ఉద్యమ వేదికల మీదనూ, జైలు గదుల్లోనూ ప్రతిధ్వనించాయి. చరబండ రాజు జీవితం కవిత్వంతో పాటు ఉద్యమాలకి అంకితమైంది. ప్రభుత్వ వ్యతిరేకత, దమన చర్యలపై గళమెత్తినందుకు ఆయన్ను అనేకసార్లు అరెస్టు చేశారు. అయినా ఆయన పోరాట పంథా మారలేదు. కలాన్ని ఉక్కుపాదంగా మలిచి, శబ్దాన్ని నినాదంగా తీర్చి ప్రజల ఆక్రోశానికి ప్రతిధ్వనిగా నిలిచినవాడు. అరెస్టులు, నిర్బంధాలు, ఆరోగ్య సమస్యలు ఇవేవీ ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేక పోయాయి. రచయితగా కాకుండా పాత్రికేయునిగా కూడా ఆయన పాత్ర విశేషమైనది. "ఉద్యమ" పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించిన సమయంలో విప్లవ ఆలోచనలను ప్రజల్లోకి చొప్పించేందుకు విస్తృతంగా రచనలు చేశాడు. సామాజిక, రాజకీయ విశ్లేషణలతో కూడిన వ్యాసాల ద్వారా చైతన్యాన్ని నింపాడు. ఆయన రచనలన్నీ ఒక పాఠశాల వలె. ఉద్యమ భావజాలాన్ని నేర్పించే పాఠాలు. ఆయన రచనల్లో అంబేద్కర్ భావజాలం, మార్క్సిస్టు సిద్ధాంతం, మానవీయ తత్వం మేళవించాయి. శోషిత వర్గాల సంక్షేమమే ఆయన రచనల గుండెచప్పుడు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడిన కలం ఆయనది. ఆయన భావనలు కేవలం పాఠశాలలు, వేదికలకే పరిమితం కాలేదు ఉద్యమాలలో, ప్రదర్శనలలో, పాటలుగా మారి ఊపిరి లేని ప్రజలకు ఊపిరివ్వగలిగాయి. 1982 జూలై 2న మెదడు క్యాన్సర్ కారణంగా రాజు తన పోరాట యాత్రను ముగించారు. కానీ ఆయన మరణించినా, ఆయన ఆలోచనలు మరణించలేదు. ఆయన రచనలు ఇప్పటికీ యువ ఉద్యమకారుల చేతుల్లో నినాదాలుగా వినిపిస్తాయి. మార్పు కోసం పరిగెడుతున్న ప్రతి పాదంలో, నిరసనగా మారిన ప్రతి కంఠంలో, న్యాయం కోసం నలిగిన ప్రతి గుండెల్లో చరబండ రాజు పదాలు మౌలిక శక్తిగా మారుతూనే ఉన్నాయి. చరబండ రాజు కవిత్వం ఒక ఉద్యమ శబ్దం. ఆయన జీవితం ఒక మార్గదర్శక దీపం. తన జీవితాన్నే ప్రజల కోసం అంకితం చేసిన ఈ విప్లవ కవి, తెలుగు సాహిత్యంలో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రజల స్వరం. చరబండ రాజు ఒక పద్యం కాదు, ఒక ప్రజా చరిత్ర.

**రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ : 9440595494**

# సార్వత్రిక విశ్వ విద్యాలయ పితామహుడు గడ్డం రాంరెడ్డి

**జూలై 2 విద్యా రంగ సంస్కర్త రాంరెడ్డి వర్ధంతి**



మారుమూల పల్లెలో జన్మించి, అంచెలంచలుగా పైకి ఎదుగుతూ, ఉన్నత చదువులు చదివి, విదేశాలలో విద్యనభ్య సించి, విద్యారంగంలో వినూత్న, విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టిన మేధావి ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా, వైస్ ఛాన్సలర్ గా, బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ప్రథమ వైస్ ఛాన్సలర్ గా, ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్ర వ్యవస్థాపక డైరెక్టర్ గా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా తన మేధో సంపత్తిని ధారబోసిన మహనీయుడు ఆయన. దూరవిద్య ప్రముఖులు, సమాజ శాస్త్ర విజ్ఞానంలో మేటి వ్యక్తి, సార్వత్రిక విశ్వవిద్యాలయ పితామ హుడు" గా గుర్తింపు పొంది, జి.రాంరెడ్డిగా సుపరిచితులైన గడ్డం రాంరెడ్డి (డిసెంబరు 4, 1929 – జూలై 2, 1995) 1929 డిసెంబరు 4న కరీంనగర్ జిల్లా మైలారం గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో రాజ నీతి శాస్త్రంలో ఎమ్.ఎ. పట్టా పొంది పి.హెచ్.డి. స్వీకరి ంచారు. 1977 వరకు అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేశారు. 1977 నుండి 1982 మధ్య కాలంలో వైస్ ఛాన్సలర్ గా పనిచేశారు. హైదరాబాదులోని భారత సమాజ విజ్ఞాన పరిశోధనా మండలి దక్షిణ ప్రాంతీయ కేంద్రానికి వ్యవస్థాపక డైరెక్టర్ గా సమాజ శాస్త్రంలో పలు ప్రయోగాలు చేసి సఫలీకృతులైనారు. 1980 దశాబ్దంలో దూరవిద్య వైపు దృష్టి మళ్ళించి, ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రిటిష్ ఓపెన్ యూనివర్సిటీ గురించి నిశితంగా పరిశీలించి, దూర విద్యపై విశేషాధ్యయనం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోరిక మేరకు సార్వత్రిక విశ్వ విద్యాలయం మన రాష్ట్రంలో ప్రారంభించే విషయంలో ఒక నివేదిక సమర్పించారు. వెంటనే ప్రభుత్వం ఆమోదించి 1982 లో దేశంలో మొట్ట మొదటగా ఆంధ్ర ప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయం ఏర్పడింది. దీనికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంగా నామకరణం చేశారు. దీనికి మొదటి వైస్ ఛాన్సలర్ గా రాంరెడ్డి నియమితులైనారు. అయన చేస్తున్న కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 1985లో ప్రారంభించిన ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆయనను నియమించింది. అక్కడ రాంరెడ్డి తన. మేథో మధనంతో చేసిన కృషి అంతర్జాతీయ గుర్తింపు పొందింది. తరువాత 1991లో భారత ప్రభుత్వం రాంరెడ్డిని కొత్త ఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ గా నియమించింది. ప్రపంచంలోని ప్రముఖ సార్వత్రిక విశ్వ విద్యాలయాలను పరిశీలించి సార్వత్రిక వ్యవస్థకు ఒక చక్కని నమూనా తయారు చేసి తొలిసారిగా ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రకటించారు. ఆ నమూనా పలు దేశాలలో సార్వత్రిక విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసుకోడానికి తోడ్పడింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ మొదటి సార్వత్రిక విశ్వ విద్యాలయానికి రాంరెడ్డి సలహాదారుగా నియమించుకోవడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్ లోను, భారతదేశం లోను రాంరెడ్డి కి కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ పట్టాలు ప్రదానం చేశాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని దూరవిద్యా విభాగానికి ఆయన పేరు పెట్టారు. రారెడ్డికి 1994లో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రాజా లక్ష్మీ పురస్కారం ప్రదానం చేశారు. ఒక వ్యక్తి ఉన్నత విద్యను అభ్యసించడం సాధారణం. కానీ దేశంలోని ఎంతో మందికి ఆ విద్యను అభ్యసించే అవకాశం కల్పించడం అసాధారణం. దేశ ఆర్థిక సామాజిక సమగ్రాభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని నిర్దేశిస్తూ మారుమూల గ్రామాల ప్రజలు సైతం దూర విద్య ద్వా రా విద్యను పొందవచ్చని నిరూపించారు. విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలను తీసుక వచ్చిన రాంరెడ్డి నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు. స్నేహ పూర్వక పరిపాలన అధ్యక్షునిగా ఉప కులపతులకు ఆదర్శప్రాయులైనారు. ఉన్నత విద్యలో, ప్రధానంగా దూరవిద్యకు ఊతమిచ్చి, నేడు సర్వత్రా దూర విద్య అందుబాటు లోకి రావడానికి కారణభూతులైన దూర విద్య పితామహులు రాంరెడ్డి లండన్ లో జూలై 2, 1995లో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## గ్రహాంతరవాసులు ఉన్నారా ?

**2 జూలై "ప్రపంచ గుర్తించబడని ఎగిరే వస్తువుల (యూఎఫ్ఓ) దినం" సందర్భంగా)**

అనేక సైన్స్ సంబంధ కాల్పనిక కథలు, సినిమాలు, నవలలు, టీవీ సీరియల్స్‌ను చూస్తున్న మనం ఎన్నడూ గుర్తించని వస్తువులను అంతరిక్షంలోంచి రావడం లేదా ఎగిరిపోవడం చూస్తున్నాం, ఉత్సుకతతో తిలకించి ఆశ్చర్యపోతున్నాం. అంతరిక్షంలో మానవ సంబంధం లేని గ్రహాంతరవాసులకు చెందిన ఫ్లయింగ్ సాసర్స్ లేదా డిస్కులను చూశామని చెప్పే వ్యక్తులను గూర్చి వింటున్నాం. ఇలాంటి మానవుడు ఇప్పటి వరకు 'గుర్తించని ఎగిరే వస్తువు'లను "అన్‌ఐ డెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్ లేదా యూఎఫ్ఓ" అని పిలుస్తూ, పలు పరిశోధనలు చేస్తున్నాం. 02 జూలై 1947 రోజున న్యూమెక్సికో సమీపాన "రూజ్వెల్ యూఎఫ్ఓ ఫ్లైయింగ్ డిస్క్ క్రాష్" కావడం జరిగిందని, ఇది గ్రహాంతరవాసులకు చెంది ఉండవచ్చని ప్రచారం చేస్తూ ప్రతి ఏట 02 జూలై రోజున " యూఎఫ్ఓ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

**ప్రపంచ యూఎఫ్ఓ దినం కార్యక్రమాలు:**

2020 ఏప్రిల్‌లో అమెరికన్ రక్షణ శాఖ విడుదల చేసిన మానవ నిర్మితం కాని, భూమి ప్రమేయం లేని, అంతరిక్షంలో ఎగిరే వస్తువులను గురించి కొన్ని ఆసక్తికర విషయాలను బయట పెట్టడం జరిగింది. ప్రపంచ యూఎఫ్ఓ దినం వేదికగా గ్రహాంతరవాసులు లేదా వస్తువుల పట్ల అవగాహన కల్పించడం, వీటికి సంబంధించిన సినిమాలు లేదా టీవీ సీరియల్స్ చూడడం, సైన్స్ ఫిక్షన్ సినిమాలు/డాక్యుమెంటరీలను చూపడం, వాటి గురించి చర్చించడం, పరిశోధనలు కొనసాగించడం లాంటివి ఏర్పాటు చేయవచ్చు. ఇప్పటికీ యూఎఫ్ఓల పట్ల కచ్చితమైన రుజువులు లేనప్పటికీ, అవి ఉన్నాయనే భావనలు మాత్రం ప్రచారంలో ఉన్నాయి. ఏలియన్, ఈటీ, మెన్ ఇన్ బ్లాక్, ది థింగ్ లాంటి సినిమాలను చూస్తే యూఎఫ్ఓల పట్ల కొంత అవగాహన కలుగవచ్చు.


**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## సిగాచీ పరిశ్రమలో కడప నవదంపతుల అదృశ్యం

**కడప, జులై1 (నినాదం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదం నింపింది. ప్రమాద సమయంలో కంపెనీలో పనిచేస్తోన్న కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన నిఖిల్‌రెడ్డి, శ్రీరమ్య ఆచూకీ గల్లంతైంది. నిఖిల్‌రెడ్డి ఇటీవలే ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన నామాల శ్రీరమ్యను ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ ఆషాఢ మాసం తర్వాత పెద్దల సమక్షంలో ఘనంగా వేడుక చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈక్రమంలో సోమవారం సిగాచీ ఔషధ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో దంపతులిద్దరూ దుర్మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాలకు చెందిన వారు శోకసంద్రంలో మునిగిపోయారు.

## నాటక రంగానికి పోణంగి అప్పారావు ఎనలేని సేవలు

**జూలై 2 పోణంగి శ్రీరామ అప్పారావు వర్ధంతి**


పి.యస్.ఆర్. అప్పారావు

తెలుగు నాటక రంగానికి పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలు సాటి రానివి. అంతేకాదు ఉపాధ్యాయునిగా, ఉపన్యాసకునిగా, పరిపాలనా దక్షునిగా, రచయితగా, పరిశోధకునిగా ఆచార్య పోణంగి శ్రీ రామ అప్పారావు చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు జాతికి, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహా మనీషి పోణంగి. పోణంగి శ్రీరామ అప్పారావు (జూలై 21, 1923 – జూలై 2, 2005) నాటకకర్త, అధ్యాపకులు, నాట్యశాస్త్రం అనువాదకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. అప్పారావు 1923, జూలై 21 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు తాలూకా, బందపురంలో జన్మించారు. కొవ్వూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, విజయవాడ శ్రీరాజా రంగయ్యప్పారావు కళాశాలలో, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోను విద్యాభ్యాసం చేశారు. తెలుగు నాటక వికాసం' అనే అంశంపై పరిశోధన చేసి 1961 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరించారు. తెలుగు నాటక రంగాన్ని గురించిన సర్వ సమగ్రమైన గ్రంథమిది. 1967లో ఈ గ్రంథం వెలువడిన నాటినుంచి నాటక రంగానికి ప్రామాణిక గ్రంథంగా విరాజిల్లుతుంది. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. భీమవరం, రాజమండ్రి, కడప, శ్రీకాకుళం, మద్రాసు కళాశాలలో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఉపన్యాసకులుగా, హైదరాబాద్ న్యూ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, పాఠ్య పుస్తకాల ప్రత్యేకాధికారిగా, సాంస్కృతిక శాఖ ప్రత్యేకాధికారిగా, తెలుగు అకాడమీ – అంతర్జాతీయ తెలుగు సంస్థల స్థాపక డైరెక్టర్ గా, ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల ప్రధాన కార్యదర్శిగా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ గా, ఆయా పదవులకే వన్నె తెచ్చారు. రాష్ట్ర సంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకునిగా, తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ (అదే శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంగా మారింది) వ్యవస్థాపక సంచాలకునిగా అప్పారావు ఎనలేని సేవలందించారు. గతంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రప్రథమ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్విరామంగా శ్రమించి, "నభూతో నభవిష్యతి" గా విజయ వంతం చేశారు. ఆనాటి ముఖ్య మంత్రి జలగం వెంగళరావు, విద్యా మంత్రి మండలి వెంకట కృష్ణారావు నేతృత్వంలో తెలుగుజాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా అంతర్జాతీయ తెలుగు మహా సభలకు రూపకల్పన చేసి, తర్వాతి మహా సభలకు మార్గ నిర్దేశనం చేశారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అప్పారావు 1987 లో కలకత్తాలో జరిగిన విశ్వ ఉన్నయన్ సంసద్లో రాష్ట్ర నాట్య సామ్రాట్ బిరుదును, 1990లో హైదరాబాదు యువ కళావాహిని వారిచే నాటక రత్న బిరుదాన్ని, 1992 లో శ్రీకాళహస్తి భరతముని ఆర్ట్స్ అకాడెమీ వారిచే కళారత్న బిరుదాన్ని అందుకున్నారు. భరతముని సంస్కృతంలో వ్రాసిన నాట్య శాస్త్రాన్ని డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు తెలుగు లోకి అనువదించారు. నాట్యంలోని వివిధ అభినయాలపై సవివరంగా ఎన్నో పుస్తకాలు రచించారు. నాట్యంలో శిక్షణ ఇచ్చే గురువులకు, నృత్యం నేర్చుకునే కళాకారులకు అవి ప్రామాణిక పాఠ్య గ్రంధాలుగా గుర్తింపు పొందాయి.

## పేటెంట్ నుండి ప్రపంచ ప్రసారం వరకూ మార్కోని వైజ్ఞానిక యాత్ర

1897 జూలై 2...రేడియో కోసం పేటెంట్ పొందిన దినం

1897లో ఇటలీకి చెందిన యువ శాస్త్రవేత్త గూగ్లీమొ మార్కొని లండన్‌లో రేడియో కోసం పేటెంట్ పొందిన ఘట్టం ప్రపంచ సమాచార చరిత్రలో విప్లవాత్మక మలుపు తీసుకు వచ్చింది. వైర్లు లేకుండా దూర ప్రాంతాలకు సంకేతాలను పంప గల సాంకేతికతను విజయ వంతంగా అభివృద్ధి చేయడంలో మార్కొని సుస్పష్టమైన ముందడుగు వేసాడు. అతని ఆవిష్కరణ ఆధునిక టెలికమ్యూనికేషన్‌కు పునాది వేసింది. మార్కొని 1874లో ఇటలీలో జన్మించి, బాల్యం నుంచే విద్యుత్, మాగ్నెటిజం, తరంగాలపై ఆసక్తి పెంచుకున్నాడు. జర్మన్ శాస్త్రవేత్త హెయిన్‌రిచ్ హెర్ట్జ్ నిర్వహించిన ఎలక్ట్రో మాగ్నెటిక్ తరంగాల ప్రయోగాలపై లోతుగా అధ్యయనం చేసి, 1895లో తన స్వగృహంలో వైర్లను ఉపయోగించకుండా సంకేతాలను ప్రసారం చేసే ప్రయోగాలను ప్రారంభించాడు. ప్రారంభంగా కొన్ని మీటర్ల దూరానికే సంకేతాలను పంపగలిగిన ఈ పరికరాలను మరింత మెరుగుపరిచి, కిలోమీటర్ల దూరాన్ని అధిగమించే స్థాయికి చేర్చాడు. 1897 జూలై 2న బ్రిటిష్ పేటెంట్ కార్యాలయం నుండి అతనికి "వైరులేని టెలిగ్రఫీ వ్యవస్థ"కు పేటెంట్ నంబర్ మంజూరు చేసింది. అదే ఏడాది బ్రిటన్‌లో 'ది వైర్‌లెస్ టెలిగ్రాఫ్ అండ్ సిగ్నల్ కంపెనీ'ను స్థాపించాడు. ఇది తరువాత "మార్కొనీస్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ కంపెనీ"గా మారింది. ఇదే సంస్థ ద్వారా మార్కొని తన పరిశోధనలకు మరింత గతి కల్పించాడు. 1901లో మార్కొని అట్లాంటిక్ మహా సాగరాన్ని దాటి తొలిసారిగా ఇంగ్లండ్ నుంచి కెనడా న్యూఫౌండ్లాండ్ వరకు తారంగిక సంకేతాన్ని విజయవంతంగా పంప గలిగాడు. ఈ ఘనత ఆయనకు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. 1909లో రేడియో కమ్యూనికేషన్ రంగంలో చేసిన విశేష కృషికి గాను ఆయనకు నోబెల్ ఫిజిక్స్ బహుమతి లభించింది. ఈ పురస్కారాన్ని కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్‌తో కలసి పంచుకున్నాడు.



1912లో టైటానిక్ నౌకా ప్రమాద సమయంలో మార్కొని అభివృద్ధి చేసిన తారంగిక పరికరాల ద్వారానే అత్యవసర సమాచారాన్ని ఇతర నౌకలకు, తీర ప్రాంతాలకు పంప గలిగారు. వందలాది ప్రాణాలను రక్షించడంలో ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషిం చింది. ఈ సంఘటన రేడియో ప్రయోజనాలను ప్రపంచానికి పరిచయం చేసింది. రేడియో అభివృద్ధి తరువాతి దశల్లో మరింత వేగంగా జరిగింది. 1920లో అమెరికాలో మొట్టమొదటి వాణిజ్య రేడియో ప్రసారాలు ప్రారంభమయ్యాయి. 1923లో బ్రిటన్‌లో బీబీసీ (%దీదీజ%) ఏర్పాటు అయ్యింది. 1936 నాటికి నాటకాలు, సంగీత ప్రదర్శనలతో రేడియో వినోద వేదికగా మారింది. ప్రపంచ యుద్ధాల సమయంలో రేడియోను రాజకీయ ప్రచారాలకు, మానవ హక్కుల ప్రచారానికి వేదికగా వినియోగించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494**

# పేదలను ఆదుకునేలా 'పేదల సేవలో' కార్యక్రమం


- ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వండతో ప్రజల్లో ఆనందం
- గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదు
- వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని ఎప్పుడూ చూడలేదు
- నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన
- మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**రాజమండ్రి, జులై1 (నినాదం న్యూస్) :** పేదలను ఆదుకు నేలా 'పేదల సేవలో' కార్యక్రమం చేపట్టామని.. ఈ కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా జరగడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకటో తేదీన పింఛన్లు ఇవ్వటం వల్ల ప్రజలు ఆనందంతో ఉన్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పెన్షన్లు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. నెలలోపు డీఎస్సీ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. తూర్పుగోదావరి జిల్లా మలకపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడిరచారు. నూటికి 13 మందికి పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధప్రదేశ్ అని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు. ఏపీని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తామని అన్నారు. గతంలో వ్యవస్థలన్నీ పడకేశాయని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. 'అభివృద్ధి చేస్తాం.. సంపద సృష్టిస్తాం.. ఆదాయం పెంచుతామని' వెల్లడిరచారు. పెరిగిన ఆదాయం పేదలకు పంచి అభివృద్ధికి ఖర్చు పెడతామని చెప్పుకొచ్చారు. తన తల్లి పడిన కష్టం ఏ మహిళకూ ఉండకూడదని ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు చంద్రబాబు. ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పింఛన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు సేవా భావంతో ఉండాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో పేదవారిని చులకనగా చూస్తే సహించనని హెచ్చరించారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కష్టపడుతున్నానని తెలిపారు. మానవత్వంతో దివ్యాంగుల కోసం 12 రెట్లు పింఛన్లు పెంచామన్నారు. రాజకీయ ముసుగు వేసుకొని ప్రజాధనాన్ని దోచుకుంటే సహించనని వార్నింగ్ ఇచ్చారు. ఎన్డీయే కార్యకర్తలు దగ్గరుండి మరీ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ పరిశీలించాలని ఆదేశించారు. 'డ్రగ్స్, గంజాయి విక్రయించే వారి తాట తీస్తా. ఆడబిడ్డపై చేయివేసే వారికి అదే చివరి రోజు. రౌడీయిజాన్ని సహించను' అని తీవ్రంగా హెచ్చరించారు. 'సాధారణ కుటుంబంలో పుట్టి దేవుని కృప వల్ల అంచెలంచెలుగా అభివృద్ధి చెందాం. డాక్టర్ అంబేద్కర్ సాధారణ కుటుంబం నుంచి జన్మించి తరతరాలు గుర్తుండే రాజ్యాంగాన్ని రచించారు. లక్ష బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నాం. రూ.10లక్షల కోట్ల అప్పులు తీర్చాలని' అన్నారు. పోలవరాన్ని వైసీపీ భ్రష్టుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరాన్ని 2027కి పూర్తి చేసే అదృష్టం దేవుడు తనకే ఇచ్చారన్నారు. డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. గోదావరి పుష్కరాలు మూడోసారి తానే చేయబోతున్నానని.. కనీవినీ ఎరగని రీతిలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. పాయకరావుపేట హాస్టల్‌లో సరిగ్గా భోజనం పెట్టని ఉద్యోగులను సస్పెండ్ చేశామన్నారు. వివేకా మృతిపై ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేస్తే గొడ్డలి పోటుగా నిర్ధారించామని అన్నారు. రౌడీషీటర్‌ను పలకరించటానికి జగన్ వెళ్లి రౌడీయిజం చేశారని ఫైర్ అయ్యారు. జగన్ కారు కిందపడి చనిపోతే కుక్కను లాగినట్టు పక్కన లాగి పాడేశారన్నారు. 'నా జీవితంలో నేను ఎక్కడా ఎవర్నీ కొట్టలేదు, నాపై కేసులు లేవు. ప్రజలను కాపాడేందుకు నేరస్తులతో రాజకీయ పోరాటం చేస్తున్నా. నేరస్తులకు ఓటు వేసి గెలిపిస్తారా' అని సీఎం ప్రశ్నించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆగస్టు 15 నాటికి నూరు శాతం సేవలు అందిస్తామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది తలసరి ఆదాయం రూ.30వేలు పెంచామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# 76 వసంతంలోకి వెంకయ్యనాయుడు

**- శుభాకాంలు తెలిపిన చంద్రబాబు**



**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. వెంకయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో సీఎం తెలిపారు.

# బాలికల హాస్టల్‌ను సందర్శించిన మంత్రి అనిత

- హాస్టల్‌లో మెనూ పాటించని వార్డెన్
- అందుకే సస్పెండ్ చూస్తూ ఆదేశించాం: అనిత



**విజయనగరం, జులై1 (నినాదం న్యూస్) :** పాయకరావుపేట బీసీ బాలి కల కాలేజ్ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఊహించని ఘటన ఎదురైంది.. హాస్టల్‌లో బాలికలతో కలిసి భోజనం చేస్తుండగా.. ఆమె తన ప్లేట్ వైపు చూసి.. కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.. దీంతో, విద్యార్థులు అంతా నవ్వారు.. అయితే, ఇక్కడే హోంమంత్రి అనిత భోజనం చేస్తుండా.. ఆమె భోజ నంలో బొద్దింక వచ్చిందనే ప్రచారం జరిగింది.. ఆ వార్తలపై హోం మంత్రి అనిత.. క్లారిటీ ఇచ్చారు. సోమవారం రోజు తాను పాయకరావుపేట బీసీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశానని తెలిపిన అనిత.. విద్యార్థులకు మంచి వసతులు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.. పాయకరావుపేట హాస్టల్ లో మెనూ పాటించలేదు. వార్డెన్ అందుబాటులో లేరు.. హాస్టల్ లో సెక్యూరిటీ కూడా లేరు.. దీంతో, వార్డెన్ ను సస్పెండ్ చేశామని తెలిపారు.. అన్ని హాస్టల్స్ ను తనిఖీలు చేయమని అధికారు లను ఆదేశించామన్నారు.. అయితే, మంచిని కూడా చెడులాగ వైసీపీ వాళ్లు ప్రచారం చేస్తున్నారు.. వైసీపీ అఫిషియల్ ఫేజ్ లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. భోజనంలో చిన్న తల వెంట్రుక కనిపించింది అన్నారు.. మరో వైపు, గత ఐదు సంవత్సరాల్లో ఒక ఎమ్మెల్యే అయినా హాస్టల్స్ కు వెళ్లరా? అని నిలదీశారు మంత్రి అనిత.. శ్రీశైలం ప్రసా దంలో బొద్దింక అని నిన్న ప్రచారం చేశారు. ఈ రోజు భోజ నంలో బొద్దింక అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఏదో రకంగా బురద జల్లాలని చూస్తు న్నారని మండిపడ్డారు.. మేం చిత్తశుద్ధితో ఉన్నాం.. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తు న్నాం.. ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకా రం చుట్టామన్నారు.. అసలు వైసీపీ వాళ్ళకు మానవత్వం ఉందదా? అధికారంలోకి రావాలి.. సీఎం కుర్చీలో కూర్చోవాలనే ఆలోచన తప్ప అని హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు..

# సింగయ్య మృతి కేసులో జగన్‌కు ఊరట

- రెండు వారాలపాటు చర్యలు నిలిపివేత
- హైకోర్టు ఆదేశాలు

**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** సింగయ్య మృతి ఘటనలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. జగన్‌తో పాటు ఇతరులపై నమోద్కెన కేసులో ఏపీ హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది. ఈ కేసులో రెండు వారాల పాటు తదనంతర చర్యలు తీసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ జగన్ దాఖలు చేసిన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. తమ వద్ద ఉన్న వీడియో ఆధారాలు, ఇతర సాక్ష్యాలు కోర్ట్ ముందు ఉంచేందుకు రెండు వారాలు సమయం కావాలని కోర్టును అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. అయితే ఇప్పటికే ఈ కేసును బీఎన్ఎస్ కింద 105 సెక్షన్‌కు మార్చారని పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. అందువల్ల తదనంతర చర్యలు, అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోర్టును జగన్ తరపు న్యాయవాదులు కోరారు. దీంతో రెండు వారాల పాటు తదనంతర చర్యలపై హైకోర్టు స్టే విధించింది. కాగా, ఇటీవల మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వృద్ధుడు మృతిచెందాడు. జగన్ ప్రయాణిస్తున్న కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. తొలుత జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడు చనిపోయాడని వార్తలు వచ్చినప్పటికీ నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే సింగయ్య పడిన వీడియోలు సోషల్ విరీడియాలో వైరల్‌గా మారాయి. ఈ క్రమంలో జగన్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తమపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రెండు వారాలపాటు స్టే విధించింది.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

- మనమే ఐదు సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలి
- బిజెపి అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణలో కేంద్రమంత్రి వర్మ
- పార్టీ కోసం తనవంతుగా కష్టపడి పనిచేశానన్న పురందేశ్వరి



**విజయవాడ, జులై1 (నినాదం న్యూస్) :** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కూటమి నేతలతో సమన్వయం చేస్తూనే.. ఏపీ బీజేపీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మనం ఐదు శాతం సీట్లు తీసుకోవడం కాదని.. మనమే మరో పార్టీకి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. మంగళవారం విజయవాడ బీజేపీ కార్యాలయంలో శ్రీనివాస వర్మ విరీడియాతో మాట్లాడారు. ఏపీ బీజేపీ రథసారథిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌కు శ్రీనివాస వర్మ శుభాకాంక్షలు తెలిపారు. పురంధేశ్వరి ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పార్టీ కోసం ఎంతో పనిచేశారని శ్రీనివాస వర్మ కొనియాడారు. తాను ఎంపీగా, కేంద్రమంత్రిగా పురంధేశ్వరి సహకారంతో ఎదిగానని ఉద్ఘాటించారు. పీవీఎన్ మాధవ్ కూడా నిత్యం పార్టీ కోసం పని చేస్తారని అన్నారు. మాధవ్ తండ్రి చలపతిరావు కూడా పార్టీ కోసం పరితపించే వారని గుర్తుచేసుకున్నారు. అప్పటి నాయకులకు చలపతిరావు సేవల గురించి తెలియదని చెప్పారు. 1980 నుంచి 1986 వరకు బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి వ్యక్తి చలపతిరావే అని గుర్తుచేసుకున్నారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన మాధవ్ కూడా సొంతంగా ఎదిగారని కొనియాడారు. మాధవ్ ఏపీ బీజేపీని బలోపేతం చేస్తారనే నమ్మకం తమకు ఉందని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసేలా పీవీఎన్ మాధవ్ చూడాలని కోరారు. కింది స్థాయి కార్యకర్తలతో మాట్లాడి.. వారి సమస్యలు పరిష్కరించేలా మాధవ్ పని చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సూచించారు. ఇకపోతే రాజకీయాల్లో స్వలాభాపేక్ష ఏ రోజూ తాను చూసుకోలేదని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి చెప్పారు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. తన రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదన్నారు. తనను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని తాను ఆశిస్తున్నానని ఎంపీ పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా మాధవ్ ఎన్నికయ్యారు. బీజేపీ జెండాను మాధవ్‌కు ఇచ్చి.. పార్టీ బాధ్యతలను పురంధేశ్వరి అప్పగించారు. మాధవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో పురంధేశ్వరి మాట్లాడారు. '2013లో బీజేపీలోకి నేను వచ్చాను. బీజేపీలోకి వచ్చిన నాటి నుంచి నాకు పార్టీ గౌరవం ఇస్తోంది. అన్ని విధాలుగా నాకు గౌరవం ఇచ్చిన పార్టీకి కృతజ్ఞతలు. పీవీఎన్ మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట యోధులు. చలపతిరావు నుంచి పట్టుదల, ఎలా ముందుకు వెళ్లాలో నేర్చుకున్నాను. వెంకయ్య నాయుడు నుంచి చనువు, చొరవ నేర్చుకున్నాను. ఏపీ బీజేపీకి జీవితం అంకితం చేసిన నాయకుల నుంచి నేను చాలా నేర్చుకున్నా. నన్ను ప్రోత్సహించిన, ప్రతిఘటించిన కార్యకర్తలు ఇరువురికి నా ధన్యవాదాలు' అని రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి చెప్పారు. కార్యకర్త సహకారం లేకపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలవడం సాధ్యం కాదు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా రెండేళ్లల్లో పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేశా. నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించా. స్వలాభాపేక్ష ఏ రోజూ నేను చూసుకోలేదు. పార్టీకి లాభం చేకూర్చాలనే భావన తప్ప.. నా రెండు సంవత్సరాల ప్రస్థానంలో మరే ఆలోచన లేదు. పీవీఎన్ మాధవ్ కూడా కార్యకర్తలకు అనుగుణంగా వెళతారని నేను ఆశిస్తున్నాను. ప్రభుత్వంలో భాగస్వాములుగా ఒకొక్క మాట ఆచితూచి మాట్లాడాలి' అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సూచించారు. గత రెండేళ్లుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా పురంధేశ్వరి పని చేసిన విషయం తెలిసిందే.

# నటి వాసుకికి పవన్ సాయం

**-2లక్షల ఆర్థిక సాయం అందచేత**



**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మరోమారు పెద్ద మనసు చాటుకున్నారు. 'పాకీజా'గా తెలుగు ప్రేక్షకులకు నవ్వులు పంచిన నటి వాసుకికి ఆర్థిక సాయం అందించారు. సొంతంగా 2లక్షలను అందించారు. ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆమె ప్రస్తుతం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఆమె విడుదల చేసిన వీడియో చూసి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. పాకీజా దీనస్థితి ఆయన దృష్టికి రావడంతో మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి పిలిపించి రూ.2లక్షలు తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వాసుకికి అందజేశారు. తన దుస్థితి తెలిసి ఆర్థికసాయం చేసిన పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞత చెబుతూ, ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల వాసుకి ఓ వీడియోను విడుదల చేశారు. తాను పూట గడవక దీనస్థితిలో ఉన్నట్లు అందులో తెలిపారు. 'నేను హాస్య నటి పాకీజా. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నా నమస్కారాలు. నేను చాలా కష్టాల్లో ఉన్నా. మూడేళ్లుగా షూటింగ్స్ లేక ఇబ్బంది పడుతున్నా. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో నా సొంత ఊరు కారైకుడికి వచ్చేశా. ఏదైనా సాయం చేస్తారేమోనని సీఎంను కలవడానికి నేను రెండుసార్లు విజయవాడ వచ్చా. కానీ, కలవడం చాలా కష్టమైంది. ఆ తర్వాత డిప్యూటీ సీఎంను కలవాలని ప్రయత్నించినా కలవలేకపోయానని పేర్కొంది. తమిళనాడులో నాకు ఆధార్ ఉంది. దీని ఆధారంగా ఏపీలో నెల నెలా పెన్షన్ వచ్చేట్లు ఏదైనా సాయం చేయండి. మీ కాళ్లు పట్టుకుని వేడుకుంటాను. భర్త, పిల్లలు ఎవరూ లేరు. అనాథగా ఉంటున్నా. గతంలో చిరంజీవి గారు, నాగబాబు గారు సాయం చేశారు. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు గారు, పవన్ గారు దయచేసి నన్ను ఆదుకోవాలి. నాకు కనీసం పెన్షన్ అందేలా చేయండి' అని వాసుకి కోరారు. ఆమె మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన తక్షణం రూ.2లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వాసుకి మాట్లాడుతూ.. 'తమిళనాడులో ఎవరూ నన్ను పట్టించుకోలేదు. తమ్ముడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు నా స్థితి గురించి చెప్పగానే రూ.2లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఆయనది గొప్ప మనసు. చిరంజీవి అన్నయ్య, నాగబాబు అన్నయ్య సహా మెగా కుటుంబం చాలాసార్లు నన్ను ఆదుకుంది. వదినమ్మ ఇచ్చిన చీరలు కట్టుకుని బతుకుతున్నా. ఇప్పుడు ఆర్థికసాయం చేసి, 'మేమున్నాం' అన్నారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# మరోమారు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర

- కూటమి అక్రమాలను ఎండగట్టడమే లక్ష్యం
- వైసీపీ యూత్ వింగ్‌తో భేటీలో జగన్ ప్రకటన



**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** మరోమారు రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి అధికార కూటమి ప్రభుత్వాన్ని నిలదీ స్తానని వైకాపా అధినేత జగన్ ప్రకటంచారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అఖండ మెజారిటీతో గెలవడానికి ప్రధాన కారణాల్లో వైఎస్ జగన్ సుదీర్ఘ పాదయాత్ర ఒకటి అని నిస్సందేహంగా చెప్పచ్చు. 3 వేల 648 కిలోవిరీటర్ల మేర 341 రోజులు జరిగిన ఈ పాదయాత్ర ఒక ట్రెండ్ సెట్టర్ అని చెప్పాలి. ఈ పాదయాత్రకు వచ్చిన రెస్పాన్స్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ కానుందని తెలుస్తోంది. 2029 ఎన్నికలకు ముందు మరోసారి పాదయాత్ర చేస్తానని ప్రకటించారు జగన్. మంగళవారం తాడేపల్లిలో వైసీపీ యూత్ వింగ్ తో భేటీ అయినా జగన్ ఈమేరకు సంచలన నిర్ణయం ప్రకటించారు. యూత్ వింగ్ పార్టీలో క్రియాశీలకమైందని.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడంలో యువతది కీలక పాత్ర అని అన్నారు జగన్. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని.. లీడర్లుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు జగన్. వచ్చే ఎన్నికలకు ముందు ఎలాగో తన పాదయాత్ర ఉంటుందని.. అప్పుడు సోషల్ విరీడియా యాక్టివిస్టులు ప్రతి ఒక్కరిని పేరు పేరునా పిలిచి కలుస్తానని అన్నారు జగన్. పార్టీ పెట్టిన కొత్తలో అందరూ కొత్తవాళ్లే అని.. అప్పట్లో పార్టీలో తాను, తన తల్లి మాత్రమే ఉన్నారని, తన విరీద వ్యక్తిగతంగా అభిమానం ఉన్నవాళ్లు పార్టీలోకి వచ్చారని జగన్ అన్నారు. పార్టీ పెట్టడంతోనే తన ప్రస్థానం మొదల్కెందని.. ఎన్ని కష్టాలు వచ్చినా.. విలువలు, విశ్వసనీయతకే పెద్దపీట వేశానని అన్నారు. రాజకీయంగా ఇబ్బందులు వచ్చినా రాజీ పడలేదని.. ఉప ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ తనకు వచ్చిందని అన్నారు. పార్లమెంటులో ప్రతి సభ్యుడూ తనవైపు చూసే పరిస్థితి ఉండేదని.. దాన్ని జీర్ణించుకోలేక తనవిరీద పగబట్టారని అన్నారు జగన్. 18 మంది ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తే వాళ్లందరిచేతా రాజీనామా చేయించానని.. ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించామని అన్నారు. ఆ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కాంగ్రెస్ కలిసి పోటీచేశాయని గుర్తు చేశారు. 2014లో 67 మందితో గెలిచామని.. గెలిచిన 67 మందిలో 23 మందిని చంద్రబాబు లాక్కున్నారని అన్నారు. దేవుడి స్క్రిప్ట్ ప్రకారం 2019 ఎన్నికల్లో వాళ్ళు లాక్కున్న 23 సీట్లకే పరిమితమయ్యారని అన్నారు జగన్. ప్రజలకు అందుబాటులో ఉండడం చాలా ముఖ్యమని.. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ప్రజలకు తోడుగా నిలబడాలని.. మంచి పలకరింపు అన్నది కూడా చాలా ముఖ్యమని.. ఇవి చేయగలిగితే.. లీడర్‌గా ఎదుగుతారని అన్నారు జగన్. మళ్ళీ పాదయాత్ర ఉంటుందని వైఎస్ జగన్ ప్రకటించడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఈసారి వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని.. జగన్ 2.0 లోడిరగ్ అంటూ కామెంట్ చేస్తున్నారు వైసీపీ శ్రేణులు.

# జగన్‌కు వస్తున్నా ఆదరణతో బాబుకు భయం

- వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్

**నెల్లూరు, జులై1 (నినాదం న్యూస్) :** వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి కు వస్తున్న ఆదరణ చూసి ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు భయం పట్టుకుందని వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. చంద్రబాబుపై నెల్లూరులో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సొంత మామపై చెప్పులు వేయించిన వ్యక్తి చంద్రబాబు అని వెన్నుపోటు పొడిచి టిడిపిని లాక్కున్న దుర్మార్గుడు అని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభలను ఎవరైనా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా సింహం రావడం పక్కా అని అన్నారు. సింహపురి సింహాల ముందు చంద్రబాబు కుట్రలు సాగవు అని ఎపి ప్రభుత్వం ఆంక్షలే బాబు పతనానికి సంకేతాలు కాబోతున్నాయని నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి హెచ్చరించారు.

# నకిలీ పట్టాల కేసులో వల్లభనేనికి ఊరట

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు



**విజయవాడ, జులై1 (నినాదం న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు కోర్టులో భారీ ఉపశమనం లభించింది.. ఏలూరు జిల్లాలోని నూజివీడు కోర్టు తాజా వల్లభనేని వంశీకి బెయిల్ ఇచ్చింది.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో బెయిల్ మంజూరు చేసింది నూజివీడు కోర్టు.. అయితే, లక్ష రూపాయలకు సంబంధించి 2 ష్యూరిటీలు, వారానికి 2 సార్లు స్టేషన్ కి రావాలంటూ షరతులు పెట్టింది.. అయితే, ఇప్పటి వరకు 10 కేసుల్లో వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు అయ్యింది.. వంశీకి అన్నీ కేసుల్లో బెయిల్ రావటంతో జ్కెలు నుంచి విడుదల అయ్యే ఛాన్స్ ఉంది.. మరోవైపు, వంశీ బెయిల్ రద్దు చేయాలని సుప్రీంకోర్టులో ఆంధప్రదేశ్ ప్రభు త్వం పిటిషన్ దాఖలు చేసింది.. ప్రభుత్వ పిటిషన్‌పై రేపు విచారణ చేపట్ట నుంది సుప్రీంకోర్టు.. దీంతో, రేపు ఏం జరగబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.. కాగా, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ను హైదరాబాద్ రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైహోం భుజాలో ఫిబ్రవరి 13వ తేదీన అరెస్ట్ చేశారు విజయవాడ పటమట పోలీసులు.. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు.. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీపై కేసు నమోదు చేశారు పోలీసులు.. ఇక, ఆ తర్వాత.. వరుసగా వంశీపై కేసులు నమోదు అవుతూ వచ్చాయి.. తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కున్న వంశీ.. ఎప్పటికప్పుడూ.. బెయిల్ కోసం ప్రయత్నిస్తూ వచ్చినా.. మరోవైపు, కొత్త కేసులతో ఆయన జ్కెలులోనే ఉండాల్సిన పరిస్థితి.. ఇక, కోర్టు అనుమతితో ఆయనకు ఆస్పత్రికి తరలించినా.. ఆ తర్వాత మళ్లీ వంశీని జ్కెలుకు తరలించారు.. అయితే, ఇప్పుడు అన్ని కేసుల్లో బెయిల్ రావడం ఓవైపు.. రేపు సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో.. ఎలాంటి డెవలప్‌మెంట్స్ ఉంటాయి అనేది ఆసక్తికరంగా మారిందనే చెప్పాలి..

## జగన్‌కు జడ్ కేటగిరీ భద్రత ఇవ్వండి

- హైకోర్టులో లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్

**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ భద్రత వ్యవహారంపై హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది .. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటనలో జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించేటట్లు ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ హైకోర్టులో వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్ వేసింది.. ఈ లంచ్ మోషన్ పిటిషన్ ను వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేశారు.. అయితే, ఈ పిటిషన్ పైన హైకోర్టు విచారణ చేపట్టింది.. మరోవైపు, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై రేపు కోర్టుకు సమాచారం ఇస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది.. హైకోర్టుకు తెలియజేశారు..మరోవైపు, నెల్లూరులో వైఎస్ జగన్ హెలికాప్టర్ ల్యాండింగ్ కు అడిగిన చోట కాకుండా వేరే చోట అనుమతి ఇస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు పిటిషనర్.. అయితే, స్థానిక పరిస్థితుల దృష్ట్యా ల్యాండింగ్ ప్రాంతం నిర్ణయిం చినట్టు కోర్టుకు తెలియజేసింది ప్రభుత్వం.. కాగా, వైఎస్ జగన్, పల్నాడు జిల్లా పర్యటన తీవ్ర వివాదాస్పదంగా మారిన విషయం విదితమే.. జగన్ పర్యటనలో ఇద్దరు మృతిచెందడం.. జగన్‌పై కేసులు నమోదు చేయడం.. ఆ తర్వాత ఆయన బు÷లలెట్ ప్రూఫ్ కారును సీజ్ చేయడం జరిగిపోయాయి..

# కరబాబు హెలికాప్టర్ అత్యవసర ల్యాండిగ్

**అమరావతి, జులై1 (నినాదం న్యూస్) :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సీఎం పంపిణీ చేయాల్సి ఉంది. అక్కడకు వెళ్లి గ్రామసభల్లో పాల్గొనడంతో పాటు పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నేడు ఉండవల్లిలోని నివాసం నుంచి తూర్పుగోదావరి జిల్లా కాపవరం వెళ్లి అక్కడి నుంచి నేరుగా మలకపల్లి వెళ్లాల్సి ఉంది. అయితే ఉండవల్లి నుంచి బయలుదేరిన వెంటనే వాతావరణం సరిగా లేకపోవడంతో తిరిగి గన్నవరం విమానాశ్రయంలో హెలికాప్టర్‌ను పైలెట్ ఎమ్జ్గ÷న్సీగా ల్యాండ్ చేశారు. తరువాత గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు రాజమండ్రికి వెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో మలకపల్లికి వెళ్లనున్నారు సీఎం.

# వైఎస్ జగన్‌కు సోమిరెడ్డి వార్నింగ్

**నెల్లూరు, జులై1 (నినాదం న్యూస్) :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరులో సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు జైలులో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శకి రప్పా రప్పా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వస్తున్నారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. జులై 3న పర్యటన సందర్భంగా నెల్లూరులో చీమకు హాని చేసినా వదిలిపెట్టమని సోమిరెడ్డి హెచ్చరించారు. అయితే వైఎస్ జగన్ పర్యటన కోసం 50 వేల మందిని సమీకరించాలంటూ ఆ పార్టీ నేత తలశిల రఘురామ్‌ను గత వారం రోజులుగా నెల్లూరులో మకాం వేశారన్నారు సోమిరెడ్డి. రెంటపాళ్లలో తనను నమ్మి బెట్టింగ్‌లకు పాల్పడిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వైఎస్ జగన్ వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ క్రమంలో 89 కిలోమీటర్ల మేర ర్యాలీ చేసి బీభత్సం సృష్టించారని మండిపడ్డారు. పర్యటనకు 600మందికిపైగా పోలీసులను పెడితే రోప్ పార్టీ లేదన్నారంటూ వైఎస్ జగన్‌పై సోమిరెడ్డి నిప్పులు చెరిగారు.

# గుడ్ లీడర్స్‌గా ఉండాలి.. గ్రూప్ లీడర్‌గా కాదు

**జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తా**

**జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 1 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ అని, కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి గుడ్ లీడర్స్‌గా ఉండాలని, గ్రూప్ లీడర్స్‌గా ఉండకూడదని జిల్లా ఇంచార్జీ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం నిజామాబాద్ పార్లమెంటరీ స్థాయి కాంగ్రెస్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా అంటేనే వ్యవసాయమని, రాష్ట్రంలో అందరి కంటే ముందే వరి నాట్లు నాటుతారని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు.జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 4న ఖర్గే హైదరాబాద్ రానున్నారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలు తప్పకుండా వెళ్ళాలని సూచించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. ఖర్గే మీటింగ్‌కు అందరూ రావాలన్నారు. కార్యకర్తలు, నేతలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సన్న బియ్యంతో పేదలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూంలు ఇస్తామని కెసిఆర్ మోసం చేసారని తెలిపారు. తాము సంవత్సరంలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాళేశ్వరం కూలేశ్వరం అయిందన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ బనక చర్ల విషయంలో వాటర్ బోర్డు కమిషన్ తెలంగాణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఆ తీర్పు ను బి.అర్.ఎస్. విజయం అని చెబుతున్నారన్నారు. సీఎం రేవంత్ సర్కార్ కృషి వల్లే బనక చర్ల ప్రాజెక్టు పై తెలంగాణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని తెలిపారు. రాజ్యాంగాన్ని ఆరెస్సెస్, బీజేపీ నిర్వీర్యం చేసే పనిలో ఉన్నాయని పేర్కొన్నారు. బిజెపి కామన్ సివిల్ కోడ్ ను అమలు చేయాలని చూస్తోందన్నారు. దీనిపై ఖర్గే దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఎమ్ చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో అత్యధికంగా వరి సాగు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు. కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నాడని, కాంగ్రెస్ వరి వేస్తే 500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దక్షిణ భారత దేశంపై బిజెపి వివక్ష చూపుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం పంపిణీ చేయటం లేదని తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేలా పని చేయాలని సూచించారు. గత బి.అర్.ఎస్. ప్రభుత్వం తప్పుడు సర్వేలతో.. వచ్చేది మా ప్రభుత్వం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన పనులు చెప్పడం లో ఫెయిల్ అవుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యం మంచిగా ఉంటే..
# వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు

**వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి**

**జాతీయ వైద్యుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై 01(నినాదం) :** ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చుని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తిచేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు. మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీరామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి, యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దు

**53 కుటుంబాలకు సోలార్ విద్యుత్ దీపాలు పంపిణీ**

**ఇల్లందు డీఎస్పీ చంద్రబాను, సీఐ సురేష్**



**ఆళ్లపల్లి, జూలై 1 (నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఓఎస్డీ నరేందర్ సూచనలతో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను, టేకులపల్లి సిఐ టి.సురేష్ ఆధ్వర్యంలో అళ్లపల్లి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదుళ్ళ, కిచ్చనపల్లి గ్రామాలలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటుచేసి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని, అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారికి భరోసా కల్పించారు. మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా ప్రవేశిస్తే వారికి ఆశ్రయం కల్పించొద్దని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను తెలిపారు. ఇటీవల వరుస ఎదురు కాల్పులు, అరెస్టుల వలన అసాంఘిక శక్తులు తమ రక్షణ కోసం చత్తీస్గడ్ ప్రాంతానికి దగ్గరగా ఉన్న తెలంగాణలోని సరిహద్దు గ్రామాల్లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున గుర్తు తెలియని వ్యక్తులు, మావోయిస్టు సానుభూతిపరులు మీ గ్రామానికి మీ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు కనిపిస్తే స్థానిక పోలీసులకు లేదా 100 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని,అట్టి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికి తగిన నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసాంఘిక వ్యక్తులకు ఆశ్రయం కల్పించకూడదని వారికి దూరంగా ఉండాలని యువత మంచిగా చదువుకొని ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు సంపాదించాలని,క్రీడల్లో రాణించాలని వర్షాకాలంలో కరెంటు సమస్యలు ఏర్పడి పిల్లల చదువులకు ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ముందస్తుగా పోలీసు వారు ఈదుల్ల, కిచ్చనపల్లి గ్రామంలో 53 కుటుంబాలకి సోలార్ విద్యుత్ దీపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్, టీజీఎస్పి స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 1 (నినాదం) :** జూలై 9న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. నగరంలోని కోటగల్లిలో శ్రామిక భవన్ లో మంగళవారం సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్లైన కేజీబీవీ, మోడల్ స్కూల్, అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. కార్మికుల సాధించుకున్న హక్కులను సైతం మోడీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి డి.కిషన్, జిల్లా నాయకులు సాయన్న, కిరణ్, రవికుమార్, గంగాధర్, చరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే లంబాడీల
# సమస్యలు పరిష్కారం



**ఖమ్మం, జూలై 01 (నినాదం) :** రాజ్యాధికారంతోనే లంబాడీల సమస్యలు సమస్తము పరిష్కారం చెందుతాయని, ఆ దిశగా లంబాడీలు ముం దుకు సంఘటితంగా కదలాలని లంబాడి హక్కు ల పోరాటసమితి నంగారా బేరి (ఎల్‌హెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్య క్షురాలు భూక్యా ఉపేంద్ర బాయిలు పిలుపుని చ్చారు. ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భవించి, 28 వసం తాలు పూర్తి చేసుకొని, 29వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జరిగిన సంఘం ఆవిర్భావ సభలో ప్రసంగించారు. భావ సారూప్య పార్టీలు, సంఘాలతో ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. తొలుత రోడ్లు భవనాల అతిథిగృహం సమీపంలో గల పూలే చౌక్ లో పూలే దంపతుల విగ్రహాలతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సేవాలాల్ మహారాజ్, టాను నాయక్, మారోజు వీరన్న చిత్రపటాలకు ఎల్‌హెచ్‌పిఎస్ గౌరవ సలహాదారుడు భూక్య రాంబాబు నాయక్, వీర నారీమణుల శయ సాధన సమితి అడ్వైజర్ బానోతు తారాదేవిలు సంఘం జెండాను ఆవిష్కరించగా భద్రాద్రి కొత్తగూడెం ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్ కేక్‌కట్ చేశారు. అనంతరం ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పాత బస్టాండ్ మీదుగా తిరిగి గెస్ట్ హౌస్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గూగు లోతు రవీందర్ నాయక్ అధ్యక్షుడు జరిగిన సభలో వారు మాట్లాడా రు. బహుజన ఉద్యమ నిర్మాత మారోజు వీరన్న సూచనల మేరకు 1997 జూలై 1న ఆవిర్భవించిన లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి తన 28 ఏళ్ల ప్రస్థానంలో తండాలను గ్రామ పంచాయితీలుగా డిమాండ్ ను సాధించుకుందని తెలిపారు. ఇదే విధమైన స్ఫూర్తితో మరి కొన్ని హక్కుల సాధనకు మాత్రమే పరిమితం కాకుండా సమస్త డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్సీ బీసీ ముస్లిం మైనార్టీలతో కలసి రాజ్యాధికార దిశగా ప్రణాళికబద్ధంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య, లీగల్ సేల్ ధరావత్ వీరన్న, బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు, సంజీవరావు, రవి, కార్మిక నాయకులు సంజీవరావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అఖిల్ లు మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, లంబాడీలు భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని లేనిపక్షంలో అణగారిన వర్గాల అస్తిత్వాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భూక్య జ్యోతిబాయి, బానోతు త్రివేణి, సరోజని, ప్రమీల, లతా, ఝాన్సీ, రేణుక, లలిత, స్పందన, కవిత, శ్రీదేవి, సుభద్ర, నాగేంద్ర నాయక్, దుర్గ భవాని, లక్ష్మి, విజయ, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు నాగేంద్ర నాయక్, కృష్ణానాయక్, మురళి నాయక్, రామునాయక్, రవినాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

**తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి**

**అఖిల పక్ష సమావేశంలో నేతలు**




**ఖమ్మం, జులై 01(నినాదం) :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో అఖిల పక్ష కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల అఖిల పక్ష సమావేశం తోట రామాంజనేయులు –అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. దేశ సంపదను కార్పొరేట్, అదానీ, అంబానీ లాంటి సంపన్నులకు కట్టబెడుతూ పేదలపై భారాలు మోపుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు బడ్జెట్లో ప్రతి యేటా నిధులను తగ్గిస్తూ వస్తుందని తెలిపారు. కేంద్ర విధానాల వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక – విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం తేవాలని, ఉపాధిహామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించాలని, 200 రోజుల పనిదినాలు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరుతూ ఈనెల తొమ్మిదిన నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, పోటు కళావతి, గాదె లక్ష్మి నారాయణ, సీతామహాలక్ష్మి, కళ్యాణం వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లు, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, ఎండివై పాషా, మలిదు నాగేశ్వరరావు, కె. శ్రీనివాస్, మోహన్రావు, పటేల్, నరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ (ప్రతినిధి, జులై 1 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు.రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఈ నెల 9న నిర్వహించబోయే అఖిల పక్ష సార్వత్రిక సమ్మెని జయప్రదం చేయండి

**ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు**



**ఖమ్మం,జులై (నినాదం) :** జూలై 9న నిర్వహించబోయే అఖిల పక్ష సార్వత్రిక సమ్మెని జయప్ర దం చేయండి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు అన్నారు. మంగళవారం ఖమ్మం సంజీవ రెడ్డి భవనంలో సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ గతంలో ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి అనుకున్న దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి హమాలీ, ఆటో మోటార్, ఆశ వర్కర్లు, లారీ డ్రైవర్ అసోసియేషన్ తదితర సంఘాల నాయకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర అధ్యక్షుడు నరేష్ అషవర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు కరుణ, నగర నాయకులు కేంబసార్థి నాగేశ్వరరావు, ఫజల్, సంగయ్య, రవి, ఆటో యూనియన్ నాయకులు బొడ్డు సైదులు, ఉమారావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తుంది

**ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు**



**ఖమ్మం, జులై 01 (నినాదం) :** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూ రు చేస్తుందని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో మధ్య దళారులు లేకుండా అధికారులే నేరుగా వారి వారి నివాసాలకు వెళ్లి అర్హుల జాబితాను తయారు చేయాలని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచిం చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీప్లా నాయక్, బండి నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వెహికల్ నడిపితే కఠిన చర్యలు




**వైరా, జులై 1 (నినాదం) :** రోడ్లపై నడిపే ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరి ఉండాలని లేని పక్షంతో చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్ నెంబర్ ప్లేట్ లేకుండా సరైన ధ్రువపత్రాలు లేకుండానే వాహనాన్ని కొందరు నడుపుతున్నారని. కొంతమంది మత్తులో నెంబర్ ప్లేట్లు తీసేసి అనేక రకాల అగత్యాలకు దొంగ తనాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపడుతున్నం. ప్రతి వాహనానికి కచ్చితంగా నెంబర్ ప్లేటు ఆర్ సి. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి తమ వెంట ఉంచుకోవాలని దానితోపాటు హెల్మెట్ పెట్టుకోవాలి. ప్రతి వాహనానికి సరైన ధ్రువపత్రాలతో తప్పకుండా నెంబర్ ప్లేట్లు ఉంచుకోవాలని లేని పక్షంతో కేసులు కట్టి జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకుంటం. చాలామంది నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఎక్కువ గుర్తించి కేసులు కట్టడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ వాహనం నడిపే ముందు జాగ్రత్తలు తీసుకొని రోడ్లపైన ప్రయాణాలు చేయాలని ప్రతి ఒక్క వాహనదారునికి విజ్ఞప్తి చేస్తున్నా అని పోలీసు వారు సూచిస్తున్నారు.

## భగవంతుడు జన్మనిస్తే పునర్జన్మనిచ్చేది వైద్యుడు

**ప్రాణం కాపాడే పోరాట యోధులను సన్మానించుకోవడం గొప్పవరం**

**మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులకు సన్మానం**





**నిజామాబాద్ ప్రతినిధి, జులై 1 (నినాదం న్యూస్) :** భగవంతుడు జన్మనిస్తే ఆపద, ప్రాణాపా య సమయంలో పునర్జన్మనిచ్చేది వైద్యుడిని మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం పేర్కొంది. వైద్యులు అందిస్తున్న నిస్వార్థ అంకిత భావానికి ప్రతి ప్రాణం కాపాడేందుకు పోరాడే యోధుల ను డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మంగళవా రం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఆవీన్ సనార్ వాస్కులర్ సర్జన్ ను, సీనియర్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ జాజును మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ యజ్ఞ,డి ఎం ఎస్, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకోని డాక్టర్స్ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. భగవంతుడు మనిషికి జన్మనిస్తే ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో నిస్వార్థంగా అంకితభావంగా ప్రతి ప్రాణం కాపాడేందుకు కత్తి చేతులు పట్టుకుని ప్రాణాలు కాపాడేందుకు పోరాటి యోధులు వైద్యులని కొనియాడారు. అది కేవలం ఆపరేషన్ కాదు భగవంతుడు ప్రాణాన్ని కాపాడేందుకు మరో అవకాశం వైద్యులకు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. వైద్యుల త్యాగం కృషి వెలకట్టలేనిదని, మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ తరపున ప్రతి వైద్యునికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, డాక్టర్ యజ్ఞ డిఎంఎస్, సెంటర్ హెడ్ స్వామి, మెడికల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు ద్వారానే సమాజంలో గౌరవం

**పేద విద్యార్థులకు 2 లక్షల విలువగల బ్యాగులు, పుస్తకాలు వితరణ**

**మానవత్వం చాటుకున్న బొడ్డు సత్యనారాయణ**



**ఖమ్మం, జూలై 01 (నినాదం) :** చదువు ద్వారానే సమాజంలో గౌరవం వస్తుందని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని బొడ్డు సత్యనారాయణ అన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం దానవాయి గూడెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిలకు చెందిన 180 మంది విద్యార్థులకు మంగళవారం రెండు లక్షల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, టై, బెల్టులు, పలకల ను అదే గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ పేద విద్యార్థులకు వితరణగా అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బొడ్డు సత్యనారా యణ మాట్లాడుతూ... జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ఉచితంగా 2 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను అందజేసిన బొడ్డు సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో పాటు 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్, డివిజన్ కార్పొరేటర్ లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

# మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ దే



**నర్సంపేట, జులై 1(నినాదం):** దుగ్గొండి మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల ముఖ్య కార్యకర్తల సమా వేశం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది ప్రసంగిం చారు. కెసిఆర్ గారి ఆశీస్సులతో నేను శాసన సభ్యుడిగ ఉన్నప్పుడు తెచ్చిన నిధులతోనే ఈరోజు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవన్నారు. 19 నెలలు గడుస్తున్న గెలిచిన శాసనసభ్యులు ఈ మండల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదన్నారు. రైతూభరోసా,రుణమాఫీ,బోనస్ లో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో కోట్లాది రూపాయల నిధులతో గ్రామాలలో శాశ్వత ప్రాతిపాదికన అభివృద్ధి పనులు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం గ్రామాలకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. నేను తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారో చెప్పాల న్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గ్రామాలలో ప్రజలు నిలదీయాల న్నారు. మహిళలకు ,యువకులకు,విద్యార్థులకు నిరుద్యో గులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు చేసిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ఓట్లు అడగాలన్నారు. పార్టీలో చేరిన నాయకులకు కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో1500 కేసుల పరిష్కారాలు

- మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్



**నల్లగొండ ప్రతినిధి జులై 1 (నినాదం న్యూస్ )** గడచిన రెండున్నర నెలల్లో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు వచ్చిన ఫిర్యాదులను మానవ హక్కుల కమిషన్ వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ 2025 ఏప్రిల్ 17 న చార్జి తీసుకున్నదని, తనతో పాటు, మరో ఇద్దరు సభ్యులు కమిషన్లో ఉన్నారని, రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు ఆన్లైన్ ద్వారా లేదా రాతపూర్వకంగా దరఖాస్తు ఇస్తే వాటిని పరిశీలించి వాటిపై పూర్తి విచారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విచారణ అనంతరం అవసరమైతే ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్కర్స్ కు జీతాలు చెల్లించక పోవడం , వారి హక్కులకు, స్వేచ్ఛకు, సమానత్వానికి ఆటంకం కలిగడం, ఇలాంటివన్నీ మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తాయని ,వీటిపై ఫిర్యాదులు వచ్చినప్పుడు స్పందించడం జరుగుతుంద న్నారు. కమిషన్ ఛార్జ్ తీసుకున్న సమయంలో 11,500 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గడచిన రెండున్నర నెలల కాలంలో 1500 కేసులను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కొన్ని సుమోటో కేసులు సైతం తీసుకోవడం జరుగుతుందని ,అలాగే బాధితుల తరఫున ఇచ్చే దరఖాస్తులను సైతం కమీషన్ స్వీకరిస్తుందన్నారు. ముఖ్యంగా విద్య,వైద్య తదితర సంస్థలను సందర్శించి సరైన విధంగా అమలవుతున్నది ,లేనిది పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరికి మంచి విద్య, వైద్యం, సమానత్వం అందాల్సిన బాధ్యత రాజ్యాంగ ప్రకారం ఉందని ఆయన తెలిపారు.

## నీటి సంపులో పడి
# బాలుడు మృతి



**కోదాడ,(రూరల్), జులై 1 (నినాదం న్యూస్):** కోదాడ రూరల్ పరిధిలో గుడిబండ గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటు చేసుకుంది.. గుడిబండ గ్రామానికి చెందిన శ్రీపాది గోపి, నాగేశ్వరి దంపతులకు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి 20 నెలల బాలుడు మహదేవ్ (లక్కీ) ఉన్నాడు. అయితే తండ్రి కార్పెంటర్ వృత్తినిత్య మిర్యాలగూడెం పనికి వెళ్లాడు. తల్లి నాగేశ్వరి వద్ద నిద్రిస్తున్న బాలుడు మహదేవ్ నిద్రలేచి ఆడుకుంటూ ఇంటి వెనకాల ఉన్న సంపు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. నాగేశ్వరి లేచి చూసేసరికి దగ్గర బాలుడు లేకపోవడంతో కంగారు పడింది. బాలుడిని వెతుకుతున్న క్రమంలో ఇంటి వెనకాల సంపులో పడి ఉన్నాడు. దీంతో తల్లి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని బాలుడిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు

# పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి అందని జీతాలు

- జీతాలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం
- జీతాలు చెల్లించాలి..పీహెచ్‌సీ సిబ్బంది



**కోదాడ(అనంతగిరి),జులై 1(నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న నాలుగో తరగతి యూనియన్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల జీతాలు ఇంకా చెల్లించకపోవడం చాలా దారుణమని ఆ సంఘం సభ్యులు,సువర్ణ, పుష్ప, లు పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ... అనేక ఇబ్బందులకు గురవుతూ ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు రోజువారి కూలీ పనులు మానుకొని వైద్యాధికారులకు ఇబ్బంది లేకుండా ఫుల్ టైం వర్క్ చేస్తున్నామని చెప్పారు. తమకి నెల నెలలు జీతాలు చెల్లించని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు చెల్లింపు విషయంలో మాకు ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతి నెల జీతాలు చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు.

# 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**నర్సంపేట, జులై 1(నినాదం న్యూస్):** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కి మంగళవారం సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆరూర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉన్నటువంటి హక్కులను ఈ నాలుగు లేబర్ కోడ్ వలన కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. అదాని,అంబానికి మేలు జరిగేలా కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుందన్నారు. కార్మికుల పక్షాన అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. ఇది కార్మికులు గ్రహించి ఈ సమ్మెలో భాగస్వామ్యం అయ్యి మన హక్కులను మనం కాపాడుకోవాలన్నారు. పనికి తగ్గ ఫలితం ఇవ్వకుండా పెట్టుబడిదారులు మన కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. దశాబ్దలపాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను,భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచి పెడుతూ మతోన్మాదం కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. కార్మికులు ఇది గమనించి ప్రతి ఒక్కరు సమ్మెలో భాగస్వాములు కావాలని రవికుమార్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, కందికొండ రాజు, నాయకులు ఇప్ప సతీష్, జగన్నాధం కార్తీక్, మోలుగురి రాజు, మున్సిపాలిటీ కార్మికులు యశో ద, హన్మకొండ మరియ, ఉమా,ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## అనంతుల బిక్షమయ్య మృతి బాధాకరం



**చింతపల్లి, జులై 1(నినాదం న్యూస్) :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల బిక్షమయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం గొల్లపల్లి గ్రామంలో బిక్షమయ్య అంతిమ యాత్రలో పాల్గొని మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

# 72 గంటలు కళాశాలల బంద్ విజయవంతం చేయండి



**నర్సంపేట, జులై 1(నినాదం):** నర్సంపేట డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీడీఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ 72 గంటలు కళాశాల బంద్ పిలుపును విజయవంతం చేయాలని పీడీఎస్ యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ తెలిపారు. ఈ మేరకు నర్సంపేటలో గోడ పోస్టర్ మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్షిప్ ఫీజు ఎంబర్స్మెంట్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారన్నారు. డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతికి వెళ్లాలంటే ఇటు ప్రభుత్వ యజమా న్యం, అటు ప్రైవేటు యజమాన్యం విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు మొత్తం కట్టించుకుని ఇస్తున్నార న్నారు. ఫీజు కట్టలేని పేద విద్యార్థు లు ఇబ్బందులకు గురవుతున్నారని రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తి వేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం,అటు కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను ప్రభుత్వ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా పాలన కొనసాగిస్తుందన్నారు. తక్షణ మే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తా మని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని అజయ్ అన్నా రు. ఈ కార్యక్రమంలో పి.డి.స్.యూ డివిజన్ కమిటీ సభ్యులు శ్రీను, అజి త్, రాము, వంశీ, రాజు, కళ్యాణ్, పావని మౌనిక,కళ్యాణి,రాణి,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో జిల్లాకు బంగారు పథకాలు

- కిక్‌బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర స్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బంగారు పతకాలు వరించినట్లు కిక్ బాక్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ తెలిపారు. గత నెల 28, 29న మహబూబ్ నగర్ లో నిర్వహించిన తెలంగాణ కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాకు చెందిన విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. మ్యూజికల్ క్రియేటివ్ ఫామ్ విభాగంలో టి హరిణి బంగారు పతకం, బి మగ్న నిర్వాన వెండి, టి దృతిపర్ణిక, ఎం విధ్వన్, బి లవణ్ కుమార్, బి ఆరాధ్య లు రజిత పతకాలు సాధించారని తెలిపారు. క్రియేటివ్ వెపన్ విభాగంలో పి అవిక వెండి పతకం, టి హరిణి, కె కౌశిక్ మగ్న నిర్వాన రజిత పతకాలు, చిల్డ్రన్, ఎంగెస్ట్ కేటగిరి పాయింట్ ఫైటింగ్ విభాగంలో బి ఆరాధ్య వెండి పతకం, టి హరిణి రజిత పతకం, బి మాగ్న నిర్వాన, కె హరిణి, టి దృతిపర్ణిక లు వెండి పతకాలు, ఎం విధ్వన్ బంగారు , కె కౌశిక్, ఎం విధిష దేవి రజిత పతకాలు, ఎస్ సంజన బంగారు పతకం సాధించారన్నారు. అదేవిధంగా లైట్ కాంటాక్ట్ ఫైటింగ్ విభాగంలో ఎం విధిష దేవి, ఎస్ సంజన, బి లవణ్ కుమార్ లు బంగారు పతకాలు, కె హరిణి రజిత పతకాలు, సీనియర్ మాస్టర్స్ విభాగంలో క్రియేటివ్ ఫామ్, క్రియేటివ్ వెపన్ విభాగాలలో జి అశోక్ వెండి, రజిత పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను తెలంగాణ కిక్ బాక్సింగ్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి మహిపాల్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రి దుస్తుల పంపిణీ



**హుజూర్ నగర్, గరిడేపల్లి జూలై 01(నినాదం న్యూస్ ):** గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులకు 19 వేల విలువగల క్రీడా సామాగ్రి మరియు దుస్తులు నోట్ బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు కందుల పూర్ణి రామ్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరమైన వస్తువులను అందజేయడం చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు తమ సంస్థ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత,సునీత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సునీత,కందుల కోటిరెడ్డి,నాగమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోతే ఎస్బీఐ ఉద్యోగుల నిర్వాకం?



**కోదాడ (మోతే), జూలై 1(నినాదం న్యూస్):** కుటుంబ అవసరాల కోసం, పంట పెట్టుబడుల కోసం రైతులు తమకున్న బంగారమును బ్యాంకులో పెట్టి లోన్ తీసుకొని అవసరాలు తీరిన తదుపరి తిరిగి నగదు చెల్లిస్తుంటారు. లోన్ క్లియర్ కాగానే సదరు బ్యాంక్ సిబ్బంది సైతం ఖాతాదారుడు పెట్టిన బంగారంను తిరిగి ఇచ్చేస్తారు. అయితే ఓ వ్యక్తి తన అవసరాల కోసం బ్యాంకులో బంగారం ను పెట్టి రెండుసార్లు రెన్యువల్ చేసుకొని తదుపరి నగదు చెల్లిస్తే తాను పెట్టిన బంగారానికి బదులు రోల్డ్ గోల్ ను బ్యాంకు సిబ్బంది తిరిగి చేతిలో పెట్టడంతో బాధితుడు అవాక్కయ్యాడు. ఈ ఘటన జిల్లాలోని మోతే మండల కేంద్రంలోని యస్ బి ఐ బ్యాంక్ లో సోమవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జిల్లేపల్లి పరశురాములు తన భార్యకున్న సుమారు రెండు తులాల బంగారంను 2023 మార్చి నెలలో బ్యాంకులో పెట్టినట్టు తెలిపారు. అప్పటి బ్యాంకు మేనేజర్ రమేష్ నాయక్ గోల్ లోనుకు అనుమతించి తూకం వేసి గోల్డ్ ను సరిచూసుకొని సుమారు 18 గ్రాములు ఉన్నట్లు నిర్ధారించారన్నారు. తదుపరి రూ.65 వేల లోను ఇచ్చారన్నారు. అనంతరం రెండుసార్లు రెన్యువల్ కూడా చేసినట్లు తెలిపారు. ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రమేష్ కుమార్ ఈ లోను డబ్బు మొత్తం చెల్లించాలని చెప్పడంతో అసలు, వడ్డీ మొత్తం డబ్బులు కట్టగా.. నా బంగారానికి బదులు రోల్డ్ గోల్డ్ ను ఇస్తున్నట్టు తెలిపారు. అయితే సదరు బ్యాంక్ మేనేజర్ ఇదే నీది గట్టిగా చెబుతున్నాడని బ్యాంకులో బంగారం పెట్టినప్పుడు పూర్తి పరిశీలన చేసే తీసుకున్నందున రెండుసార్లు రెన్యువల్ చేశారని, అదే బంగారం ను నేడు రోల్డ్ గోల్డ్ అంటూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదనతో బాధితుడు బోరున వినిపిస్తున్నాడు. ఇప్పటికైనా బ్యాంకు సిబ్బంది నా బంగారం నాకు ఇవ్వాలని బాధితుడు కోరుతున్నారు.

## ఆపరేషన్ ముస్కాన్-11 విజయవంతం చేయాలి...

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని సంబంధిత శాఖ అధికారులు విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పని ప్రదేశంలో ఉన్న పిల్లలను పోలీసు బృందాలు, వివిధ శాఖల సమన్వయంతో దాడులు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా గతేడాది 24 పిల్లలకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, డీడబ్ల్యూఓ మల్లీశ్వరి, సీడబ్ల్యూసీ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దామోదర్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వినోద, డీసీసీబీ సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 01 ( నినాదం న్యూస్):** గరిడేపల్లి మండల పరిధిలోనీ గారకుంట తండా గ్రామానికి చెందిన గుగులోతు సంధ్య భర్త బాబు 40,000, బానోతు బుల్లి భర్త సైదా 31000, బానోతు జిమ్రి భర్త డాక్య 24000, చెక్కులను హుజూర్నగర్ శాసన సభ్యులు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిది చెక్కులను మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ లబ్ధి దారులకు అందచేశారు. మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయనిది నిరుపేదలకు వరం లాంటిదని ప్రతి ఒక్కరూ సీఎం సహాయనిధిని వినియోగించుకోవాలని వారు కోరారు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్ ప్రత్యేక చొరవతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరయ్యాయని వారు అన్నారు. మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం ముత్యాలు గౌడ్,సురభి సైదులు, గిరిజన నాయకులు బానోతు రమేష్ నాయక్,సుధాకర్ నాయక్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఆత్మీయ సభ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 1 (నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణంలోని అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ పదవి విరమణ ఆత్మీయ సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో త్వరలో అర్చకుల సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. అనంతరం వలివేటి వీరభద్ర శర్మ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా విశ్వనాధునికి సేవలు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మరిపెడలో వనజీవి రామయ్య జయంతి



**డోర్నకల్/మరిపెడ జులై 01 (నినాదం న్యూస్):** మరిపెడ ఉన్నత పాఠశాలలో వనజీవి రామయ్య జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠ శాల ఆవరణలో మామిడి మొక్కలు నాటారు. సమావేశంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు మాట్లాడుతూ వన జీవి రామయ్య జీవితం ఆదర్శనీయమైనదని, మార్గదర్శకమైనదని భావితరాల వారు వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని కోరనైనది. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ మాట్లాడుతూ వనజీవి రామయ్య తన జీవితకాలంలో కోటిపైగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడడానికి తను చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు దోమకొండ శ్రీశైలం మాట్లాడుతూ దరిపల్లి రామయ్య అడుగుజాడల్లో నడుస్తూ రామయ్య ఆశయాలను, లక్ష్యాలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా డాక్టర్స్ డే



**కోదాడ,జులై 1 (నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో మంగళవారం డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంకల్ప హాస్పిటల్ లో సిబ్బంది కేక్ కట్ చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. హాస్పిటల్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ గురునాథ్ వర్మ, వైద్యులకు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ వైద్యులు కనిపించే ప్రత్యక్ష దైవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినా, అత్యవసర పరిస్థితుల్లో రోగులు లేక వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వైద్యులను సంప్రదించాలన్నారు

# సమాజంలో అత్యుత్తమమైన వృత్తి వైద్య వృత్తి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జులై 1 ( నినాదం న్యూస్):** సమాజంలో అత్యంత పవిత్రమైన, కీలకమైన వృత్తి వైద్య వృత్తి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆపద సమయంలో ప్రజలందరికీ ఆపద్బాంధవుడిలా కనిపించే వైద్యులను ప్రజలు ఎంతగానో గౌరవిస్తారని, ఆరోగ్యమే మహా భాగ్యమని మనిషికి ఎంత సంపద ఉన్నా దాన్ని అనుభవించే ఆరోగ్యం లేకపోతే అదంతా వృధా అని, అనారోగ్యంతో బాధపడే వారిని ప్రమాద స్థితి నుంచి కాపాడే శక్తి కేవలం వైద్యునికే ఉందని అన్నారు. డాక్టర్ వృత్తిని ఇతర వృత్తులతో పోల్చుకోలేమని తెలిపారు. జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో ఉత్తమ సేవలందించిన డాక్టర్లను శాలువా జ్ఞాపికలతో సన్మానించారు. డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తిలో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇతర డాక్టర్లు ఉన్నారు.

## బిజెపి బీసీ ద్రోహుల పార్టీ



**మల్హర్ జూలై 1(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తామని ఊరడించి, ఊరించి, చివరికి బీజేపీ బీసీలను మోసం చేసిం దని, 60 శాతం జనాభా ఉన్న బీసీలను కాదని ఒక శాతం ఉన్న అగ్రకుల సామాజిక వర్గానికి పార్టీ అధ్యక్షులుగా బిజెపి కట్టబెట్టి బీసీలను దగా చేసిందని జాతీ య బీసీ సంఘం జిల్లా ఇన్చార్జ్ విజ య గిరి సమ్మయ్య తీవ్రంగా విమర్శిం చారు. మంగళ వారం కొయ్యూరు లో ఆయన విలేక రుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తుంటే బిజెపి మాత్రం అగ్రకులాల జపం చేస్తుందన్నారు. 6 శాతం ఉన్న బీసీలను కాదని, ఒక శాతం ఉన్న బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రామచందర్ రావుకు రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బిజెపి వచ్చే ఎన్నికలలో ఘోర పరాజయం చవి చూడక తప్పదని ఆయన హెచ్చరించారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ

- సహకరించేందుకు ముందుకొస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు




**మేడ్చల్ మల్కాజిగిరి, జులై1 (నినాదం న్యూస్):** సమాజ సేవకులుగా ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కు సహకరించేందుకు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ముందుకొస్తున్నాయి. వారి పిల్లల స్కూల్ ఫీజులో రాయితీ ఇచ్చేందుకు అంగీకరిస్తున్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జేఎఫ్) మల్కాజిగిరి నియోజక వర్గం కమిటీ ఆధ్వర్యంలో మంగళ వారం పలు విద్యా సంస్థల యాజమాన్యాలను కలిసి మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ నుండి ఉన్న ఉత్తర్వులను పరిగణలోకి తీసుకుని ఫీజులో యాభై శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. దీనిపై స్కూళ్ల నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల పిల్లలకు అవకాశం ఉన్నంత మేరకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు మల్లేష్, రాజేందర్, సుధాకర్, సహదేవ్, జాన్, దుర్గాప్రసాద్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# సీఎంతో కలిసి సిగాచి పరిశ్రమను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్

- భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి
- ఇస్నాపూర్లో ప్రభుత్వ ట్రామా కేర్ ఏర్పాటు చేయండి
- అసంఘటితరంగ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని యాజమాన్యాలను కోరిన ఎమ్మెల్యే

**జిన్నారం, జులై 1 (నినాదం న్యూస్):** సిగాచి పరిశ్రమ దుర్ఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని రాబోయే రోజుల్లో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని.. పరిశ్రమలలో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని



పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం సిగాచి పరిశ్రమను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ, పొంగులేటి సుధాకర్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు లతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. దుర్ఘటన జరిగిన పరిశ్రమలోని వివిధ విభాగాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పాశమైలారంలో వేలాది బల్క్ డ్రగ్స్, ఫార్మా, కెమికల్ పరిశ్రమలు తమ ఉత్పత్తులను కొనసాగిస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా పలు పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించకుండా.. శిక్షణ లేని దినసరి కార్మికులతో రియాక్టర్లు, బాయిలర్లు నడిపిస్తున్నారని.. దీని మూలంగా భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. యాజమాన్యాల కక్కుర్తి మూలంగా కార్మికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పని చేయాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటున్నాయని పేర్కొన్నారు. ఈ అంశంలో ప్రభుత్వం. ప్రత్యేక కమిటీని మించి పూర్తిస్థాయిలో తనిఖీలు చేపట్టి. భవిష్యత్తులో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిద్ధం అవుతున్నప్పటికీని.. ఇస్నాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ట్రామా కేర్ ద్వారా ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే సత్వర వైద్యం అందించగలుగుతామని తెలిపారు. అదే విధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన నిరుపేద ప్రజలు పొట్టకూటి కోసం స్థానిక పరిశ్రమలలో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారని.. వారికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడంతో పాటు.. 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందించేలా. యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## జులై 9న కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె

**మేడ్చల్ మల్కాజిగిరి, జులై1(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సెక్టార్ అంగన్వాడి యూనియన్ సమావేశం వినాయకనగర్ జరిగింది. ఈ సమావేశంలో ఈ శోభారాణి యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేస్తున్నది. ఇందులో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ఇవి ఎ అమల్లోకి వస్తే భారత కార్మికవర్గం త్యాగాలతో సాధించుకున్న హక్కులన్నీ హరించబడతాయి. అంగన్వాడీ ఉద్యోగులు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఎ బ్రతకాల్సిన స్థితి వస్తుంది. అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యను నేటికీ కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2025 జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో సిఐటియు అనుబంధ సంఘం అయిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) భాగస్వామ్యం అవుతున్నది. కావున ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలి.ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి: స్వాతంత్రానికి ముందు తర్వాతకాలంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్, సామాజిక భద్రతా కోడ్లుగా రూపొందించారు. ఇందులో కనీస వేతనం నిర్ణయాన్ని ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలకు వదిలేశారు. కనీస వేతనం రోజుకు




రూ.176/-లు నెలకు రూ.4,576/-లుగా నిర్ణయం చేశారు. అట్లాగే 8 గంటల పని దినాన్ని 12 గంటలుగా నిర్ణయించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్, సమ్మె హక్కును నిర్వీర్యం చేశారు. ఇప్పటికే ఉన్న సంఘాల రద్దు కోసం అనేక షరతులు పెట్టారు. ఉమ్మడి బేరసారాల హక్కును తొలగించారు. పని ప్రదేశాల్లో కరపత్రాల పంపిణీ, మీటింగ్లపై ఆంక్షలు విధిస్తున్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించారు. కార్మికులు న్యాయం కోసం ప్రశ్నిస్తే అరెస్ట్ చేసి బిఎన్ఎస్ చట్టం క్రింద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధిస్తున్నారు. వీటితో పాటు ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, ఆపాలి. అంగన్వాడిలో పని చేస్తున్న టీచర్లు, ఆయమ్మలు ను కార్మికులుగా గుర్తించాలి, కానిస్టే వేతనం 26 వేల రూపాయలు పెన్షన్ 10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ అంగన్వాడి యూనియన్ నాయకురాలు భాగ్యరేఖ శ్రీదేవి రాణి తో పాటు టీచర్లు హయములు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, జులై 1 (నినాదం న్యూస్):** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్‌లోని ఇంద్రా నగర్, మంగాపురం, తిరుమలనగర్, వెంకటేశ్వర నగర్ కాలనీలలో కోటి పదిహేను లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ, నిత్యం అందుబాటులో ఉంటానని నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్ కాలనీల నాయకులు దుర్గారెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభు, శేషరాజు, సుదర్శన్, అశోక్ రెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాస్ గౌడ్, కొండయ్య, మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, దాస్, జైపాల్ నాయుడు, ముత్యం వెంకన్న, దేవరకొండ ప్రసాద్, శ్రీను, శ్రీపతి, వీరభద్రరావు, దాస్, చక్రవర్తి, బేతి పాండు, రాఘవులు, సురేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్ ముదిరాజ్, నవీన్ గౌడ్, చారి, బాలయ్య గౌడ్, శివాజీ, రామకృష్ణ, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, అమర్నాథరెడ్డి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంలోని పచ్చదనమే ఆరోగ్యానికి రక్ష

- కాప్రా తహసీల్దార్ సుచరిత



**జవహర్‌నగర్, జులై 1 (నినాదం న్యూస్):** పర్యావరణంలోని పచ్చదనమే ఆరోగ్యానికి రక్ష అని ఆరోగ్యమే మహాభాగ్యం మని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం దేశం తద్వారా ప్రపంచం బాగుంటుందని కాప్రా తాసిల్దార్ సుచరిత పేర్కొన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో గ్రీన్ పీస్ ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ దామరపల్లి నర్సింహారెడ్డిలు కలిసి తాసిల్దార్ సుచరితకు మొక్కను అందించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ పర్యావరణం బాగున్నప్పుడే మానవుడు అన్నిట్లో విజయాలు సాధించగలుగుతాడని పర్యావరణం విషతుల్యం అవడం వల్ల నేడు ఎన్నో అనర్థాలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్) :** జులై 4న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ లు, నియోజకవర్గం ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా మైలారం పద్మ

- నియామకపత్రం అందజేసిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగ అధ్యక్షురాలిగా మైలారం పద్మ నాయీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెను శాలువాతో సత్కరించి సంఘం అభివృద్ధికి, తోటి మహిళల సాధికారత కోసం కృషి చేసి సంఘంలో, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ గారి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ జె.రవీందర్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ, కోటి నాయీ, షాపూర్ నగర్ నరేష్ నాయీ, నరేందర్ నాయీ, సిహెచ్. వెంకటేష్ నాయీ మరియు దుండిగల్ మండలంలోని బోరంపేట నుండి మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయీ, బోరంపేట శ్రీను నాయీ, స్వామి నాయీ, కార్తీక్ నాయీ, పోచంపల్లి సతీష్ నాయీ, మల్లంపేట్ చింటూ నాయీ, శివకుమార్ నాయీ, దత్తాత్రేయ, మురళి నాయీ సహా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి చేయూత సీఎం సహాయనిధి


- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ సిహెచ్. శ్రీనివాసా రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2.5 లక్షల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. మంగళవారం సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి పత్రాలను శ్రీనివాసా రావు కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మ రావు, గోపాల్ యాదవ్, సంజీవ రెడ్డి, అంజాద్, నర్సింగ్ రావు, ఎండీ.షకీల్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే బోనాల పండుగ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, జులై 1(నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శక్తి గణేష్ నగర్ లో వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో గల సింహంవారాహి అమ్మవారిని నవరాత్రులలో భాగంగా దర్శించుకుని కుంకుమార్చనలు పాల్గొన్నారు. అమ్మవారి పరిసర ప్రాంతాల లో పారిశుద్ధ్య నిర్వహణఅంతర్గత రోడ్లను వేయాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ రవళి, ఎస్ ఎస్ ప్రభాకర్ ,ఎలక్ట్రికల్ ఏఈ ప్రవంతి ,జల మండల అధికారి రమేష్ ,స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్



,శ్రీశైలం యాదవ్, నవీన్ ,కొండయ్య ,వెంకటేష్, సంతోష్ రెడ్డి శ్రీధర్ రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషి ప్రాణం వెనుక వైద్యుడి సేవలు

- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్బంగా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై1,(నినాదం న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతీ ప్రాణం వెనుక ఓ వైద్యుని సేవ ఉంటుంది,వారి నిస్వార్థ కృషికి మనం ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. సామాజిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో సేవలందిస్తున్న మా వైద్య సోదరులు, సోదరీమణుల త్యాగం అసామాన్యం. వారి సహానుభూతితో కూడిన నిబద్ధత వల్లే ఆరోగ్య రంగం ప్రజలకు మరింత దగ్గరైంది . అలాగే, కోవిడ్ వంటి విపత్కర కాలంలో వారు చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, అలాంటి సమయంలో వారు ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన తీరు ప్రతి ఒక్కరికి ప్రేరణ. డా. బీసీ రాయ్ జీవితం, వారు చూపిన సేవా మార్గం మనందరికీ ఆదర్శం. అటువంటి ఆచార్యుల వారసులుగా మన వైద్యులు సేవలందించడం గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర మల్కాజిగిరి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులుగా డా. శోభా రాణి, డా. సత్యవతి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, డా. శ్రీదేవి, డా. మల్లేశ్వరి, డా. గీతా, డా. చంద్రకళా, డా. కౌశిక్, డా. వినోద్ , ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకుంటేనే జీవితంలో సార్థకత

- కాప్రా బీఆర్ఎస్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్



**కాప్రా, జులై 1 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో చేయూతనిస్తానని కాప్రా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బైరి నవీన్ గౌడ్ తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకుంటేనే జీవితంలో సార్థకత లభిస్తుందని తెలిపారు. కాప్రా పరిధిలోని సాయిరాం నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పాఠ్యపుస్తకాలను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ఏకాగ్రతతో చదివి అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాప్రా డివిజన్ ఉపాధ్యక్షులు బంక వెంకటేష్, అధికార ప్రతినిధి మరాఠా రవీందర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి శ్రీకారం

- వజ్రేష్ యాదవ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు

**కీసర, జులై 1, (నినాదం న్యూస్):** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న రిక్వెల్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ రోడ్డును వాస్తవంగా మార్చినందుకు కాంగ్రెస్ నాయకులు వజ్రేష్ యాదవ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. దీనిలో భాగంగా వారిని 4 నెలల క్రితం కలవడం జరిగిందని, వారు మా దీర్ఘకాల సమస్యను పరిష్కరించడానికి వేగంగా చర్యలు తీసుకున్నారని తెలియజేశారు. గత 10 సంవత్సరాలుగా, ఎమ్మెల్యే మల్లా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డితో సహా అనేక మంది నాయకులను సంప్రదించాము, కానీ దురదృష్టవశాత్తు, ఎటువంటి పురోగతి లేదు. ప్రజల సమస్యలు తెలుసుకుని సకాలంలో స్పందించి తమ కాలనీ సమస్యను పరిష్కరించినందుకు వజ్రేష్ యాదవ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కాలనీలో చాలా కాలంగా ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను, ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్డు అభివృద్ధి గురించి చర్చించడానికి నాగరం మునిసిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డినీ కలిసి రిక్వెల్‌ఫోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ రోడ్డు ద్వారా చేరుకోగల కింది కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ, సిసి



రోడ్డు పనులలో కొంత భాగాన్ని ఆయన ఇప్పటికే మంజూరు చేసి పూర్తి చేయడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మరిన్ని కాలనీలు శ్రీనివాస నగర్, శ్రీ సాయి కాలనీ, పిసిఆర్ ఎన్క్లేవ్, పిఎంఆర్ ఎన్క్లేవ్, జై భవానీ ఎన్క్లేవ్, చంద్ర ఎన్క్లేవ్ అన్నీ రాయల్ ఫోర్ట్ హోమ్స్ అసోసియేషన్ అధికార పరిధిలోకి వస్తాయి కావున మిగిలిన డ్రైనేజీ, రోడ్డు పనులు త్వరలో పూర్తవుతాయని, హామీ ఇవ్వడంతో రాయల్ ఫోర్ట్ హోమ్స్ అసోసియేషన్ నివాసితులందరి తరపున, కమిటీ సభ్యుల తరపున, కాలనీల అభివృద్ధికి వారి అచంచలమైన మద్దతు, నిబద్ధతకు ముప్పు శ్రీనివాస్, వజ్రసేహ్ యాదవ్‌లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్‌నాయక్

**మహేశ్వరం, జులై 1 (నినాదం న్యూస్):** దశాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోల్డ్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తుందని వాటికి వ్యతిరేకంగా జరిగే జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ కార్మికులను కోరారు లింగాల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ ప్రశాంత్ గారికి మరియు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ంలో డాక్టర్ జయచంద్ర గారికి ఆశ వర్కర్ల యూనియన్ సిఐటి సంఘం ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలి 29 కార్మిక చట్టాలను



పునరుద్ధరించాలని ఆశ వర్కర్ను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆశా వర్కర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని అచ్చంపేట పట్టణంలో జరిగే సభ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు హరిత ఇందిరమ్మ శోభ గీత అలివేల జయలక్ష్మి భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జులై 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే ద్యేయంగా ముందుకెళ్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు,



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** మానవసేవే మాధవసేవ అంటూ ప్రతి ఒకరికి సేవ చేస్తూ, ప్రతిరోజు ఎంతమంది రోగులకు సేవ చేస్తూ ప్రత్యక్ష దేవుల్లాగా భావిస్తు సేవా చేస్తున్న మన వైద్యులకు ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేంసారం తిరుపతి, ఆధ్వర్యంలో ప్రముఖ పిల్లల వైద్యులు డా అజయ్ కుమార్ ను శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కోశాధికారి వోల్లాల శ్రీనివాస్ గౌడ్,కుమార్, సుమన్, కిషన్ రావు, పోలీస్ సత్తన్న, దాసరి అశోక్, సిరి శంకర్, బోయిని అశోక్,పొన్నం రాజు, రాంరెడ్డి, కనుకయ్య వాకర్సు సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం



**జమ్మికుంట, జులై 1 (నినాదం న్యూస్):** తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు. తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఎంఎల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి,మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి,జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## వన మహోత్సవం పై సమీక్ష సమావేశం



**జమ్మికుంట, జులై 1 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండల పరిషత్ కార్యాల యంలో మంగళవారం జమ్మికుంట,వీణవంక, ఇల్లంద కుంట మండలాలకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే వన మహోత్సవం,వెబ్ సైట్ లో వచ్చిన మార్పుల పై సమీక్ష సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీడి కృష్ణ, మూడు మండలాల ఎంపిడిఓ లు భీమేష్, శ్రీధర్, పుల్లయ్య, మూడు మండలలకు చెందిన ఎంపీఓ లు, ఏపీఓ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బహుకరించిన ఉపాధ్యాయుడు



**జమ్మికుంట జులై 1 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి డిపిపి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులందరి దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడే విధంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తాళ్ల తిరుపతి వాటర్ బాటిల్స్ ను పిల్లలకు బహుకరించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ చక్రధర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు శరీరానికి అందవలసిన నీటిని తీసుకోవాలని లేకుంటే రోగాల బారిన పడుతారని సూచిస్తూ, పిల్లలు చిన్నప్పటినుండి బాగా చదువుకుని గొప్పవాళ్ళు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యానికి అనుగుణంగా, పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాళ్ల తిరుపతి, అనిల్ కుమార్,అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించిన వైద్యాధికారులు



**జమ్మికుంట జూలై 1 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు, ఈ సందర్శనలో భాగంగా వసతి గృహంలోని వాటర్ ప్లాంట్ ను, వంటగదిని పరిశీలించి వాటర్ ప్లాంట్ లో వాటర్ లీకేజీ కాకుండా చూసుకోవాలని వంటగది లోకి ఈగలు దోమలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వంటగదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు సలహాలు ప్రిన్సిపాల్ కు ఇవ్వడం జరిగింది,తదనంతరం పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థు లకు చేతులను శుభ్రపరచుకునే విధానం,వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత,కాలానుగుణంగా వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద దోమల ద్వారా సంభవించే వ్యాధులు డెంగ్యూ,మలేరియా, చికెన్ గునియా,మెదడువాపు, నీటి ద్వారా సంభవించే అతిసారం, టైఫాయిడ్,జాండీస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం,వ్యాధుల లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తలను,డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది. బయటి తినుబండారాల జోలికి వెళ్ళవద్దని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు,అలాగే పాఠశాలలోని విద్యార్థులకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ దగ్గు జలుబు వంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడుతున్న 32 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో జ్వరంతో బాధపడుతున్న నలుగురికి రక్త పూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ,డాక్టర్ రాజేష్,డాక్టర్ మహోన్నత పటేల్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్,డి పి హెచ్ ఎన్ విమల ,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీధరచారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు మంజుల,రజిత ఆశా కార్యకర్త రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# ఈటెలకు పదవులు కాదు.. ప్రజలే ముఖ్యం

- జనం గుండెల్లో నుండి పుట్టిన నాయకుడు ఈటెల రాజేందర్
- ఈటెల రాజేంద్ర పై వస్తున్న పుకార్లను నమ్మొద్దు
- జమ్మికుంట మాజీ జెడ్పీటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్





**జమ్మికుంట, జులై 1 (నినాదం న్యూస్):** ఉద్యమమే ఊపిరిగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల పక్షాన పోరాడే గొప్ప మనసున్న నేత మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి బిజెపి నేత డాక్టర్ శ్రీరామ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈటెల రాజేందర్ కు బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి వస్తుందని అందరూ ఊహించారని చివరి క్షణంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి ఈటల రాజేందర్ కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. ఈటలకు పదవులు ముఖ్యం కాదని ప్రజలే ముఖ్యమని ప్రజల గుండెల్లో నుంచి వచ్చిన నాయకుడు ఈటల రాజేందర్ అని శ్యామ్ తెలిపారు. జనం మెచ్చితే నాయకుడు అయ్యాడు జనం ఎన్నుకుంటే నాయకుడు అయ్యా డు అడ్డదారిన దొడ్డిదారిలో ఈటెల రాజేందర్ రాజకీయాల్లోకి రాలేదని జనం ఓట్లు వేస్తే గెలిచి రాజకీయాల్లో స్థిరపడ్డాడని ఆయన అన్నారు. బిజెపి ఒక సిద్ధాంతంతో నడుస్తున్న పార్టీ అని పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం అవశ్యకత ఉంటుందని వారు తెలిపారు. ఈటలకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాకపోతే పార్టీ మారతారని రాజీనామా చేస్తారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను బిజెపి కార్యకర్తలు ఈటెల అభిమానులు నమ్మొద్దని ఆయన ఈ సందర్భంగా సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే మనస్తత్వం ఈటెల రాజేందర్ కు ఉంటుందని కొంతమంది కావాలని ఈటెలపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఈటెల రాజేందర్ ఒక శక్తిగా ఎదిగారని అన్నా అని పిలిస్తే నేను ఉన్నాను అని పలికే గొప్ప మనసున్న నాయకుడు ఈటల రాజేందర్ అని అన్నారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాల్సిందే అని పదవులు రానంత మాత్రాన పార్టీపై బురదజల్లే మనస్తత్వం ఈటలకు లేదు అని ఆయన పేర్కొన్నారు. ఉద్యమమే ఊపిరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అంచలంచలుగా ఎదిగిన ఈటల రాజేందర్ ను విమర్శించే స్తాయి ఎవరికి లేదని జనం మెచ్చిన నేతగా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నేతగా ఈటెల రాజేందర్ ఉన్నారని భవిష్యత్తులో అలాగే ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈటెలపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడంలో ఈటెల రాజేందర్ ముందు వరుసలో ఉంటారని ఆయన తెలిపారు.

## దళిత బంధు గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయండి

**-అడిషనల్ కలెక్టర్‌ని కలిసిన దళితబందు సాధన సమితి సభ్యులు**



**జమ్మికుంట, జూలై 1 (నినాదం న్యూస్):** దళిత బంధు రెండో విడత గ్రౌండింగ్ వేగవంతం చేయాలని దళిత బందు సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ కి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత బందు సాధన సమితి సభ్యులు వినతి పత్రం అందించారు. గత నెల 25 న దళితబందు గ్రౌండింగ్ మొదలుపెట్టారని ఇప్పటివరకు కేవలం ఒక లక్ష రూపాయలు ఉన్న కొంతమందికి మాత్రమే మంజూరు చేస్తున్నారని అయితే 490000 పైన రావాల్సిన వాళ్లకు కూడా గ్రౌండింగ్ వేగవంతం చేసే విదంగా ఎంపీడీఓ లకు మున్సిపల్ కమిషనర్లకు అలాగే మండలాల స్పెషల్ ఆఫసర్లకు ఆదేశాలు జారీ చేయాలనీ అడిషనల్ కలెక్టర్ ని కోరడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చే లోపు పూర్తి స్థాయిలో ప్రతి లబ్ధిదారునికి ఏలాంటి షరతులు లేకుండ నిధులు మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే నియోజకవర్గం కొంతమంది వ్యక్తులు దళితబందు ఆగిపోయింది అని వివిధ సోషల్ మీడియా గ్రూపులో సాధన సమితి పై తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధిదారులను తప్పుద్రోవ పాటించే ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్ అకినపల్లి ఆకాష్ ఉదయ్ కుమార్ సౌజన్య పాల్గొన్నారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**-ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**



**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** రాష్ట్రంలో నిరుపేదల కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పనిచేస్తుందని. నిరుద్యోగుల కోసం. మహిళల హక్కుల కోసం. రైతు సమస్యలపై. విద్యార్థి సమస్యలపై. కార్మిక హక్కులపై. నిరంతరం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రంలో పోరాటం చేస్తుందని. సామాజిక న్యాయం కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఏర్పడిందని ప్రతి ఒక్కరికి రాజ్యాంగ హక్కులు అందించే విధంగా పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. ఈనెల 30 న కరీంనగర్ లో రాష్ట్ర సదస్సును నిర్వహించండం జరుగుతుందిని అన్నారు. కరీంనగరలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సామాజిక న్యాయం కోసం నిరుపేద ప్రజల కోసం పనిచేసే పార్టీకి అందరూ మద్దతు ఇవ్వాలని సదస్సును విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు. శ్రేయోభి లాషులకు. పార్టీ అనుబంధ మహిళ సంఘాలు. కార్మిక సంఘాలకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు కాసిపాక అజేయ్,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం.జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు చంటి శ్రీనివాస్,అడ్వకేట్ సుద్దాల సురేష్.సుంకే గంగయ్య. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో రీచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** అపోలో రీచ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో రావు స్కూల్స్ విద్యార్థులు పాల్గొని అపోలో రీచ్ హాస్పిటల్స్ యొక్క వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ వేడుకలలో రావుస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు ఆరోగ్యంపై తమ యొక్క సందేహాలను డాక్టర్లచే నివృత్తి చేసుకోవడం జరిగింది. ఈ వేడుకలలో అపోలో రీచ్ హాస్పిటల్స్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, రావు స్కూల్ ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## ఘనంగా పారమిత విద్యాసంస్థలలో డాక్టర్స్ డే వేడుకలు




**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్, మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే డాక్టర్ల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డా శ్రీలత చే విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వైద్యులను ప్రశంసించి, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వీకులు వైద్యో నారాయణో హరి అన్నారని అనగా వైద్యులు దేవునితో సమానమని , వారి సేవలు అనన్య మైనవని,రోగి లో ఆత్మవిశ్వాసాన్ని నింపి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని అన్నారు. పారమిత పాఠశాలల అధినేత వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, రమణ, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానో పాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల గుడుంబా పట్టివేత.

**ఆసిఫాబాద్, జూలై 1(నినాదం న్యూస్):** కెరమెరి మండలంలోని అనార్ పల్లి ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న 10 లీటర్ల గుడుంబాను కెరమెరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సోములగూడకు చెందిన రాథోడ్ అర్జున్ ద్విచక్రవాహనం పై అక్రమంగా 10 లీటర్ల గుడుంబా తరలిస్తూ పట్టుబడ్డారు. గుడుంబాతోపాటు ద్విచక్రవాహనం ను స్వాధీనం చేసుకుని. అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## కనిపించే దైవాలు డాక్టర్లు



**జమ్మికుంట, జూలై 1 (నినాదం న్యూస్) :** అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మను ఇస్తారని కనిపించే దైవాలు డాక్టర్లు అని వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు స్వామి శెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో 45 ఏళ్లుగా వైద్య వృత్తిని నిర్వహిస్తూ ఎంతోమందికి సేవలందించిన ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ సత్యం సావిత్రి లను వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల డాక్టర్ గా పేరుపొందిన డాక్టర్ సత్యం సావిత్రి దంపతులు ఎంతోమందికి పునర్జన్మను ప్రసాదించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపారని వారు ఈ సందర్భంగా కొనియాడారు. వృత్తినే దైవంగా భావించి పేదలకు సేవ చేయడం ఆ దంపతులకు మొదటి నుంచి అలవాటు అని ఇప్పటివరకు కూడా వారికి తోచినంతలో వైద్య సహాయం చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని వారిని ఈ డాక్టర్స్ డే సందర్భంగా సత్కరించి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. కనిపించని దేవుడి కోసం ఎన్నో పూజలు చేస్తామని కనిపించే దైవాలైనా డాక్టర్లను గౌరవించాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ముందే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పెండింగులో ఉన్న బిల్లులు అన్నింటిని మంజూరు చేయాలని డిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మానకొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మానకొండూరు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు,టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న జిల్లా విద్యాధికారులు, ఉపవిద్యా ధికారులు ,మండల విద్యాధికారుల పోస్టులతో పాటు ఉపాధ్యాయుల పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్,బిఇడి కళాశాలలో లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఆర్. శంకర్ మాట్లాడుతూ, డిఏలు ,పిఆర్సీ సుధీర్ఘ కాలం పెండింగ్ లో పెట్టడం సరికాదని ,ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెరుగుతున్న జీవన వ్యయాలకనుగుణంగా ఎప్పటికప్పుడు డిఏలు,వేతన సవరణ ఏలాంటి జాప్యం లేకుండా ఇవ్వాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమములో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు నాగుల భుజన్ చందర్, ప్రధాన కార్యదర్శి ఎం. మహేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్ ఎ%శీ%. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్‌లో ఘనంగా వైద్యుల దినోత్సవం

- హైదరాబాద్ కు తీసిపోకుండా అత్యాధునిక వసతులతో రెనే హాస్పిటల్ ను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం
- సూడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని స్థానిక రెనే హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరైనారు. మొదట జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ లాంటి పట్టణంలో హైదరాబాద్ కు ఏ మాత్రం తీసిపోకుండా అత్యాధునిక వసతులతో రెనే హాస్పిటల్ ను స్థాపించి విజయవంతంగా నిర్వహించడం అనేది ప్రో.డా.బంగారి స్వామి డా. బంగారి రజనీ ప్రియదర్శిని నిబద్ధతకు నిదర్శనం అని, సుమారు 400 మంది ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తున్నారని, కోవిడ్ సమయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వైద్యుల గొప్పతనాన్ని ఈ సమయంలో అందరూ గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత అని అన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పట్టణం వైద్య రంగానికి తలమానికంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైద్యులను సత్కరించి, జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రో. డా.బంగారి స్వామి మాటా ్లడుతూ, రాబోయే రోజుల్లో రెనే హాస్పిటల్ లో పేషెంట్ లకు అవసరమైన ఎటువంటి అత్యాధునిక సదుపాయాలు కల్పించడం లో ముందు ఉంటామని ఈ మధ్యనే క్యాన్సర్ పేషంట్స్ గురించి పెట్ సిటి స్కాన్ కూడా ప్రారంభించామని అన్నారు. రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్ డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ, వైద్యులు రోగులకు సేవతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.మునిష్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, డా.రవి కుమార్, డా.నిఖిల్ లక్ష్మణ్, డా.కృష్ణా రెడ్డి, డా.సంతోష్, డా.సునీల్ రెడ్డి, డా.ఫర్హానాజ్, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4న ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి

- పిసిసి సమన్వయ కర్త మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, రాజ్, పిసిసి సమన్వయకర్త, ఆడం రాజ్ దేకపతి




**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సమన్వ యకర్తలుగా టిపిసిసి నూతనంగా నియమించిన పిసిసి ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్ , ఆడం రాజ్ దేకపతి కరీంనగర్ కు మొదటిసారి విచ్చేయ డం జరిగింది. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మానకొం డూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వం పల్లి సత్యనారాయణ తో పాటు, సూడా చైర్మన్ కోమిటీ రెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి సమన్వయకర్తలు పాల్గొనడం జరిగింది. మొదట కవ్వంపల్లి సత్యనా రాయణ మాట్లాడుతూ, జూలై 4వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని , రాజ్యాంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం పేరుతో ఈ సభ జరుగుతుందని ఇట్టి బహిరంగ సభను జిల్లా లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు తప్పక హాజరుకావాలని కోరారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడారు.

## భోజనం చేశాక 2 యాలకులను తింటే

# ఎన్నో లాభాలు

**యాలకులను మనం ఎంతో పూర్వ కాలం నుంచే మన వంటి ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. మసాలా వంటకాలు చేస్తే కచ్చితంగా యాలకులను వాడుతారు. ముఖ్యంగా నాన్ వెజ్ వంటల్లో అయితే యాలకులు కచ్చితంగా ఉండాల్సిందే. యాలకులను వేస్తే కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. యాలకులను కేవలం మసాలా వంటకాలు మాత్రమే కాకుండా స్వీట్ల తయారీలో కూడా ఉపయోగిస్తుంటారు. యాలకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.**



మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలతోపాటు అనేక ఔషధ గుణాలు కూడా యాలకుల్లో ఉంటాయని, యాలకులను రోజూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చని వారు అంటున్నారు. యాలకులను భోజనం చేసిన తరువాత నోట్లో వేసుకుని నమిలి మింగాలి. భోజనం చేశాక ఒక యాలక్కాయను నమిలి తింటే అనేక లాభాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

**జీర్ణ సమస్యలకు..**

యాలకుల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అంటే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుందని అర్థం. యాలకులను తినడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ క్రియను మెరుగు పరుస్తాయి. యాలకులను తింటుంటే అజీర్తి, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, పొట్టలో అసౌకర్యం, వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే వీటి ద్వారా వచ్చే నోటి దుర్వాసన కూడా తగ్గిపోతుంది. చాలా మంది భోజనం చేసిన తరువాత నోరు దుర్వాసనగా ఉంటుంది. అలాంటి వారు యాలకులను నములుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గిపోతుంది.

**గుండె ఆరోగ్యానికి..**

యాలకుల్లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బీపీని నియంత్రించడంలో యాలకులు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రోజూ యాలకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం ఉంటాయి. అందువల్ల వీటిని రోజూ తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**నోటి ఆరోగ్యానికి..**

యాలకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను నమిలి తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గిపోతుంది. దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. యాలకుల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. యాలకులను తినడం వల్ల క్యాన్సర్ కణాలు నిర్మూలించబడతాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. షుగర్ ఉన్నవారికి సైతం యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే సమ్మేళనాల వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ సమస్య తగ్గుతుంది. ఇలా యాలకులను ఆహారం అనంతరం తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ అల్లం రసాన్ని తాగండి

# ఆరోగ్యంగా ఉండండి



అవని

అల్లాన్ని మనం ఎంతో పురాతన కాలం నుంచే వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నాం. దీన్ని పలు రకాల కూరల్లో వేస్తుంటారు. ముఖ్యంగా మసాలా వంటకాలు చేసినప్పుడు అల్లం తప్పనిసరిగా వేస్తారు. దీంతో వంటకాలకు రుచి, వాసన వస్తాయి. అయితే ఆయుర్వేద ప్రకారం అల్లంకు ఎంతగానో ప్రాముఖ్యతను కల్పించారు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పలు రకాల ఔషధాల తయారీకి కూడా అల్లాన్ని ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలోనే రోజూ ఉదయం పరగడుపునే 1 టీస్పూన్ అల్లం రసం సేవించాలని వారు సూచిస్తున్నారు. అల్లం రసం తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. అల్లంలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

అల్లం రసం తాగడం వల్ల జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అల్లంలో జింజరాల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఆహారం సులభంగా కదిలేలా చేస్తాయి. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, గ్యాస్, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వికారంగా ఉన్నవారు, వాంతికి వచ్చినట్లు అనిపించే వారు అల్లం రసం సేవించడం వల్ల ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ సమస్యలు వెంటనే తగ్గిపోతాయి. అల్లంలో థర్మోజెనిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే శరీర ఉష్ణోగ్రత కాస్త పెరుగుతుంది. చల్లని వాతావరణంలో ఇది మేలు చేస్తుంది. పైగా మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**వాపులు, నొప్పులకు..**


అల్లం రసాన్ని పరగడుపునే సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే వ్యాయామం చేసిన తరువాత వచ్చే నొప్పులు, స్త్రీలకు రుతు సమయంలో కలిగే నొప్పులు సైతం అల్లం రసం సేవించడం వల్ల తగ్గిపోతాయి. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, రోగాలకు శరీరం వ్యతిరేకంగా పోరాడుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగాల బారి నుంచి సురక్షితంగా ఉంటారు.

**డయాబెటిస్, హైబీపీకి చెక్..**

అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం రసం సేవించడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారు రోజూ పరగడుపునే అల్లం రసం తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. అల్లం రసం తాగడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి కూడా అల్లం రసం ఔషధంలా పనిచేస్తుంది. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని అంతర్గత వాపులు తగ్గిపోతాయి. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట రావు. ఇలా రోజూ పరగడుపునే అల్లం రసం సేవిస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# చల్లని వాతావరణంలో ఈ ఆహారాలను తినండి..!

చలికాలంలోనే కాదు వర్షాకాలంలో కూడా వాతావరణం చల్లగా ఉంటుంది. మేఘావృతమై ఉన్నా లేదా వర్షాలు పడుతున్నా కూడా వాతావరణం చల్లగా ఉండి మనస్సుకు ఆహ్లాదం కలుగుతుంది. అయితే ఎక్కువ సేపు వాతావరణం చల్లగా ఉంటే మనం తట్టుకోలేము. పైగా చల్లని వాతావరణం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. అందువల్ల ఈ సీజన్‌లో మనం తినే ఆహారం మన శరీర వేడిని పెంచేది అయి ఉండాలి. అలాగే రోగ నిరోధక శక్తిని సైతం పెంచేదిగా ఉండాలి. అలాంటి ఆహారాలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చల్లని వాతావరణంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు మనం కొన్ని రకాల ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. వీటిని తీసుకుంటే పలు ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు. శరీరానికి పోషకాలు, శక్తి లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇక ఈ సీజన్‌లో తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



**మిల్లెట్స్..**

వర్షాకాలంలో మిల్లెట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి శరీరంలో వెచ్చదనాన్ని పెంచుతాయి. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికెలు, సామలు, కొర్రలు, ఊదలు తదితర చిరు ధాన్యాలను ఏదో ఒక విధంగా తింటే శరీరంలో వేడి పెరుగుతుంది. పైగా ఈ ధాన్యాలను తినడం వల్ల ఫైబర్, మెగ్నీషియం, ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవన్నీ మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ చిరు ధాన్యాలను మనం రోటీ, కిచిడీ, సూప్‌ల రూపంలో తీసుకోవచ్చు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా వేడి వేడి ఓట్ మీల్‌ను తింటే ఎంతగానో ప్రయోజనం లభిస్తుంది. ఇది ఫైబర్, జింక్ వంటి పోషకాలను సైతం అందించి ఇమ్యూనిటీ పెరిగేలా చేస్తుంది. బ్రౌన్ రైస్‌ను కూడా తినవచ్చు. ఇందులో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్ శరీరానికి వెచ్చదనం అందిస్తాయి. కినోవా, బార్లీ, బక్‌వీట్ వంటి తృణ ధాన్యాలను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది.

**గింజలు, విత్తనాలు..**

చిలగడదుంపలు, ఆలుగడ్డలు, క్యారెట్లు, ముల్లంగి, బీట్‌రూట్ వంటి కూరగాయలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. వీటిల్లో సంక్లిష్టమైన పిండి పదార్థాలు, ఫైబర్, బీటా కెరోటిన్ ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ కూడా లభిస్తాయి. దీంతో పోషకాహార లోపం పోతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. అలాగే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నెయ్యి ఈ జాబితాకు చెందుతుంది. శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. రోజూ ఆహారంలో ఒక టీస్పూన్ నెయ్యిని తింటుంటే ఫలితం ఉంటుంది. అలాగే బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు, పిస్తా, నువ్వులు, పల్లీలు, పొద్దు తిరుగుడు విత్తనాలను తింటుండాలి. ఇవన్నీ ఎన్నో పోషకాలను అందించడంతోపాటు శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు సహాయం చేస్తాయి.

**ప్రోటీన్లు..**


ప్రోటీన్లు అధికగా ఉండే ఆహారాలను తింటుండాలి. కోడిగుడ్లు, చేపలు, చికెన్, మటన్, పప్పు దినుసులు, చీజ్ వంటి ఆహారాలను తింటే పోషకాలు లభిస్తాయి. ప్రోటీన్లు లభించి శరీరానికి శక్తి అందుతుంది. శరీరం వెచ్చగా ఉంటుంది. అయితే ఈ ఆహారాలను స్వల్ప మోతాదులో తినాలి. లేదంటే వేడి చేసే ప్రమాదం ఉంటుంది. ఇవే కాకుండా భోజనం చేసే ముందు అల్లం రసం సేవిస్తుండాలి. దాల్చిన చెక్క కూడా మేలు చేస్తుంది. పసుపు, మిరియాలు, లవంగాలు, యాలకులు, కారం, వెల్లుల్లి, మెంతులు, జీలకర్ర, వాము వంటి ఆహారాలను ఈ సీజన్‌లో తింటుండాలి. ఇవన్నీ మన శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పైగా శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. ఇవన్నీ మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.

నినాదం మార్కెట్

NINADAM MARKET

# రైల్వే ప్రయాణికులకు ఇక పండుగే..

ప్రయాణీకులకు తమ సేవలను మరింత సౌలభ్యంగా అందించేందుకు రైల్వేశాఖ సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే RAIL ONE యాప్. రైలుకు సంబంధించిన అన్ని ఫీచర్లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మరి ఆ యాప్ ఏంటి.? ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందామా.. ఇకపై రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఒక యాప్, రైలులో భోజనం కోసం మరో యాప్, రైలు రన్నింగ్ స్టేటస్ లేదా స్టేటస్ తెలుసుకోవడానికి ఇంకో యాప్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ రైల్వే శాఖ సరికొత్త యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దాని పేరు 'రైల్ వన్ కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఈ యాప్‌ను ప్రారంభించారు. యాప్‌ను ఆండ్రాయిన్ ఫోన్ వినియోగదారులు నుంచి, ఐఫోన్ వినియోగదారులు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. రైల్వేకు సంబంధించిన అన్ని సేవలను ఇందులో సమ్మిళితం చేసినందున ఇది రైల్వే సూపర్ యాప్ అని రైల్వే మంత్రి అభివర్ణించారు. ఇది భారతీయ రైల్వే అందించే అన్ని డిజిటల్ సేవలను ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తుంది. ఇందులో టికెట్ బుకింగ్, రైలు స్థితి, ప్లాట్‌ఫామ్ టికెట్, ఫుడ్ ఆర్డర్‌తో పాటు ఫిర్యాదులను దాఖలు చేయడం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇన్నాళ్లుగా ఒక్కో సేవ కోసం ఒక్కో యాప్ ఉపయోగించాల్సిన పరిస్థితిని ఈ యాప్ తొలగిస్తుంది. ప్రయాణికుడి విలువైన సమయాన్ని, ప్రయాసను ఆదా చేయడం ద్వారా ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది. యాప్‌ను సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. దీన్ని సర్వర్‌తో అనుసంధించారు. తద్వారా రైల్వే టికెట్ బుకింగ్‌తో పాటు అందించే ఇతర సేవలన్నీ పొందవచ్చు. బ్యాంకింగ్ సేవలు, ఈ-కామర్స్ సేవలను అందించే యాప్‌ల మాదిరిగా ఈ యాప్ సురక్షిత లాగిన్ కోసం వెసులుబాటును అందిస్తుంది. తద్వారా వినియోగదారుల సమాచారాన్ని సురక్షితంగా ఉంచుతుంది. రూపొందించిన యాప్ అందుబాటులో ఉండగా.. ఈ కొత్త యాప్ ఎలా పనిచేస్తుందన్న సందేహాలు కలగవచ్చు. రైల్‌వన్ యాప్ యాప్‌ను పూర్తిగా భర్తీ చేయదు. యాప్ ఇప్పటికీ ఉంటుంది. కానీ స్వరైల్ రాకతో, ప్రయాణీకులకు మెరుగైన ఎంపిక లభిస్తుంది. స్వరైల్ అనేది యాప్ సేవలతో పాటు ఇతర




రైల్వే సేవలను కలిపే సూపర్-యాప్. ఈ యాప్ ద్వారా రైల్వే టిక్కెట్లను బుక్ చేసుకోవడంతో పాటు రైల్వే సేవల్లో లోపాలు, సమస్యలపై ప్రజలు తమ ఫిర్యాదులను కూడా నమోదు చేసుకోగలరు. అలాగే మెసేజింగ్, సోషల్ మీడియా, ఈ-కామర్స్, చెల్లింపులు, ఇతర సేవలు సూపర్ యాప్‌లో లభ్యమవుతాయి. తద్వారా ఇది పూర్తి రైల్వే డిజిటల్ పర్యావరణ వ్యవస్థగా మారనుంది. ఈ సూపర్ యాప్ డెవలపర్‌లకు, రైల్వేతో అనుసంధానమై వ్యాపారాలు చేసేవారికి కొత్త ఆదాయ అవకాశాలను సృష్టించనుంది. తద్వారా సేవలను పెద్ద సంఖ్యలో వినియోగదారులకు అందుబాటులో ఉంచవచ్చు.

## మీరు క్రెడిట్ కార్డుతో బంగారం

# కొనడం లాభమా? నష్టమా?

కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులను ఉపయోగించడంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. 2013 నుండి ఆర్థిక సంస్థలు, బ్యాంకుల నుండి బంగారం కొనుగోలు చేయడానికి సౌకర్యం కల్పించారు. దేశంలోని బంగారు నిల్వలను రక్షించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. దీని కింద బ్యాంకు.. ఆధునిక కాలంలో డబ్బుకు సురక్షితమైన పెట్టుబడి బంగారం. మీరు కూడా మీ డబ్బును సరైన స్థలంలో పెట్టుబడి పెడుతుండవచ్చు. కానీ చాలా మంది క్రెడిట్ కార్డులతో బంగారం కొంటున్నారు. అందుకే క్రెడిట్ కార్డులతో బంగారం కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు, అప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. బంగారం కొనుగోలు కోసం మొదట్లో బులియన్ మార్కెట్లో నగదు మాత్రమే కనిపించేది. కానీ కాలం మారడంతో ఇప్పుడు మీరు క్రెడిట్ కార్డుతో కూడా కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డుతో కొనడం సులభం అయింది. ప్రణీత్ జైన్ ఒక మింట్ నివేదికలో మాట్లాడుతూ, సకాలంలో చెల్లింపులు చేసే క్రమశిక్షణ కలిగిన వ్యక్తులకు పవర్ క్రెడిట్ కార్డులు ఉపయోగపడతాయని




అన్నారు. మీరు చెల్లించకపోతే 36-42 వార్షిక వడ్డీ, ఆలస్య చెల్లింపు రుసుములు, ఇతర ఛార్జీలు చెల్లించడానికి సిద్ధంగా ఉండండి. రివార్డ్ పాయింట్లను సేకరించండి. క్రెడిట్ కార్డులు ఆకర్షణీయమైన ఎంపిక. కానీ సకాలంలో చెల్లించకపోవడం వల్ల భారీ పెనాల్టీ పడవచ్చు. అందుకే క్రెడిట్ కార్డులతో పెట్టుబడి పెట్టడం ద్వారా డబ్బు ఆదా చేసుకోండి. క్రెడిట్ కార్డులతో బంగారం కొనడం వల్ల కలిగే లాభాలు, నష్టాలను కూడా అర్థం చేసుకోండి.

**క్రెడిట్ కార్డుతో బంగారం కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు:**

క్రెడిట్ కార్డులతో బంగారం కొనుగోలుపై రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్ వంటి అనేక ఆకర్షణీయమైన ప్రయోజనాలు ఉన్నాయి. జోయా, తనిష్క్, రిలయన్స్ జ్యువెల్స్ వంటి ప్రసిద్ధ బ్రాండ్లు క్రెడిట్ కార్డులపై 5 వరకు క్యాష్‌బ్యాక్ లేదా రివార్డ్ పాయింట్లను అందిస్తాయి. ఉదాహరణకు టైటాన్ క్రెడిట్ కార్డ్ తనిష్క్‌పై 3 వరకు క్యాష్‌బ్యాక్, వాల్యూ బ్యాంక్, ఇతర ఎంపిక చేసిన ఆభరణాల బ్రాండ్‌లపై 5 వరకు క్యాష్‌బ్యాక్‌ను అందిస్తుంది. అదనంగా వార్డ్ చార్టర్డ్ అల్టిమేట్ క్రెడిట్ కార్డ్, రెగాలియా గోల్డ్ క్రెడిట్ కార్డ్ జెమ్ కార్డులపై బంగారం లేదా నిర్వహణపై రివార్డ్ పాయింట్లను అందిస్తాయి. వీటిని భవిష్యత్తులో డిస్కౌంట్లు లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు.

**క్రెడిట్ కార్డుతో బంగారం కొనడం వల్ల కలిగే నష్టాలు:**

క్రెడిట్ కార్డ్‌తో బంగారం కొనడంలో అతిపెద్ద ప్రతికూలత ప్రాసెసింగ్ ఫీజులు. దీనిని స్వైప్ ఫీజులు అని కూడా పిలుస్తారు. ప్రతి లావాదేవీకి 3.5% లేదా అంతకంటే ఎక్కువ వసూలు చేస్తారు. రూపాయి విలువ పెరగక ముందే అదనపు రుసుముల కారణంగా ఆర్థిక భారం, పెరుగుదల ఉండవచ్చు. మీరు అంతర్జాతీయ బంగారు విక్రేతల నుండి బంగారం కొనుగోలు చేస్తే, మీరు విదేశీ లావాదేవీ రుసుము కూడా చెల్లించాలి. అదనంగా క్రెడిట్ కార్డ్‌తో బంగారం కొనడానికి ముందు మీ కార్డ్ ప్రొవైడర్ తాజా ఆఫర్‌లు, షరతులు, నియమాల గురించి పూర్తి సమాచారాన్ని పొందడం ముఖ్యం.

**క్రెడిట్ కార్డులతో బంగారం కొనడం నిషేధం:**

కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులను ఉపయోగించడంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. 2013 నుండి ఆర్థిక సంస్థలు, బ్యాంకుల నుండి బంగారం కొనుగోలు చేయడానికి సౌకర్యం కల్పించారు. దేశంలోని బంగారు నిల్వలను రక్షించడానికి ఈ నిర్ణయం తీసుకుంది.

# సెల్ ఫోన్ ధరకే ఈవీ స్కూటర్..

**- ప్రత్యేకతలు చూస్తే మతిపోతుందంతే..!**

ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయాలనే కోరిక ఉన్నప్పటికీ చాలామంది వాటి ధరలను చూసి వెనకడుగు వేస్తారు. అందుబాటు ధరలో ఉంటే బాగుంటుందని భావిస్తారు. ఇలాంటి వారందరికీ అదిరిపోయే శుభవార్త ఇది. కేవలం రూ.30 వేలలోపు ధరలోనే సుమారు 70 నుంచి 80 కిలోమీటర్ల రేంజ్ ఇచ్చే ఎలక్ట్రిక్ మోపెడ్ వచ్చేసింది. మీరు నమ్మలేకపోయినా ఇది నూరు శాతం నిజం. అంటే దాదాపు సెల్ ఫోన్ ధరకే ఎలక్ట్రిక్ మోపెడ్ లభిస్తుందన్నమాట. కొమాకి కంపెనీ విడుదల చేసిన ఈ ఎలక్ట్రిక్ మోపెడ్ ప్రత్యేకతలు, ధర వివరాలు తెలుసుకుందాం. ప్రముఖ ఎలక్ట్రిక్ కంపెనీ కొమాకి తన కొత్త ఎక్స్ఆర్ఐ సిరీస్ మోపెడ్ ను విడుదల చేసింది. అనేక ప్రత్యేకతలు, ఆకట్టుకునే స్టైల్ తో దీన్ని రూపొందించింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా, పురుషులతో పాటు మహిళలు కూడా చాలా సులభంగా డ్రైవింగ్ చేసేలా తయారు చేశారు. రోజు వారీ పనులతో పాటు ఆఫీసుకు వెళ్లడానికి, సరదాగా తిరగడానికి కూడా చాలా వీలుగా ఉంటుంది. కొమాకి మోపెడ్ ధర తక్కువైనప్పటికీ అనేక ప్రత్యేకతలు, ఫీచర్లతో తయారు చేశారు. ముఖ్యంగా రేంజ్ (మైలేజీ) విషయంలో సూపర్ అని చెప్పవచ్చు. ఒక్కసారి పూర్తిస్థాయిలో చార్జి చేస్తే సుమారు 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. షాక్ అబ్సార్బింగ్ సస్పెన్షన్, హై గ్రిప్ టైర్లతో ఎలాంటి రోడ్లపై నైనా మోపెడ్ పరుగులు తీస్తుంది. దీనిలో రెండు సీట్లు ఉండడంలో ఇద్దరు చాలా సౌకర్యంగా ప్రయాణం చేయవచ్చు. ముందు భాగంలో బాస్కెట్ ఏర్పాటు చేశారు. కూరగాయలు, సరకులు తెచ్చుకోవడానికి బాగుంటుంది. నగరంలోని ట్రాఫిక్ రద్దీ, ఇరుకైన వీధుల్లో కొమాకి మోపెడ్ ను చాలా సులభంగా డ్రైవింగ్ చేయవచ్చు. దేశంతో అత్యంత తక్కువ ధరకే లభిస్తున్న తక్కువ వేగం కలిగిన ఎలక్ట్రిక్ మోపెడ్ ఇదే. మన దేశంలో రూ.29,999 (ఎక్స్ షోరూమ్) ధరకు అందుబాటులో ఉంది. దీనిలో ప్రత్యేకమైన రీజనరేటివ్ పవర్ సిస్టమ్ ఉంది. కొమాకితో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన ఎలక్ట్రిక్ మోపెడ్లు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి.

**ఓలా గిగ్..** ఈ ఎలక్ట్రిక్ మోపెడ్ రూ.32,999 (ఎక్స్ షోరూమ్)కు అందుబాటులో ఉంది. గంటలకు గరిష్టంగా 25 కిలోమీటర్ల వేగంగా ప్రయాణం చేయవచ్చు. పూర్తి స్థాయిలో చార్జి చేస్తే సుమారు 70 కిలోమీటర్ల వరకూ ప్రయాణం చేయవచ్చు.



## చెట్లు ప్రగతికి మెట్లు
### -కలెక్టర్ వెంకటేష్ ధోత్రే.



**ఆసిఫాబాద్, జులై 1 (నినాదం న్యూస్):** చెట్లు ప్రగతికి మెట్లు అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీవో. కార్యాలయంతో పాటు క్రిడ పాఠశాలల్లో ఆవరణలో చేపట్టిన వన్ మహోత్సవం కార్యక్రమంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి. డీటీడీవో రమాదేవి. తహసీల్దార్ రియాజ్ అలీ. ఇతర అధికారులతో కలిసి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఆపరేషన్ ముస్కాన్-11ను విజయవంతం చేయాలి
### -ఎస్పీ కాంతిలాల్ పాటిల్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జులై 01(నినాదం న్యూస్):** బాలకార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ ఐపిఎస్ ఒక ప్రకటన లో తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్, ఎఎస్పీ చిత్తరంజన్ ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఇద్దరు ఎస్.ఐ లు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్ళు, ఇద్దరు మహిళ కానిస్టేబుళ్ళు మొత్తం 10 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు విద్యాశాఖ,కార్మిక శాఖ, జిల్లా పిల్లల సంరక్షణ శాఖ, ఇతర సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలున్న పరిశ్రమలు, హోటళ్ళు, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**చెన్నూర్ జూలై 1 (నినాదం న్యూస్):** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు నియంత్రించేందుకు, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి తండా లో రామగుండం కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) , మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సి ఇ వేణుచందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 5 లీటర్ల గుడుంబా మరియు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ ఐ శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుసుకునేందుకు, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారా వంటి విషయాలు తెలుసుకెందుకు ఈ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పకుండా అన్ని డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి కొత్త చట్టాలలో జరిమానాలు, విధించారని ప్రజలు గ్రహించాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు



**మంచిర్యాల ప్రతినిధి, జులై 1(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థుల కొరకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించా లని, శు ద్ధమైన త్రాగునీ టిని అందించాలని తెలిపా రు. 10వ తరగతి విద్యా ర్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టు సంబంధిత ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, జులై 1(నినాదం న్యూస్):** ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు చాంద్ పాషా, టీయూసీఐ జిల్లా కార్యదర్శి దేవరాజు పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టికర్తలైన కార్మికులకు హక్కులు లేకుండా 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మికులకు హక్కులు లేకుండా చేసే 1) వేతనాల కోడ్2) పారిశ్రామిక సంబంధాల కోడ్ 3)సామాజిక భద్రతా కోడ్ 4)వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9 న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. వ్యాపార వర్గాలకు వ్యాపారాన్ని సులభతరం చేసే చట్టాలని కేంద్ర ప్రభుత్వం బాహాటంగా ప్రకటిస్తుందని ఇట్లాంటి చట్టాలు కార్మిక వర్గానికి మేలు చేయవని 7 రోజుల పని విధానాన్ని నాలుగు రోజులకు కుదిరించడం వల్ల ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వేతనాల కోడ్ అమలయితే కార్మిక వర్గానికి వేతనాలు పెంచుకునే హక్కు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఇది కేవలం వ్యాపార వర్గాలకు వ్యాపారం సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యాపార వర్గాలతో కుమ్మక్కై కార్మిక హక్కుల్ని కాలరాసే చర్యలని కార్మిక సంఘాలుగా భావిస్తున్నాం. ఈ నాలుగు లేబర్ కోడ్లను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో యావత్ కార్మిక వర్గం అంతా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో మిట్టపల్లి పౌలు,తాళ్ళపల్లి శ్రీనివాస్, బ్రహ్మానందం,మల్లయ్య,అరుణ ,సురేందర్,భూతగడ్డ చిన్నయ్య, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాస అమ్మవారికి బోనాలు





**కోరుట్ల, జూలై 1:** కోరుట్ల పట్టణంలో గణేశ్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచా మృతాలతో అభిషేకాలు నిర్వహిం చారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాల తో ఊరేగించి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించా రు. అమ్మవారి సన్నిధిలో ప్రతి రోజు భక్తులు తరలివచ్చి తమ కోర్కెలు తీర్చాలని మొక్కలు చెల్లించుకుంటు న్నారు. భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకుంటున్నారు.పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ చూపాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ,అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్, కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకుంటే మరింత అభివృద్ధి

- 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా
- రెండో విడత లో ప్రతి ఒక్కరికి ఇండ్ల మంజూరు చేయించే బాధ్యత నాది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు





**సుల్తానాబాద్, జులై 01(నినాదం న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణారావు హామీఇచ్చారు. సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లి, శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోసి, 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నరసయ్య పల్లి గ్రామపంచాయతీ వద్ద జరిగిన సభలో నరసయ్య పల్లి, శివా రు గ్రామం గాంధీ నగర్,బొంతకుంటపల్లి,దుబ్బప ల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ నుఅందజేశారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ,రెండు లక్షల రూ పాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉ చిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వై ద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులులేకుండా వడ్ల కొనుగోల్లు,సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమపథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజ లు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాల ను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన వి జ్ఞప్తి చేశారు.తాహసిల్దార్ బషీ రుద్దీన్, ఎంపీడీఓ దివ్య దర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,దానా యక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, మం డల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, జానీ, జూపల్లి తిరుమల్ రావు,పన్నాల రాములు, సం దీప్ రావు వెంకటరమణ రావు, భూచ్చిరెడ్డి, కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పలువురు డాక్టర్లను సన్మానించిన కార్పొరేటర్ పొన్నం

- తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్



**గోదావరిఖని జులై 01 (నినాదం న్యూస్):** జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశానుసారంగా డాక్టర్స్ డే ను పురస్కరించుకొని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తున్న పలువురు ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులను కలిసి, పవిత్ర వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదు ప్రజల ప్రాణాలను కాపాడే ప్రాణదాతలని అన్నారు. అవిశ్రాంత కృషి త్యాగం అంకితభావంతో ఆరోగ్య సంరక్షణ అందించే డాక్టర్ల సేవలు అమూల్యమైనవని అన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా భావించి ప్రజలకు సేవ చేస్తున్న గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని లక్ష్మీ నగర్ 48వ డివిజన్ పరిధిలో వైద్య సేవలు అందిస్తున్న, రామగుండం మాజీ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్, తో పాటు పలువురు వైద్యులను రామగుండం 48వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వారందరినీ కలిసి, ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు. శాలువాతో ఘనంగా సత్కరించి వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ వైద్యంపై ప్రజలలో నమ్మకం కల్గించాలి

- ప్రైవేట్ ఆస్పత్రి ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలి
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,జూలై 01(నినాదం):** ప్రభుత్వ వైద్యంపై ప్రజలలో నమ్మకం కల్గించాలని,మంథని ప్రాంతంలోని ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు మెరుగు పర్చుకోవాలని అన్నారు.ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని,బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం,సి.సి.కేమేరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని,అత్యవసర క్రిటికల్ కేసులను మాత్రమే పెద్దపల్లి, గోదావరిఖనికి పంపించాలన్నారు. మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు.ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్,ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సి.హెచ్.సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని,వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు,ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని, జూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డి.సి.హెచ్.ఓ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**పెద్దపల్లి, జూలై 01(నినాదం):** నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ ఏ.సీ.పీ.శ్రీనివాస్ అన్నారు.జిల్లా కేంద్రంలో సీ.ఐ.అనిల్ తో కలిసి సోమవారం కలియ తిరిగారు.రోడ్లపై వాహనాలు నిలపొద్దని వాహనదారులకు సూచించారు.అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు రోడ్లపై వాహనాలు నిలపొద్దని,చిరు వ్యాపారులు ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగించొద్దని కోరారు.వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారని,చిరు వ్యాపారులతో మాట్లాడి రోడ్లపై పెట్టవద్దని సూచించారు.ఇకపై తరచూ తనిఖీలు నిర్వహిస్తామని, ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే జరిమానాల తో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. వాహన దారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.తనిఖీల్లో పట్టుబడిన వారికి జరిమానాలతో పాటు జైలుశిక్ష పడుతుందన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణపై డిసిపి సమీక్ష



**పెద్దపల్లి,జూలై 01(నినాదం):** జూలై 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్-%శ×% నిర్వహణ గురించి రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్-%శ×% టీమ్ పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తో డిసిపి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ కర్ణాకర్ మాట్లాడుతూ గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి.స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబంధిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి,చికిత్స అందేలా చూడాలి. ప్రతి షాప్స్ వద్ద లి"%చీశీ జష్ట్రఅశ్రీ ఝఎశీబతీ ఖీవ వఎజూశ్రీశీఎవ ష్ట్రవతీవ%"బోర్డ్స్ ఏర్పాటు చేపించాలి.బాల్య వివాహాల చేయడం నేరం. బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి.18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో,మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో,పౌల్ట్రీ ఫామ్ లలో పని చేసిన,పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న,మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా స్టేట్ హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి దర్పన్ అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొంటామని,ఆపరేషన్ ముస్కాన్ %శ×% లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.విరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన,తప్పిపోయిన, వదిలివేయబడిన,హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు,1098 లేదా డయల్ 100,112,స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డి.సీ.పీ,తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏ.సీ.పీ.శ్రీనివాస్,ఎస్ఐ దివ్య,శైలజ, వేణు గోపాల్,సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీధర్, జి చంద్రయ్య,సభ్యులు శ్యామ్ సుందర్,సుమలత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి,ఏ.ఎల్.ఓ లు మంథని,పెద్దపల్లి రవీందర్,హేమలత, డి డబ్ల్యూ ఓ వేణు,డి.సి.పి.ఓ జితేందర్,సి.హెచ్.సి.కోఆర్డినేటర్ ఉమాదేవి,డబ్ల్యూ సి.డి శ్యామల,ఏవో శారదా, పెద్దపల్లి ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాన్ని నిలబెట్టే వైద్యులు దేవునితో సమానం



**సుల్తానాబాద్, జులై 01(నినాదం న్యూస్):** సమాజంలో సమర్థమైన వైద్యులు ఎందరో ఉంటారని వారిలో ప్రాణాలు నిలబెట్టే వైద్యులు దేవుడితో సమాన మని అని సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 320 జి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఘనంగా సన్మానించారు.అనంతరం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయ చార్టెడ్ అకౌంటెంట్ డే ను పురస్కరించుకొని ఇద్దరు చార్టెడ్ అకౌంటెంట్లు కోమా కుల ఆదిత్య, కొక్కుల శ్రీనివాస్ లను అలా గే "జాతీయ తపాలా కార్మికుల దినోత్సవంసంద ర్భంగా తపాలా కార్మికుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ల కు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా స త్కరించా రు.ముందుగా లయ న్స్ 320జి జిల్లా దశాబ్ది ఉత్సవ వేడుకలను కేకు కట్ చేసి క్లబ్ సభ్యులందరూ ఒకరినొకరు శుభా కాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్ర భుత్వ వైద్యురాలు రమాదేవి మాట్లాడుతూ, మా సేవలు గుర్తించి సత్కరించిన లైన్స్ క్లబ్ ప్రతి ని ధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కా ర్యక్రమంలో జోన్ చైర్మన్ మాటేటి సంజీవ్ కుమా ర్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య,జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటిశ్రీనివాస్, పూర్వ అధ్యక్షులు గజభీంకర్ జగన్, దీకొండభూమేష్,పూసాల సాం బమూర్తి,తమ్మనవేణి సతీష్,రాయల్ల నవీన్ పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకునిపై విమర్శలా



**మంథని జూలై 1 ( నినాదం న్యూస్):** మంథని ప్రాంత ప్రజల్లో చెదరని ముద్ర వేసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఒక విజన్ ఉన్న నాయకుడని పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రమంతా తెలుగుదేశం ప్రభంజనం ఉన్న సమయంలో మూడుసార్లు వరుసగా ఎన్నికై శాసనసభ స్పీకర్ గా అందరితో మన్ననలు పొంది అజాతశత్రువుగా కీర్తించబడిన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ దివంగత శ్రీపాద రావు వారసునిగా ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్న శ్రీధర్ బాబును విమర్శించడం ప్రతిపక్ష నాయకులు అవివేకానికి నిదర్శనం అని ఆయన హితవు పలికారు. శ్రీపాద వారసులుగా శ్రీధర్ బాబు, శ్రీనుబాబులు అవినీతి రహిత పాలనకు నిదర్శనంగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రాజకీయాల్లో ఉన్నవారు జరుగుతున్న అభివృద్ధిని కీర్తించలే తప్ప మనుగడ కోసం అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. శ్రీధర్ బాబు చలువతో నాయకుడిగా ఎదిగిన వారు విమర్శించే అర్హత లేదని ఆయన విమర్శించారు. అవినీతితో, హత్య రాజకీయాలతో ఎదగాలనుకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన గుర్తు చేశారు. చదువుకున్న విజ్ఞులకు పరిపాలన విధానం, ప్రజల కష్టసుఖాలు అవగతం అవుతాయని చదువు విలువ తెలువని వారికి పరిపాలన సామర్థ్యం ఏమి తెలుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా హేతుబద్ధ రాజకీయాలు ఎలా ఉంటాయో నేర్చుకోవాలని సూచించారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం పుట్టుకతో వస్తుందని శ్రీధర్ బాబు, శ్రీను బాబులను చూసి నేర్చుకోవాలన్నారు. ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చినా మేమున్నామనే భరోసా ఇచ్చే శ్రీధర్ బాబు, శ్రీను బాబులను విమర్శిస్తే సహించేది లేదన్నారు.

# బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మృతులకు రూ.కోటి నష్ట పరిహారం ఇప్పిస్తాం : నీలం మధు ముదిరాజ్**

**సిగాచీ పరిశ్రమను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు**

**ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**

**చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సీఎం మంత్రులు**





**జిన్నారం, జులై 1 (నినాదం న్యూస్) :** సిగాచీ పరిశ్రమలో బాధితులైన ప్రతి కుటుంబానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజా నరసింహ, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు లతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారాన్ని కంపెనీ యాజమాన్యం ద్వారా అందించడంతో పాటు క్షతగాత్రులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యను అందిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందిరమ్మ పాలనను తలపిస్తూ సీఎం రేవంత్ కష్టాలలో తోడు నిలుస్తూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్మన్, డీసీసీ అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, చైర్మన్ ఎంఎ ఫహీం, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మెదక్ ఇంచార్జ్ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పటాన్చెరు ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా డాక్టర్స్ డే ఉత్సవాలు

**పలువురు ప్రముఖ వైద్యులను సత్కరించిన వంశీకృష్ణారెడ్డి**



**కుత్బుల్లాపూర్ జులై 1 (నినాదం న్యూస్) :** టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో "టివిఆర్ గ్రూప్ విద్యాసంస్థలైన సత్యవాణి విద్యా నికేతన్" ఎస్ఆర్ నాయక్ నగర్, టివిఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీలో జాతీయ డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులను ఆహ్వానించి శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సత్యవాణి విద్యానికేతన్‌కు డాక్టర్ నితిన్‌చంద్ర ముఖ్యఅతిథిగా హాజరు కాగా టివిఆర్ మోడల్ హైస్కూల్‌కు డాక్టర్ కె.మెహర్‌బాబు ముఖ్యఅతిథిగా ప్రస్తుత కాలంలో వైద్య రంగానికి ఉన్న విలువలు, వైద్య రంగంలో రాణించాలంటే విద్యార్థులకు కావలసిన మెలుకువలు వివరించారు. అనంతరం పివిఆర్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యంతో ప్రాణం పోసే వైద్యులను సన్మానించుకోవడం మానవ ధర్మం అని పేర్కొన్నారు. వైద్యో నారాయణో హరి అనే నానుడిని అర్థవంతంగా తెలియజేసే విధానంలో భాగంగా మారుతున్న కాలానుగుణంగా ప్రభలుతున్న వ్యాధులను నివారించుటకు కావలసిన అధునాతన వైద్య విజ్ఞాన శాస్త్రమును నేర్చుకొని అత్యంత క్లిష్ట పరిస్థితులలో ఉన్న రోగులను వారి రోగ లక్షణాలను బట్టి పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన చికిత్స అందించి ప్రాణాలు నిలబెట్టడమే వైద్యుల ప్రధాన ధ్యేయమన్నారు. అందుకోసం వైద్యులు తమ విజ్ఞానాన్ని ధారపోస్తూ రోగుల ప్రాణాలు కాపాడినప్పుడే వైద్యులకు నిజమైన ఆనందం కలుగుతుందని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్యులను టివిఆర్ విద్యాసంస్థలకు ఆహ్వానించి, సమాజానికి వారు అందిస్తున్న సేవలను వివరిస్తూ వారిని ఘనంగా సత్కరించడం సంతోషదాయకమన్నారు. రాబోయే కాలంలో విద్యార్థులు నవీన వైద్యులుగా ఎదగాలని అందుకు కావలసిన కఠోర శ్రమతో వైద్యరంగములో ప్రవేశించుటకు కావలసిన విజ్ఞానం పొంది ర్యాంకులు సాధించి వైద్యులుగా ఎదిగి సమాజానికి ఉత్తమ సేవలు అందించాలని వంశీకృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు. టి వి ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.లక్ష్మీపూర్ణిమ సహితం ఒక డాక్టర్ అవడం గర్వంగా ఉన్నదని వివరించారు. ఈ వేడుకల సందర్భంగా టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ టి.కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డిలు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయరాజ్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హమ్మయ్య... రేషన పంపిణీ ముగిసింది

**నెలరోజుల పాటు కొనసాగిన పంపిణీ**

**మూడు మాసాలకు సంబంధించిన స్టాక్ ఒకేసారి..**

**సన్న బియ్యం కావడంతో ఎగబడి తీసుకున్న లబ్ధిదారులు**

**సూర్యాపేట జిల్లాలో 610 రేషన్ దుకాణాలు**

**ఎక్కడినుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటుతో ఇబ్బందులు**



**కోదాడ (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. దానికితోడు మూడుమాసాలకు సంబంధించిన స్టాక్ ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించడంతో రేషన్ దుకాణాల వద్ద బారులుతీరారు.. గంటలతరబడి క్యూలైన్లలో నిలబడి తమకు రావల్సిన కోటాను తీసుకెళ్లారు. గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో చాలామంది అక్కడే రేషన్ డీలర్లకు అమ్మ కాలు చేసే వాళ్లు. సన్న బియ్యం నేపథ్యంలో అమ్మకానికి చాలామంది ముందుకు రావడం లేదు. సన్న బియ్యం తినేందుకు మొగ్గుచూపుతున్నారు. అందులో భాగంగా జూన్ మాసంలో పంపిణీ చేసిన మూడుమాసాల స్టాక్ తీసుకునేందుకు ఆసక్తి చూపించారు. ఒక కుటుంబంలో ఐదుగురు ఉంటే వారికి మూడుమాసాలకు సంబంధించి ఏకంగా 90 కిలోల బియ్యం వచ్చాయి. సన్న బియ్యం కావడంతో ఎక్కువ మంది వాటినే తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మూడు నెలలకు సంబంధించి మూడు సార్లు వేలిముద్ర తీసుకోవడంతో పాటు మూడు సార్లు తూకం వేయాల్సి వచ్చింది..ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా దాదాపు 10 లక్షల ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు) ఉండగా, 3,24,222 లక్షలు సూర్యాపేట జిల్లాకు సంబంధించినవే. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్‌దుకాణాలు, 3,24,222 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8.79లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతి నెలా సుమారు 4,750 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీచేసారు.

**గంటలతరబడి నిరీక్షణ**

మూడుమాసాల స్టాక్ ఒకేసారి తీసుకునేందుకు లబ్ధిదారులు గంటలతరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఉదయమే రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి క్యూలైన్లలో నిలబడాల్సి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజాము నుండే క్యూలైన్లు దర్శనమిచ్చాయి. మూడుమాసాల స్టాక్ కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సన్న బియ్యం తీసుకునేందుకు ఎంతసేపైనా వేచి ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా విచిత్రమైన ప్రాంతం... బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు... అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు.. వెనకబడిన ప్రాంతాల మిలితమే ఉమ్మడి నల్లగొండ జిల్లా. వేలిముద్రలు వేసేందుకు కూడా సమయం పట్టడంతో లబ్ధిదా రులు ఓపికతో వేచి చూడాల్సి వచ్చింది. మొత్తం మీద మూడుమాసాలకు సంబంధించిన స్టాక్ తీసుకునేందుకు నానాతంటాలు పట్టారు. ఉదయమే ఇంట్లో మగవాళ్లు వెళ్లి క్యూలైన్లలో నిలబడాల్సి వచ్చింది. ఇంట్లో మహిళలు వంట చేసుకుని రేషన్ దుకాణానికి వెళ్లి తమ వారిని ఇంటికి పంపించేవాళ్లు. మొత్తం మీద కుటుంబం లో అందరూ క్యూలైన్లలో నిలబడి తమకు రావల్సిన స్టాక్ తెచ్చుకున్నారు.

**ఎక్కడినుంచైనా తీసుకునే వెసులుబాటు**

రేషన్ కార్డు ఉన్న వాళ్లు ఎక్కడినుంచైనా తమకు రావల్సిన బియ్యాన్ని తీసుకునే వెసులు బాటు కల్పించారు. దీంతో చాలా ప్రాంతాల్లో నో స్టాక్ మాట వినాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చాలామంది ఉపాధినిమిత్తం హైదరాబాద్ వలస వస్తున్నారు. ఉపాధి నిమిత్తం వచ్చేవారిలో కూలీలు ఎక్కువ మంది ఉంటున్నారు. వీళ్లు తమకు రావల్సిన రేషన్ బియ్యాన్ని తప్పనిసరిగా తీసుకుంటున్నారు. దీంతో శివారు ప్రాంతాల పరిధిలో రేషన్ దుకాణాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కువ మంది రేషన్ బియ్యం తీసుకుంటున్నందునా ఉన్న స్టాక్ అయిపోవడం మళ్లీ స్టాక్ వచ్చేంతవరకు వేచి చూడాల్సిన పరిస్థితులు దర్శనమిచ్చాయి. ఇంకో 15 రోజులు గడువు పొడిగించి అవకాశం ఇస్తే బాగుండేదని అభిప్రాయాలు లబ్ధిదారుల నుండి వినిపించాయి. కానీ వర్షాకాలం ప్రారంభం కావడం విస్తారంగా వర్షాలు కురుస్తూ ఉండడంతో ప్రభుత్వం గడువును పొడిగించలేదు.

# ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జులై 1(నినాదం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నామని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా ఈ సేవల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆపరేషన్ థియేటర్,ల్యాబ్, లేబర్ రూమ్, మెడికల్ స్టోర్ పరిశీలించారు. వివిధ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 100 శాతం మహిళలకు వైద్య పరీక్షలు చెయాలని అన్నారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. గత పది నెలలుగా శుక్రవారం సభ, ఆరోగ్యం మహిళ కార్యక్రమాల ద్వారా ఆరోగ్యశాఖ సేవల ప్రగతిని తెలిపేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు అందుబాటులో ఉంటాయన్న విషయాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు. మానకొండూరు లోని భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించి వారితో పలు ఆటలు ఆడారు. పెయింటింగ్ పనులను పరిశీలించారు. భవిత కేంద్రానికి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. దివ్యాంగుల మనోవికాస అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అవసరమైన వారందరికీ స్పీచ్ థెరపీ ఇప్పించాలని అన్నారు. అనంతరం భవిత కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. మానకొండూరులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణం వేగంగా పూర్తి చేసుకోవాలని, దశలవారీగా సొమ్ము జమ చేయిస్తామని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య, గ్రౌండింగ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మానకొండూరులోని మొక్కల పెంపకం కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ప్రజలు ఎక్కువగా ఇష్టపడే మొక్కలు, పండ్లు, పూల మొక్కలు పెంచాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మొక్కలు విరివిగా నాటించాలని, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ,మండల విద్యాధికారి మధుసూదన్, భవిత కేంద్రం ఇన్స్ట్రక్టర్లు ఉమ, రాంప్రసాద్, కార్యదర్శి రేవంత్ తదితరులున్నారు.

N NADAM CINEMA

# పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా బ్రదర్స్ ఇద్దరు చాలా రోజుల తర్వాత కలిసి కనిపించడంతో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఈ చిత్రంలో రియల్ లైఫ్ సీన్‌ని హరీష్ ప్లాన్ చేసినట్టు సమాచారం. పవన్ కళ్యాణ్? ఆ మధ్య ఓ సందర్భంలో కారు రూఫ్?పై కూర్చొని ప్రయాణించడం మనం చూశాం. ఆయన కారు టాప్?పై కూర్చొని వెళుతుండగా, కారుకు ఇరువైపులా సెక్యూరిటీ, వెనకాల బైకులపై అభిమానులు వెళ్లారు. ఈ వీడియో అప్పట్లో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. ఇప్పుడు ఈ సీన్‌ని రీ క్రియేట్ చేసి సినిమాలో పెట్టనున్నాడట హరీష్ శంకర్. ఒకవేళ ఈ సీన్ సినిమాలో ఉంటే, థియేటర్లలో ఫుల్ విజిల్స్ పడడం పక్కా అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.





# ది హంట్ : 'ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'

**రాజీవ్ హత్య ఆధారంగా మూవీ**


మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ హత్య ఆధారంగా 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్'ను జాతీయ అవార్డు గ్రహీత నాగేష్ కుకునూర్ తెరకెక్కించారు. అనిరుధ్య మిత్ర బెస్ట్ సెల్లింగ్ పుస్తకం 'నైన్టీ డేస్' నుంచి ఈ సిరీస్‌ను నగేష్ కుకునూర్ రూపొందించారు. ఆ కేసుని ఛేదించే క్రమంలో నాయకత్వం వహించిన వారు ఆ.ఖీ. కార్తికేయన్. ఆయన పాత్రను అమిత్ సియాల్ పోషిస్తున్నారు. ఈ మేరకు అమిత్ సియాల్ మాట్లాడుతూ..'ఒక నటుడికి ఇలాంటి ఓ గొప్ప పాత్రను పోషించే అవకాశం రావడం అదృష్టం.కార్తికేయన్ లాంటి గౌరవప్రదమైన, దృఢ నిశ్చయం ఉన్న వ్యక్తిని పాత్రను బాధ్యతతో పోషించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ థ్రిల్లర్ కాదు. కార్తికేయన్ పేలుడు జరిగిన ప్రదేశాన్ని సందర్శించే క్షణం ఉంటుంది. అక్కడ శరీరం అయితే కనిపించ లేదు. ఎండిన రక్తానికి సంబంధించిన పెద్ద గుర్తు మాత్రమే ఉంటుంది. ఒకరిని కోల్పోవడం.. అసలు వీడ్కోలు చెప్పే వీలు కూడా లేని ఘటన ఎంతగానో కదిలిస్తుంటుంది. ఈ సిరీస్‌లో ఎస్పీ అమిత్ వర్మగా సాహిల్ వైద్, డిఎస్పీ రగోత్తమన్‌గా భగవతి పెరుమాళ్, డిఐజి అమోద్ కాంత్‌గా డానిష్ ఇక్బాల్, డిఐజి రాధావినోద్ రాజుగా గిరీష్ శర్మ, మరియు ఎన్ఎస్జి కెప్టెన్ రవీంద్రన్‌గా విద్యుత్ గార్గ్. ఈ సిరీస్‌లో షఫీక్ ముస్తఫా, అంజనా బాలాజీ, బి. సాయి దినేష్, శ్రుతి జయన్, గౌరీ మీనన్ కూడా కీలక పాత్రల్లో నటించారు. 'ది హంట్: ది రాజీవ్ గాంధీ అస్సాసినేషన్ కేస్' సిరీస్ జూలై 4న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు

టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్క అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్‌తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్‌కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.

# ఇండియన్ సినిమాను ఉన్నతంగా నిలిపేయత్నం

**ప్రత్యేకంగా సిద్ధం అవుతున్న వార్-2**



ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్‌ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2' ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య ఫైట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు, ప్రేక్షకులందరికీ జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది. ఎన్టీఆర్ 'దేవర', హృతిక్ తర్వాత వీరిద్దరు కలిసి వార్ 2 చిత్రం చేస్తున్నారు. ఆగస్ట్‌లో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# రానా మరో కొత్త తరహా చిత్రం

**గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు**



ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా. ఇప్పుడు చూడాల్సిందల్లా ఈ కొత్త ప్రయోగం రానాకు హిట్ అందిస్తుందా లేదా అన్నది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741